RNI.No.TELTEL/2000/00272

ASHISH MEDIA SERVICES (AMS)
You can download news from our 'AMS News Agency'
Logon to our website and registar.
www.ashishmediaservices.blogspot.com
Contant No. : 7075458621

Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam

# వుదయం

Simultaneously published from Hyderabad, Adilabad, Khammam, Karimnagar, Guntur & Warangal

రిపోర్టర్లు కావలెను...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో
వుదయం తెలుగు దిన పత్రికకు రిపోర్టర్లుగా
పని చేయుటకు ఆసక్తిగల,
అనుభవజ్ఞులైన అభ్యర్థులు కావలెను.
- సిరికొండ అగస్టిన్
BA. L.L.B., M.C.J.
వుదయం ఎడిటర్
సెల్: 9247698676

సంపుటి : 25 || సంచిక :82 || హైదరాబాద్ || బుధవారం, ఏప్రిల్ 24, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



# సీఎం హామీల జల్లు!

## 'హస్తం' శ్రేణుల్లో జోష్

- ఉమ్మడి జిల్లా అభివృద్ధికి ప్రత్యేక చర్యలు
- ఆదిలాబాద్ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- జనజాతర సభ సక్సెస్..
- కుప్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి రైతులకు సా గునీటిని అందిస్తా
- నేను మాటిస్తే ఎలా ఉంటుందో నీ మామకు తెలుసు... సిద్ధమా?
- హరీశ్ రావు కు రేవంత్ రెడ్డి ప్రతి సవాల్
- పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేస్తే పార్టీని రద్దు చేసుకుంటావా? అని ప్రతి సవాల్
- రైతుల రుణాలు మేం తీరుస్తాం... వారిని ఇబ్బంది పెట్టవద్దని సూచన
- బొట్టు పెట్టి ఓటు అడగాలని కాంగ్రెస్ కేడర్‌కు పిలుపు

**ఆదిలాబాద్/పాలమూరు**

సీఎం రేవంత్‌రెడ్డి హామీల జల్లు కురి పించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డైట్ కళాశాల మైదానంలో సోమవారం నిర్వహించిన తెలంగాణ జన జాతర బహిరంగసభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సభ ప్రాంగణానికి చేరుకున్న ఆయన ప్రజలకు అభివాదం చేసిన అనంతరం ప్రసంగించారు. ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సంబంధించి అనేక హామీలు ప్రకటించారు. బోథ్ నియోజకవర్గ పరిధిలోని దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కుప్టి ప్రాజెక్ట్‌ను నిర్మించి రైతులకు సా గునీటిని అందిస్తామన్నారు. గడిచిన పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిన తూర్పు ప్రాంతంలోని తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్ ను నిర్మించడంతో పాటు దానికి బాబాసాహెబ్ అంబేద్కర్ పేరిట నామకరణం చేస్తామన్నారు. ముంపు నిర్వాసితుల అంశంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని తెలిపారు. అలాగే కేసీఆర్ నిర్లక్ష్యం చేసిన కడెం ప్రాజెక్ట్‌కు మరమ్మతులు చేసి దానిపై ఆధారపడ్డ ప్రజలకు సాగు, తాగునీటిని అందిస్తామన్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మూతపడ్డ సీసీఐ ఫ్యాక్టరీని ప్రైవేట్ వ్యాపారులతో మాట్లా డి తెరిపిస్తామని తద్వారా ఈ ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. అలాగే జిల్లా ప్రజలు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామని భరోసానివ్వడం ఈ ప్రాంత వాసుల్లో ముఖ్యంగా కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతుంది. సభ సక్సెస్‌తో పార్టీ నేతల్లో హుషారు కనిపించింది.

**రెండు గంటలు ఆలస్యంగా...**

ప్రత్యేక హెలిక్యాప్టర్‌లో జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియానికి చేరుకున్న సీఎం అక్కడి నుంచి రోడ్డు మార్గాన సభ వేదిక వద్దకు చేరుకున్నా రు. షెడ్యూల్ ప్రకారం ఉదయం 11గంటలకు హాజ రుకావాల్సి ఉండగా మః గంటలకు వచ్చారు. రెండు గంటలు ఆలస్యంగా



# తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్ షా

- సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొననున్న కేంద్ర హోంశాఖమంత్రి
- ఉదయం 11 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి రాక
- మధ్యాహ్నం 12 గంటల నుంచి గంటపాటు సిద్దిపేట బహిరంగ సభలో పాల్గొననున్న అమిత్ షా
- భోజన విరామం అనంతరం 2.15 గంటలకు భువనేశ్వర్‌కు పయనం

# కాంగ్రెస్, బీజేపీ.. దొందు దొందే



- అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న బీఆర్ఎస్ నేత
- పదేళ్లుగా రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో చెప్పకుండా కేవలం జైశ్రీరామ్ అంటోందని ఎద్దేవా
- శ్రీరాముడు బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదంటూ చురకలు
- మత రాజకీయాలు చేస్తున్న కాషాయం పార్టీకి తగిన బుద్ధి చెప్పాలన్న కేటీఆర్

**హైదరాబాద్:**

కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విరుచుకుపడ్డారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి అందరినీ మోసం చేసిందంటూ దుయ్యబట్టారు. లోక్‌సభ ఎన్నికలు రాగానే ఆగస్టు 15 వరకు రుణమాఫీ చేస్తామని మళ్లీ మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం చేవెళ్ల బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ నామినేషన్ ర్యాలీలో పాల్గొన్న కేటీఆర్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రజలు ఒకసారి మోసపోతే అది నాయకుల తప్పు అవుతుంది.. రెండోసారి కూడా మోసపోతే అది వందకు వందశాతం ప్రజలదే తప్పు అవుతుందని కేటీఆర్ అన్నారు. అందుకే రెండోసారి మోః సందర్భంగా ఆయన ప్రజలను ప్రశ్నించ... బీజేపీపై కూడా ఆయన తీవ్ర విమర్శలు



## కాంగ్రెస్‌కు మత పిచ్చి

- మతం ఆధారంగా రిజర్వేషన్ ఇవ్వాలని కాంగ్రెస్ భావించింది: ప్రధాని మోదీ
- దళితులు.. వెనుకబడిన వర్గాల రిజర్వేషన్లను ఆ పార్టీ బ్రేక్ చేసింది
- రాజ్యాంగం దీనికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంది.
- దళితులు, వెనుకబడిన తరగతులు, గిరిజనులకు దక్కాల్సిన హక్కులను ముస్లింలకు ఇచ్చారు
- దేశ సంపదను ఎక్కువ మంది పిల్లలున్నవారికి, చొరబాటుదారులకు పంచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తుంది
- దేశం ఎన్నడూ ఊహించని ఎన్నో కీలక నిర్ణయాలు తీసుకున్నాం
- కానీ కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు జమ్మూకశ్మీర్‌లో మన జవాన్లపై అనునిత్యం రాళ్ల వర్షం కురిసేది.
- కాంగ్రెస్ పాలనలో హనుమాన్ చాలీసా వినటం కూడా నేరమే

# సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం



- మొదట కవితకు బెయిల్ ఎలా తెచ్చుకోవాలో బీఆర్ఎస్ ఆలోచిస్తే మంచిది: మంత్రి కోమటిరెడ్డి
- నేను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారని వ్యాఖ్య
- లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ రెండు లేదా మూడు సీట్లు గెలుచుకోవచ్చునని జోస్యం
- బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదన్న కోమటిరెడ్డి

**నల్గొండ**

బీఆర్ఎస్ నేతలు మొదట తమ పార్టీ ఎమ్మెల్సీ కవితకు బెయిల్ ఎలా తెచ్చుకోవాలో ఆలోచిస్తే బాగుంటుందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి చురక అంటించారు. తనతో 20 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని కేసీఆర్ చెబుతున్నారని... కానీ తాను పిలిస్తే 25 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ రెండు లేదా మూడు సీట్లు గెలుచుకోవచ్చునని జోస్యం చెప్పారు. మెదక్‌లో బీఆర్ఎస్ మూడో స్థానంలో నిలుస్తుందన్నారు. బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలవదన్నారు. నల్గొండ జిల్లా సాగునీటి రంగానికి కేసీఆర్ తీరని అన్యాయం చేశారని ఆరోపించారు. అలాంటప్పుడు ఆయన ఏ మొహం పెట్టుకొని నల్గొండలో బస్సు యాత్ర చేపడుతున్నారని ప్రశ్నించారు. కేసీఆర్ మోకాళ్ల యాత్ర చేసినా ఉమ్మడి నల్గొండలో డిపాజిట్ కూడా రాదన్నారు. బీఆర్ఎస్ మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి కోమటిరెడ్డి బ్రదర్స్ మధ్య వార్ ఏపాటితో అందరికీ



## విమానయాన సంస్థలకు డీజీసీఏ కీలక ఆదేశాలు!

- విమానాల్లో 12 ఏళ్లలోపు చిన్నారులకు వారి పేరెంట్స్ పక్కనే సీటు ఇవ్వాలన్న డీజీసీఏ
- 12 ఏళ్లలోపు వారికి అదే పీఎన్ఆర్ నంబర్‌పై ప్రయాణిస్తున్న తల్లిదండ్రుల పక్కన సీటు కేటాయించాలని సూచన
- కొన్నిసార్లు పేరెంట్స్‌తో కాకుండా చిన్నారులకు వేరుగా సీటు కేటాయిస్తున్న ఉదంతాల నేపథ్యంలో ఆదేశాలు
- ఎయిర్‌లైన్లకు డీజీసీఏ కొన్ని వెసులుబాట్లు

# సంపాదకీయం

## ఉద్రిక్తతల నిలయంగా పశ్చిమాసియా!

20 డమాస్కస్‌లో తమ రాయబార కార్యాలయంపై జరిగిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ ఇజ్రాయిల్‌పై డజన్ల కొద్దీ క్షిపణులు, డ్రోన్లు కురిపించింది. ఇక ఇజ్రాయిల్ ఏప్రిల్ మొదటి తేదీన ఇరాన్ రాయబార కార్యాలయంపై దాడి చేసి పదమూడు మంది ప్రాణాలు తీసింది. అత్యున్నత హోదాగల ఇద్దరు ఇరాన్ విప్లవ సైనిక గార్డులు కూడా మరణించిన వారిలో వున్నారు. ఈ దాడి 1961 నాటి వియన్నా ఒప్పందాన్ని ఉల్లంఘించడమే. దేశాల దౌత్య సంబంధాలను నిర్దేశించే ఈ ఒప్పందంతో పాటు రాయబార కార్యాలయాల సంబంధాలపై 1963 వియన్నా ఒప్పందాన్ని కూడా ఈ చర్య అతిక్రమించింది. దౌత్యకార్యాలయాల ప్రాంగణాలపై ఎలాంటి దాడి జరపరాదని ఈ నిబంధనలు స్పష్టంగా నిషేధిస్తున్నాయి. కనుక ఇజ్రాయిల్ చర్యతో పశ్చిమాసియాలోని అత్యంత ఉద్రిక్త పరిస్థితికి అగ్గి ముట్టించినట్టయింది. అక్కడ సంఘర్షణలకు ఆజ్యం పోసింది. పశ్చిమాసియాలో దుండగీడు రాజ్యంగా వ్యవహరిస్తోంది ఇజ్రాయిల్. పాలస్తీనాపై దాని జాతి హత్యాకాండ మొదలై ఇప్పటికి ఆరు మాసాలు దాటుతోంది. 34,000 మందికి పైగా పాలస్తీనియన్లు హతులైనారు. వారిలో అత్యధికులు స్త్రీలూ, పిల్లలే, ఇజ్రాయిల్ దాడులు కేవలం గాజా ప్రాంతానికే పరిమితమై లేవు. పశ్చిమ తీరంలోనూ వందలమంది పాలస్తీనియన్లకు గురిపెట్టి మరీ ప్రాణాలుబలిగొన్నది. సిరియా లెబనాన్ ఇరాక్‌లకూ ఈ దాడిని విస్తరించింది. ఇజ్రాయిల్ ఇంత విచ్చలవిడిగా నిస్సంకోచంగా వ్యవహరిస్తున్నదంటే అమెరికా, నాటో కూటమి సర్వవిధాల బీరుపోకుండా వత్తాసునివ్వడమే కారణం. స్టాకహోంలోని శాంతి పరిశోధనా సంస్థ (ఎస్ఐపిఆర్ఐ) అంచనాల ప్రకారం 2019–2023 మధ్య ఇజ్రాయిల్ ఆయుధాలలో 69 శాతం అమెరికా నుంచే దిగుమతి చేసుకుంది. నిజానికి డమాస్కస్‌లో ఇరాన్ దౌత్య కార్యాలయంపై దాడి చేసేందుకు అమెరికా ఆయుధాలనే ఇజ్రాయిల్ ఉపయోగించుకుంది. నిజానికిది అమెరికా ఆయుధ ఎగుమతి నియంత్రణ చట్టం నిబంధనలకు వ్యతిరేకం. ఈ ఆయుధాలను కేవలం న్యాయమైన ఆత్మరక్షణకే ఉపయోగించాలని ఆ నిబంధనలు చెబుతున్నా అమెరికా పట్టించుకోలేదు.

ఆపైన ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో రష్యా ప్రతిపాదించిన ప్రకటనను బలపర్చేందుకు కూడా అమెరికా బ్రిటన్ ఫ్రాన్స్ నిరాకరించాయి. ఆఖరుకు భారత ప్రభుత్వం కూడా ఈ దాడిపై కేవలం ఆందోళన వ్యక్తం చేసిందే తప్ప ఖండించేందుకు సిద్ధం కాలేకపోయింది. ఈ విధమైన నిష్క్రియా ప్రియత్వమే ఇజ్రాయిల్‌కు కొమ్ములు తెచ్చింది. అది ఇరాన్‌ను దాడికి లక్ష్యంగా చేసుకోవడం ఇదేమీ మొదటిసారి కాదు. ఇరాన్‌పై అనేకసార్లు డ్రోన్లతో దాడికి దిగింది. ఆ దేశ భూభగంలో హత్యలకూ సైబర్ దాడులకూ పాల్పడింది. 2024 జనవరిలో ఇరాన్ లోని ఒక నగరంలో లోతుగా బాంబులు పాతి వంద మందికి పైగా ప్రజలు మరణించడానికి కారణమైంది. అగ్రశ్రేణి శాస్త్రజులు, ఇంజనీర్లు హత్యగావించబడ్డారు. ఇరాన్ అణుబాంబు తయారు చేయకుండా అడ్డుకోవాలనే సాకుతో సాగిన ఈ కవ్వింపు చర్యలన్నిటికీ అమెరికా ఆశీస్సులతో జరిగినవే. తమ సంస్థకు సంబంధించినంత వరకూ ఇరాన్ అణుబాంబు కలిగి వున్నట్టు చెప్పే సమాచారం గానీ, సంకేతాలు గానీ ఏవీ లేవని అంతర్జాతీయ అణుశక్తి సంస్థ (ఐఎఇఎ) డైరెక్టర్ జనరల్ రాఫెల్ గ్రాసీ చాలా తాజాగా ఏప్రిల్ 14నే ప్రకటించారు. అయితే ఈ అంచనా అమెరికాకు గానీ, ఇరాన్‌కు గానీ పట్టదు. ఏదో విధంగా ఇరాన్‌ను కల్లోల పర్చవడమే వాటి లక్ష్యం. ఎందుకంటే పశ్చిమాసియాలో వాటి ఆధిపత్యానికి ప్రధాన సవాలుదారుగా వున్న దేశం అదే.

బెంజిమన్ నెతన్యాహూ ఉద్దేశపూర్వకంగానే యుద్ధాన్ని ఎగదోస్తున్నాడు. హమాస్‌ను అణచివేయడంలో ఆయన విఫలం కావడం తప్ప ఇందుకు వేరే కారణం లేదు. దాన్ని నిర్మూలించడమే లక్ష్యమంటూ ఆయన పాలస్తీనియన్లపై మారణకాండ ప్రారంభించాడు. కానీ ఇప్పటి వరకూ బందీలను విడిపించడంలోనూ ఆయన కృతకృత్యం కాలేకపోయారు. అవినీతికీ, అసమర్థతకూ మారుపేరుగా తయారైన నెతన్యాహూ పాలనపై విసుగెత్తివున్న ఇజ్రాయిలీల ఆగ్రహం మరింత పెరగడానికి ఇవన్నీ దారితీశాయి. ఆయన రాజీనామా చేయాలంటూ వేలు లక్షల మంది ఇజ్రాయలీలు నిరంతరాయంగా నిరసనలు తెల్పుతూనే వున్నారు. ఒకసారి ఈ యుద్ధం ముగిస్తే ఇక తాను అధికారంలో కొనసాగడం తథ్యమని నెతన్యాహూకు బాగా తెలుసు. అమెరికా పశ్చిమాసియాలో మోసపూరిత పాత్ర పోషిస్తున్నది, మంటలు చల్లార్చడానికి వచ్చినట్టు నటిస్తూ వాస్తవంలో అగ్నికి ఆజ్యం పోసే పాత్ర నిర్వహిస్తున్నది. అమెరికా మిత్రదేశాలైన బ్రిటన్, వంటివి యుద్ధ విరమణకోసం జోక్యం చేసుకోవాలంటే ఆయా తమ దేశస్తుల నుంచి తీవ్ర ఒత్తిడి ఎదుర్కొంటున్నాయి. అవి ఇజ్రాయిల్‌కు ఆర్థిక మద్దతు, ఆయుధ సరఫరాలు నిలిపివేయడం ద్వారా ఈ పనిచేయొచ్చు. కానీ ఇజ్రాయిల్ వాటికి నమ్మకమైన మిత్ర దేశం. పశ్చిమాసియాలో వాటి పట్టు నిలబెట్టుకోవడానికి అదే సాధనంగా వుంది. మరో వైపునుంచి చూస్తే అతి త్వరలోనే ఎన్నికలు ఎదుర్కోవాల్సిన ఈ దేశాలలో ప్రజల నుంచి వచ్చే నిరసనలను విస్మరించలేవు కూడా. అందుకే ఇజ్రాయిల్ అదుపు అంటూ ఏదో అభినయిస్తున్నాయి.

ఇరాన్ క్షిపణి దాడులపై అమెరికా, యూరోపియన్ యూనియన్ నాటో వంటి వాటి ప్రతిస్పందన మరోసారి వాటి కపటత్వాన్ని బహిర్గతం చేసింది. ఇరాన్ క్షిపణులు లక్ష్యాలను ఛేదించకుండా విఫలం చేయడంలో అమెరికా బ్రిటన్ జోర్డాన్ ప్రధాన పాత్ర వహించాయి. తమ చెక్కుచెదరని నేస్తమైన ఇజ్రాయిల్‌కు మద్దతు నిస్తున్నట్టు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. పైకి మాత్రం ఆ ప్రాంతాన్ని మరింత విస్తృతమైన యుద్ధంలోకి దించే మరే విధమైన తదుపరి చర్యలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశాడు. అయితే ఇజ్రాయిల్‌ను కేవలం ప్రకటనలతో బెదిరింపులతో లంగదీయడం కుదిరేపని కాదు. దాని దురాక్రమణ చర్యలు, వలసవాద విస్తరణ చర్యల నుంచి ఇజ్రాయిల్ వత్తాసుదారులందరూ విడగొట్టుకోవడం విస్తారమైన ప్రజా ఒత్తిడితోనే సాధ్యం. అన్ని దేశాలు కూడా దానికి సైనిక రక్షణభద్రతా పరమైన లావా దేవీ లు నిలిపి వేయాలి. ఇజ్రాయిల్ జాతి హత్యాకాండ యుద్ధాన్ని కొనసాగిస్తున్న వారందరిని అంతర్జాతీయ న్యాయస్థానంలో విచారించి శిక్షించాలి. అన్నిటికన్నా ముఖ్యంగా పాలస్తీనా రాజ్యాన్ని, 1967కు పూర్వమున్న దాని తూర్పు జెరూసలేము రాజధానిని గుర్తించాలి. తక్షణ కాల్పుల విరమణ, ఆక్రమిత ప్రాంతాలన్నిటినుంచి ఇజ్రాయిల్ ఉపసంహరణతో ఈ ప్రక్రియ ప్రారంభం కావాలి. పశ్చిమాసియాలో లక్షల మంది భారతీయులు జీవిస్తున్నారు. యుద్ధం ప్రజ్వరిల్లితే వారి జీవితాలే ప్రమాదంలో పడతాయి. భారత ప్రభుత్వం చురుగ్గా జోక్యం చేసుకోవాలి. వారి క్షేమంగా బయిటపడేలా చూడాలి. ఇవేవి జరగాలన్నా–పాలస్తీనియన్లకు మన మద్దతు ఫణం పెట్టి ఇజ్రాయిల్ స్నేహం కోసం పాకులాడే విధానం తలకిందులుగా మారాలి. ఈ పూర్వ రంగంలో మన దేశ నిర్మాణ కార్మికులను ఇజ్రాయిల్‌కు పంపడం అత్యంత ప్రమాదభరతమైన పని. దాన్ని తక్షణం ఆపేయాలి. ఇజ్రాయిల్ కజ్జాకోరు పోకడలను నిర్ద్వంద్వంగా ఖండించి దాంతో రక్షణ భద్రతా ఒప్పందాలను రద్దు చేసుకుని వాటినుంచి వైదొలగాలి. పాలస్తీనాకు సంఘీభావంగా దృఢ వైఖరి తీసుకోవాలి.

ఇది రాస్తున్న సమయంలో ఇరాన్ క్షిపణి దాడులకు ప్రతిస్పందన తెల్పుతానని ఇజ్రాయిల్ ప్రతిజ్ఞ వెలువడింది. అయితే అది ఏ రూపంలో వుండేది ఇంకా తెలియలేదు. తమ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడికి సమాధానంగానే క్షిపణి దాడులు జరిపామని ఇక అది ముగిసి పోయినట్టే భావిస్తున్నానని ఇరాన్ ప్రకటించింది. ఇజ్రాయిల్ మరిన్ని దాడులకు పాల్పడితే ఊరుకోబోనని హెచ్చరించింది. సంయమనం పాటించవలసిందని, మరింత పెరగకుండా చూడాలనీ యావత్ అంతర్జాతీయ సమాజం ఇరు దేశాలకు విజ్ఞప్తి చేసింది. అయితే ఇదంతా ఇజ్రాయిల్ పైన దాని ప్రధాన వత్తాసుదారుడైన అమెరికా మీద ఆధారపడి వుంటుంది.

# స్థానిక సమస్యల పరిష్కారం... పంచాయితీ రాజ్ లక్ష్యం

జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం ఏప్రిల్ 24న భారతదేశంలో ప్రతి ఏటా నిర్వహిస్తారు. పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్ఠం చేయడం కోసం కేంద్ర పంచాయతీ రాజ్ శాఖ అధ్వర్యంతో ఈ దినోత్సవం నిర్వహించ బడుతుంది. భారత దేశంలోని అతి ప్రాచీన వ్యవస్థ పంచాయతీరాజ్ వ్యవస్థ. గ్రామస్థాయిలో అమల్లో ఉండే అతి ప్రాచీన పాలనా వ్యవస్థే పంచాయతీ. ఇదే స్థానిక స్వపరిపాలనా సంస్థల వ్యవస్థ. ప్రాచీన కాలంలో పనిచేస్తున్న గ్రామ పాలనా వ్యవస్థ నాటి సాంఘిక పరిస్థితుల కనుగుణంగా గ్రామ వృత్తి పనివారల ప్రతినిధులతో పనిచేయగా, బ్రిటిష్ పాలన కాలంలో గవర్నర్ జనరల్ రిప్పన్ ప్రోత్సాహంతో స్థానిక స్వ పరిపాలనా సంస్థలు రూపు దిద్దుకున్నాయి. 1919, 1935 భారత ప్రభుత్వ చట్టాలు కొంత వీటికి బలం చేకూర్చాయి. భారత దేశంలో మూడంచెల పంచాయతీ రాజ్ వ్యవస్థను ప్రారంభించిన తొలి రాష్ట్రం రాజస్థాన్ కాగా, 1959 నవంబరు 1న, ఆంధ్ర ప్రదేశ్ లో దేశంలోనే రెండవదిగా, మహబూబ్ నగర్ జిల్లా, షాద్‌నగర్లో ప్రారంభమైంది. గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీ, బ్లాకు స్థాయిలో పంచాయతి సమితి, జిల్లా స్థాయి లో జిల్లా పరిషత్ ఏర్పడింది. 1986లో బ్లాకు స్థాయి వ్యవస్థని మండల పరిషత్ గా మార్చారు. కేంద్ర ప్రభుత్వ చొరవతో ప్రయోగా త్మక ప్రాతిపదికగా, సమాజ వికాసా భివృద్ధి కార్యక్రమం (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్) 1952లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం ద్వారా దేశంలో బాగా వెనుక బడిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం, విద్య, ఆరోగ్యం, రవాణా సౌకర్యాలు, కుటీర పరిశ్రమలు అనే ఐదు రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. 1953లో ఈ పథకాన్నే జాతీయ విస్తరణ సేవా పథకం (నేషనల్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్ స్కీమ్) గా దేశ మంతటా అమలు చేశారు. ఈ కార్యక్రమాల ప్రభావాన్ని అంచనా వేయడానికి బల్వంతరాయ్ మెహతా అధ్యక్షతన నిపుణుల కమిటీని 1956లో నియమించారు. ఈ కమిటీ తన నివేదికను 1957లో సమర్పించింది. ఈ కమిటీ సిఫారసులే పంచాయతీరాజ్ వ్యవస్థ (ప్రజాస్వామ్య వికేంద్రీకరణ) ఏర్పాటుకు మూలాధారం అయినాయి.

బల్వంతరాయ్ మెహతా స్వాతంత్ర్యం తరువాత మెహతా భారతదేశ లోక్‌సభకు పార్లమెంటు సభ్యునిగా రెండుసార్లు ఎన్నికయ్యా డు. పార్లమెంట్



అంచనా కమిటీ అధ్యక్షుడుగా ఉన్నాడు. ప్రణాళిక ప్రాజెక్ట్స్ కమిటీ అధ్యక్షుడుగా రాష్ట్రాలలో మూడు అంచెల వ్యవస్థ స్థాపన కోసం మెరుగైన విధానానికి అద్భుతమైన నివేదికను సిద్ధం చేశాడు. తద్వారా భారత దేశపు పంచాయితీ రాజ్ ఫాదర్‌గా ప్రశంసించ బడ్డాడు.

1952, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన సమాజ అభివృద్ధి కారక్రమం ప్రాతిపదికగా, జాతీయాభివృద్ధి మండలి 1957, జనవరి, 16న బల్వంత్ రాయ్ గోపాల్ మెహతా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 1953, అక్టోబరు 2న ప్రవేశ పెట్టిన జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం పథకాలు ఎంతవరకు విజయవంతం అయినాయో సమీక్షించి, గ్రామ పరిపాలనలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడానికి అవసరమయ్యే సంస్థాగత ఏర్పాటును సిఫార్సు చేసింది. బల్వంతరాయ్ మెహతా కమిటీ ప్రజాస్వామ్య వికేంద్రీకరణ ప్రజల భాగస్వామ్యం అనే అంశాలతో 3 – అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ ను సిఫారసు చేస్తూ, తన నివేదిక ను 1957, నవంబరు 24న జాతీ యాభివృద్ధి మండలికి సమర్పించిం ది. కమిటీ నివేదికను జాతీయా భివృద్ధి మండలి 1958, జనవరిలో ఆమోదించింది. ఈ నివేదికలోని అంశాల అమలు వివిధ రాష్ట్రాలు పంచాయతీరాజ్ సంస్థఏర్పాటుకు ప్రయత్నించాయి. భారత దేశంలో 1959 అక్టోబరు 2న రాజస్థాన్‌లోని నాగూర్ జిల్లాలో పంచాయతీరాజ్ వ్యవస్థను లాంచ నంగా ప్రారంభించారు. రాజస్థాన్ రాష్ట్రంలో, నాగోర్ జిల్లాలోని, సికార్ అనే ప్రాంతంలో ఈ విధానా న్ని ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ప్రారంభిస్తూ చేసిన వ్యాఖ్యానం...”నేడు ప్రారంభమ వుతున్న స్థానిక స్వపరిపాలనా సంస్థలు భారత ప్రజాస్వామ్యానికి ప్రాతిపదికగా పనిచేస్తూ జాతి నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, భవిష్యత్ నాయకత్వానికి పాఠశాలలుగా తోడ్పడతాయి”. మూడు అంచెల విధానాన్ని ప్రారంభించిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. 1959, నవంబరు 1న ఆంధ్రప్రదేశ్లోని రంగారెడ్డి జిల్లాలోని శంషాబాద్ వద్ద నీలం సంజీవరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నెహ్రూ ప్రారంభించారు. బల్వంతరాయ్ మెహతా కమిటీ చేసిన ముఖ్యమైన సిఫార్సులు... దేశంలో 3 అంచెల పంచాయతీ రాజ్ విధానం ఏర్పాటు చేయాలి. 1) జిల్లా స్థాయిలో – జిల్లా పరిషత్, 2) బ్లాకు స్థాయిలో – పంచాయతీ సమితి, 3) గ్రామ స్థాయిలో గ్రామ పంచాయతీప్రజల భాగస్వామ్యం కల్పించడానికి పంచాయతీరాజ్ వ్యవస్థను నెలకొల్పాలి. గ్రామ పంచాయతీ వ్యవస్థకు ప్రత్యక్ష ఎన్నిక లను నిర్వహించాలి. ఈ ఎన్నికలు పార్టీ ప్రాతిపదికన కాకుండా, స్వతంత్ర ప్రాతిపదికపై జరపాలి. స్థానిక సంస్థలకు ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి నియమ బద్ధంగా ఎన్నికలు జరపాలి. స్థానిక సంస్థలకు తగిన అధికారాలను, ఆర్థిక వనరులను సమకూర్చాలి. భవిష్యత్తులో చేపట్టబోయే అభివృద్ధి పథకాలన్నీ స్థానికసంస్థల ద్వారానే నిర్వహించాలి. స్థానిక స్వపరిపాలనలో జిల్లా కలెక్టరు కీలకపాత్ర పోషించాలి.

కింది స్థాయి లో మినహాయించి, మాధ్యమిక, ఉన్నత స్థాయుల్లో పరోక్ష ఎన్నికలు నిర్వహించాలి. అధికారాల, పరి పాలనా, వనరుల, ప్రణాళికా, ప్రజాస్వామ్య వికేంద్రీకరణలు జరగాలి. పంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ సూచించింది. స్థానిక సమస్యలను స్థానికంగా పరిష్కరించడం, ప్రజలను రాజకీయంగా చైతన్యం చేయడం పంచాయతీ రాజ్ వ్యవస్థ యొక్క ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్య సాధన కోసం స్వాతంత్ర్యానంతరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తనవంతు కృషి చేస్తూనే ఉన్నాయి.

# వ్యక్తి సర్వతోముఖ వికాసానికి మార్గం పుస్తకం

పుస్తకం మూడు అక్షరాలే అయిన ఎంతో మంది కలలకు, ఉజ్వల జీవితాలకు ఆధారం. పుస్తక పఠనం మనిషిలో విజ్ఞానాన్నిపెంచుతుంది . పుస్తకం సామాన్యుని ఆయుధం. “చిరిగిన చొక్కా అయినా తొడుక్కో కానీ ఒక మంచి పుస్తకం కొనుక్కో.“ అన్నారు కందుకూరి వీరేశలింగం పంతులు. ఆ మాటలు నేటికి పుస్తక ప్రియుల చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. ఒక మంచి పుస్తకం వేయి మంది మిత్రులతో సమానమని అన్నారు మరో మహానుభావుడు. ఎందరో మహాను భావులు పుస్తక పఠనం విశిష్టతను ప్రయోజనాలను తెలియచేశారు.

పుస్తకం ఓ మంచి నేస్తం

ఒంటరి తనములో తోడుగా ఉండే ఓ మంచి స్నేహితుడు పుస్తకం. “పుస్తకం ఓ మంచి నేస్తం “.పుస్తకం అమ్మలా లాలిస్తుంది. నాన్నలా ఆదరిస్తుంది. గురువులా హితబోధ చేస్తుంది. బాధపడే వారిని ఓదార్చుతుంది. అలసిన మనసుల ను సేద తీరుస్తుంది. అందుకే పుస్తకం అనితరమైన ఆయుధంగా నేస్తంగాఅన్ని తరాలను అలరిస్తోంది. జీవితంలో విజ్ఞానాన్ని సంపాదించుకొని ఉన్నత స్థాయికి ఎదగడానికి దోహదపడే సాధనంపుస్తకం. లిపుస్తకం మనోవికాసానికి మార్గదర్శిలి మనోవికాసానికి మార్గనిర్దేశానికి “గురువుగా” ఉపయోగపడుతుంది. పుస్తక ప్రచురణ ప్రారంభమయిన తర్వాత మానవ జీవన గమనంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయి. ఉదయం టీ తాగితే వచ్చే హాయి పుస్తక పఠనంతో అంత హాయి వస్తుంది అంటారు పుస్తక ప్రియులు . పుస్తక ప్రియులకు అన్నిటిని మరిపించే విజ్ఞాన, వినోద, వికాస భాండాగారం పుస్తకం. జీవితములో ఉన్నత స్థాయికి ఎదిగిన వారి విజయ రహస్యం పుస్తకం. వారు ఎదిన క్రమంలో అనుభవాలు ఎదురుకొన్నకష్టాలను అక్షర రూపంలో అందించి ధైర్యాన్ని ఇస్తుంది పుస్తకం. పుస్తక పఠనం వల్ల సామాజిక అవగాహన సమస్యల పరిష్కార శక్తి యుక్తి ఇనుమడిస్తుంది. సమయానుకూల స్పందనను మెరుగైన ప్రజా సంబంధాల దృఢత్వంతో. మానవీయ విలువలు రక్షించబడుతాయి .” నా భార్య బిడ్డల కన్న పుస్తకమే నాకు ఎక్కువ నా ప్రాణం పుస్తకం” అని లిఅంబేడ్కర్‌లి అన్నారు. పుస్తకాలకు ఆయన అంత విలువ నిచ్చే వారు.

ప్రస్తుతం అన్ని వయసుల వారు పుస్తకాలకు దూరమై టి ‘వి చూస్తూ, వీడియో గేమ్స్ ఆడుతూ మానవ సంబంధాలు లేకుండా ఒంటరి జీవితానికి అలవాటు పడడం శోచనీయం. ఎప్పుడు సోషల్ మీడియాలో వుంటు కాలం గడిపే దుస్థితిలో కూరుకు పోవడం వల్ల ఒత్తిడికి లోనవుతున్నారని అనేక అధ్యయనాలు తెలుపుతున్నాయి. పుస్తకాలను మ్యూజియంలో పెట్టుకొనిచూడడం తప్ప చదవడానికి ఆసక్తి చూపడం లేదు. పుస్తక పఠనంవిజ్ఞాన వికాసం

ఓ మంచి పుస్తకం చదవడంలో ఉన్న ఆనందం అనుభవంతో తెలిసివస్తుంది. పుస్తకాన్ని చదవడంతో మనోవికాసం కలిగి నూతన ఆలోచనలు జనిస్థాయి . పుస్తకం అజ్ఞాన్ని తొలిగించి విజ్ఞాన్నిఅందిస్తుంది . గురువులా బోధిస్తుంది .ఒంటరితనంలో స్నేహితుడి లాగా అక్కున చేర్చుకుంటుంది. బాధపడేవారిని ఓదారుస్తుంది .అలసిన మనసుకు సేద తీరుస్తుంది .అందుకే పుస్తకం పఠనం తరాల తరాల సంస్కృతిని అందిస్తుంది. మానవ నాగరికతల చరిత్ర వారసత్వం జాతి ఔన్నత్యం పట్ల అవగాహనకు పుస్తక పఠనం “వారధిగా” నిలవడం గమనార్హం. ప్రపంచ పుస్తక దినోత్సవం పురస్కరించుకొని పుస్తక పఠనం ఒక సామాజిక ఉద్యమంగా కొనసాగాల్సిన అవసరం ఉంది. మంచి పుస్తకం జీవితాన్ని మారుస్తుంది ఉన్నాయి. సమకాలీన సమాజంలో సామాజిక’ సాంకేతిక మార్పులు ఎన్ని వచ్చిన పుస్తక ప్రియులు పుస్తకాన్ని వదలలేదు. సినిమాలు’ టివి లు ‘ఇంటర్నెట్ మొబైల్’ మాయలు దరి చేరిన పుస్తకం విలువ తగ్గలేదు. లిరచయిత కాఫ్కాలి“మనల్ని గుచ్చి గాయపరిచి ఇబ్బంది పెట్టే రచనలు చదవాలి. మంచి పుస్తకం మనలో దాగి వున్న ప్రతిభను సృజనను తట్టి లేపాలి. పుస్తక పఠనం మనలో గడ్డ కట్టిన సముద్రాన్ని గొడ్డలి లాగా పగుల కొట్టాలి” అంటాడు ప్రముఖ “రచయిత కాఫ్కా.” పుస్తక పఠనం ఆరోగ్యానికి మేలులి”లిపుస్తక పఠనం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. మేధస్సు సక్రమంగా పనిచేస్తుంది పాజిటివ్ ఆలోచనలు ప్రేరేపిస్తుంది .నెగెటివ్

దృక్పథాన్ని అరికడుతుంది. %శ్రీ

%పుస్తక పఠనం బహుళ ప్రయోజనాలను నూతన ఆలోచనలు సృజన శక్తి తాత్వికత

శాస్త్రీయత విశ్లేషణ పరిశీలన పరిశోధన పరిష్కారం సామర్థ్యం నూతన ఆవిష్కరణలకు దోహదపడుతుంది.

విశ్లేషణా సామర్థ్యాలను. పెంపొందిస్తుంది.

లిపుస్తకంపఠనం ఒత్తిడిని తగ్గిస్తుందిలి అనవసర ఆలోచనలు నియంత్రిస్తుంది .శారీరక మానసిక ఆరోగ్యం చేకూరుతుంది .ఒత్తిడి నుండి విముక్తి చెందాలంటే రాత్రి పడుకునే ముందు సాహిత్యానికి సంబందించిన పుస్తకాలు చదవడం మంచిది. శారీరక మానసిక ఆరోగ్యం సిద్ధిస్తుంది .అలాగేఏకాగ్రత చేకూరి ఒంటరి తనాన్ని దూరం చేస్తుంది. ఎదిగే పిల్లలకు ఒక్కో వయసులో ఒక్కో తరహా పుస్తకం అవసరం. ప్రారంభంలో బొమ్మలు కథలు పుస్తకాలు మొదలుపెట్టి నాగరికతలు “ పరికరాలు ‘సాహస గాథలు ‘ మహనీయుల జీవిత చరిత్రలు ‘ శాస్త్రవేత్తలు’ శాస్త్రవేత్తల ‘పరిశోధనలు “ మొదలగు అంశాల మీద అవగాహన చైతన్యం కలిగించడానికి అవసరమయ్యే పుస్తకాలు చదివే అలవాటు జీవన విధానములో బాగం కావాలి .ఏప్రిల్ 23న ప్రపంచ పుస్తక దినోత్సవం. ప్రపంచ వ్యాప్తంగావేరు వేరు (విభిన్న) తేదీలలో జరుపుకుంటున్నప్పటికి ఇన్ని ప్రత్యేకతలు వున్న ఏప్రిల్ 23 వ తేదీని ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని 1955 లో యునెస్కో ప్రకటించింది. అంతే కాకుండా ప్రపంచ పుస్తక కాపీ హక్కుల దినంగా జరుపాలని రచయితలు ప్రచురణ కర్తలు పాఠకులు ఉపధ్యాయులను ఈ రోజు గౌరవించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో “పుస్తక మహోత్సవాన్ని” నిర్వహిస్తారు ఏప్రిల్ 23వ తేదీన ప్రపంచ పుస్తక దినోత్సవం పాటించాలని పారిస్ లో 1955లో జరిగిన యునెస్కో సాధారణ సమావేశములో 23 ఏప్రిల్ ను ప్రపంచ పుస్తక కాపీ రైట్ దినోత్సవం గా ప్రకటించింది. భారత్ లో చదువరుల సంఖ్య ఎక్కువ ప్రపంచంలోపుస్తకాలు చదివే (పాఠకులు) చదువరుల సంఖ్యమీధ జరిపిన సర్వే లో భారతదేశంలో చదివే వారు ఎక్కువ ఉన్నట్టు తేలింది. ఈ సర్వే పలు ఆసక్తికర విషయాలు వెల్లడించింది. ప్రపంచంలో అందరికన్నా ఎక్కువపుస్తకాలు చదివే వారు భారతీయులే . భారతీయులు వారానికి సగటున 10.2 గంటలపాటుపుస్తక పఠనం చేస్తారని దశాబ్దం కింద చేసిన ఒక అధ్యయనము లో తేలింది. 2013 నాటి సర్వే ప్రకారం పుస్తక పఠనం సమయం 10.4 గంటలకు పెరిగింది. టీ’వీలు సినిమాలు ఇంటర్నెట్ వినియోగం మారుతున్న జీవనశైలివల్ల పుస్తక పఠనము పై మోజు తగ్గలేదు. పుస్తక పఠనం లో భారత్ టాప్ లో వుండడం గర్వించదగిన అంశం( గమనార్హం) పుస్తక పఠనం చేసే వారి సంఖ్య మరింత పెరగాలని పుస్తక ప్రియులు కోరుకుంటున్నారు. ప్రస్తుత టెక్నాలజీ యుగంలో ఉరుకుల పరుగుల జీవితంలో పుస్తకపఠనం తగ్గిపోయింది ఆన్లైన్లో చదువుతున్నారు .పుస్తకాలు పట్టుకుని పఠనం చేయడం మర్చిపోతున్నారు . అందుకే కొన్ని స్వచ్ఛంద సంస్థలు తమకు తోచినట్టుగాపుస్తక పఠనం పట్ల ప్రజల్లో ఆసక్తి కలిగించే ప్రయత్నం చేస్తున్నాయి. అందులో భాగంగా పుస్తక ప్రదర్శన పుస్తక పఠనం వల్ల కలిగే ప్రయోజనాలపై సెమినార్లు సదస్సులు వివిధ ప్రతిభ పాటవ పోటీలు నిర్వహించడం గమనార్హం.

ప్రభుత్వం పౌరసమాజంలి

పౌరసమాజం’ స్వచ్ఛంద సంస్థలు ధార్మిక సంస్థలు ‘మహిళా సంఘాలు ‘యువజన సంఘాలు విద్యార్థి సంఘాలు’ ఉద్యోగ సంఘాలు’ గ్రంధాలయాలస్థాపనకు నిర్వహణకు పూనుకోవాలి. పఠనంతో పరిజ్ఞాన పరివ్యాప్తిలో క్రియాశీలక భాగస్వాములుకావాలి. పుస్తకాలు చదివే లక్షణం వాతావరణం ప్రజల్లో కలిగించాలి. పుస్తకాలు కొని చదివే సంస్కృతిని పెంపొందించడం . పుస్తకాలు ప్రపంచానికి చేసిన సేవలు గుర్తు చేసుకోవడం కొత్త తరాలను పుస్తక పఠనం వైపు ఆకర్షించడం ప్రపంచ పుస్తక పఠన దినోత్సవం సందర్భంగా యునెస్కో ఆశయాలసాధన దిశగాకృషి జరగాలి. కేంద్ర ‘రాష్ట్ర’ స్థానిక ప్రభుత్వాలు పౌర గ్రంధాలయాలు స్థాపనకు పూనుకోవాలి .

పాఠశాల కళాశాల స్థాయిలో లైబ్రరీ లలో డిజిటల్ టెక్నాలజీ ఆధునిక సమాచారసౌకర్యాలను ఏర్పాటు చేయాలి. ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి మౌలిక సదుపాయాలు కల్పించాలి. పాఠకులకు మెరుగైన సేవలు అందించాలి .మానవ వనరుల సర్వతో ముఖాభివృద్ధికిదోహదపడే బహుముఖ చర్యలుచేపట్టి లివిజ్ఞాన భారత్ లినిర్మాణానికి పటిష్ట కార్యాచరణ ప్రణాళిక తో సగ్రమైన చర్యలకు. సంసిద్ధం కావాలని ఆశిద్దాం .

# జెలెన్‌స్కీ ఆర్తనాదాలు..

ఇజ్రాయిల్‌పై ఇరాన్ జరిపిన ప్రతిదాడి పశ్చిమ దేశాలకు కొత్త సమస్య, ఒత్తిడిని ముందుకు తెచ్చింది. ఇజ్రాయిల్ మాదిరి తమకు గగనతల దాడుల నుంచి రక్షణ ఛత్రాన్ని ఎందుకు కల్పించరంటూ నాటో కూటమి దేశాలను ఉక్రెయిన్ ప్రశ్నిస్తోంది. ఒక టీవితో మాట్లాడుతూ జెలెన్‌స్కీ ఇదే అంశాన్ని ముందుకు తెచ్చాడు. రష్యా ప్రారంభించిన సైనిక చర్య 785వ రోజుకు చేరింది. తన సరిహద్దుకు సమీపంలో ఉన్న చెర్నిహివ్ పట్టణంపై రష్యా ప్రయోగించిన మూడు క్షిపణులు 17మంది ప్రాణాలు తీశాయి. మాకు అవసరమైనన్ని ఆయుధాలు సరఫరా చేయకపోతే మేమెలా ప్రతిఘటించాలి అంటూ పశ్చిమదేశాల పావుగా మారిన జెలెన్‌స్కీ ఆర్తనాదాలు చేస్తున్నాడు. క్షిపణి దాడుల నుంచి రక్షణకు చర్యలు తీసుకోవాలని నాటో అధిపతి స్టోల్టెన్‌బర్గ్ కోరటం, సిద్దం సుమతీ అన్నట్లుగా మరిన్ని పేట్రియాట్ క్షిపణి నిరోధక వ్యవస్థలను తరలించాలని జర్మన్ ఛాన్సలర్ ఒలాఫ్ షఉల్జ్ ప్రకటించాడు.

రష్యా హైపర్‌సోనిక్ క్షిపణులను అడ్డుకొనేందుకు తమ దగ్గర ప్రస్తుతం ఒకే ఒక్క పేట్రియాట్ ఉందని, మరో ఏడు కావాలని బ్రసెల్స్‌లో సమావేశమైన ఐరోపా సమాఖ్య నేతలను జెలెన్‌స్కీ కోరాడు. తమకు తగినన్ని ఆయుధాలు అందచేసి ఉంటే చెర్నిహివ్ మీద రష్యా దాడిని ఎదుర్కొని ఉండేవారమ న్నాడు. ఇజ్రాయిల్‌కు మిత్రదేశాల అండతో పాటు రక్షణ చత్రం ఉన్నకారణంగానే ఇరాన్ దాడులను జయప్రదంగా ఎదుర్కొన్నదని లేనట్లయితే రక్తం పారేదని, అదే మాదిరి తమకూ ఇతర దేశాల రక్షణ అవసరమని, లేని కారణంగా రష్యా దాడులను నివారించలేకపోతున్నామని జెలెన్‌స్కీ చెబుతున్నాడు. ఇజ్రాయిల్ సభ్య దేశం కాకున్నప్పటికీ నాటో దేశాలు రక్షిస్తున్నాయని, దాన్నే తమకూ ఎందుకు వర్తింప చేయరని ప్రశ్నించాడు. అమెరికా సాయం వెంటనే విడుదల చేయకపోతే తామ గెలిచే అవకాశం లేదన్నాడు. రష్యా దగ్గర పది ఫిరంగి గుండ్లు ఉంటే తమ దగ్గర ఒకటే ఉన్నకారణంగా వారు తమను వెనక్కు కొడుతున్నారని చెప్పాడు.

కందకాల్లో ఉన్న తమ మిలిటరీని వెలుపలికి రప్పించేం దుకు టియర్‌గ్యాస్ వంటి వాటిని రష్యా పంపుతున్నదని ఉక్రెయిన్ కొత్తగా ఆరోపించింది. రష్యా డ్రోన్లన్నింటినీ కూల్చి వేస్తున్నట్లు ఇంతకాలం చెబుతున్న అధికారులు తమ సైనికులు ఉన్న కందకాలపై డ్రోన్లతో గ్యాస్ బాంబులు వేస్తున్నట్లు చెప్పటం విశేషం. పశ్చిమ దేశాల జీవాయుధ ప్రయోగశాలలు ఉక్రెయిన్‌లో ఉన్నట్లు, రసాయనిక ఆయుధాలను ఉపయోగిస్తున్నట్లు రష్యా చెబుతున్న సంగతి తెలిసిందే.

గాజాలో ఆసుపత్రులు, సహాయ, నిరాశ్రయులు తలదాచుకున్న శిబిరాల మీద ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను సమర్థి స్తున్న ఉక్రెయిన్ మరోవైపు రష్యన్ దాడుల్లో తమ ఆసుపత్రులు, పౌరుల మౌలిక సదుపాయాలు దెబ్బతింటున్నట్లు ఆరోపిస్తున్నది. రెండు సంవత్సరాలు దాటిన సైనిక చర్యలో ఇప్పటి వరకు 18శాతం ఉక్రెయిన్ ప్రాంతాలను (స్వాతంత్ర్యం ప్రకటించుకున్న రెండు ప్రాంతాలతో సహా) రష్యా అదుపులో ఉన్నట్లు చెబుతున్నారు. తాజాగా మరిని ప్రాంతాలను స్వాధీనం చేసుకొనేందుకు ముందుకుపోతుం డగా జెలెన్‌స్కీ మరిన్ని ఆయుధాలు కావాలని కోరుతున్నాడు.

ఎన్ని ఆయు ధాలు ఇచ్చినా ఎంతగా ప్రచారం చేసినా ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను బట్టి ఉక్రెయిన్‌కు ఒరిగేదేమీ లేదని తేలింది. రష్యాను ఎదుర్కొనే సత్తా లేదని ఎరిగినప్పటికీ జెలెన్‌స్కీ ఎందుకు ఇంకా పశ్చిమదేశాల సాయం కోసం పాకులాడుతున్నాడు, రెండేళ్లుగా సాధించలేనిది మరో రెండేళ్లు ఆయుధాలు ఇచ్చినా సాధించగలడా అన్న ప్రశ్నలు ఎవరికైనా తలెత్తటం సహజం.

అయినా అతడలా ప్రవర్తిస్తున్నా డంటే పశ్చిమ దేశాల చేతిలో బందీగా మారినట్లు స్పష్టంగా కనిపిస్తోంది. రష్యాకు వ్యతిరేకంగా ఆయుధాలను మోహరించం, దాని సార్వభౌమత్వానికి ఎలాంటి ముప్పు తలపెట్టం అనే ఒక్క మాట నాటో నోటి నుంచి వస్తే తక్షణమే దాడులు ఆగుతాయని తెలుసు. అయినప్పటికీ అదేమీ తెలియనట్లు ఆయుధాలిస్తాం, కొట్టండి, చావండి అన్నట్లుగా జర్మనీ స్పందన ఉంది. పార్లమెంటు ఉభయ సభలు ఉక్రెయిన్‌కు ప్రకటించిన సాయానికి ఆమోద ముద్ర వేస్తే వెంటనే సంతకం చేస్తానని, ఇరాన్ లేదా రష్యా ఎట్టి పరిస్థితిలోనూ విజయం సాధించకూడదని ప్రపంచానికి సంకేతం పంపాలని జో బైడెన్ రిపబ్లికన్లను కోరాడు. ఇది యుద్ధోన్మాదం తప్ప మరొకటి కాదు. ఉక్రెయిన్‌ను మరింత నాశనం చేసేందుకే పూనుకున్నట్లు స్పష్టంగా కనిపిస్తోంది.

## ఎంసీఎంసీ అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు రిటర్నింగ్ అధికారి శశాంక.



రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేని పక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మే నెల 12,13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా ఎంసీఎంసీ ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

## భద్రాద్రి శ్రీరాముడిని దర్శి 0 చుకున్న నామ నాగేశ్వరరావు గారు

– ఆలయ మర్యాదలతో నామ గారికి అర్చకులు స్వాగతం , ప్రత్యేక పూజలు
నామ గారికి అర్చకుల ఆశీర్వచనాలు



ఖమ్మం ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):రేపు నామినేషన్ దాఖలు చేయనున్న నేపథ్యంలో బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు గారు మంగళవారం ఉదయం భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం లో సీతారాములను దర్శించుకుని, ,ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు ఆలయ మర్యాదలతో నామ నాగేశ్వరరావు గారికి స్వాగతం పలికి, ప్రత్యేక పూజలు చేసి, నామ గారిని ఆశీర్వదించారు. మంచి మెజార్టీతో విజయం సాధించి, ప్రజలకు సేవల%శీ%దించాలని అర్చకులు దీవిస్తూ, ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, తాళ్లూరి జీవన్, మోరంపూడి ప్రసాద్, స్థానిక పార్టీ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నామ గారిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఖమ్మం పార్లమెంట్ బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద్ రావు తరపున రెండు సెట్ల నామినేషన్ దాఖలు.



ఖమ్మం ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని 17-ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గానికి బిజెపి పార్టీ అభ్యర్థి గా తాండ్ర వినోద్ రావు కి చెందిన రెండు సెట్ల నామినేషన్ పత్రాలను సుగ్గుల వెంకటేశ్వర రావు గుప్తా, గంటల విద్యాసాగర్ లు మంగళవారం దాఖలు చేశారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, సుగ్గుల వెంకటేశ్వరరావు గంటల విద్యసాగర్ దొంతి జ్వాలా నరసింహారావు భాజపా మహిళా మోర్చా నాయకులు తదితరులు ఉన్నారు.

## ఖమ్మంలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నా.

– ఎంపి రాజ్యసభ రేణుక చౌదరి



ఖమ్మం ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి):ఖమ్మం లోక్ సభ నుండి పోటీ చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని రాజ్యసభ ఎంపీ రేణుకా చౌదరి పేర్కొన్నారు. రాజ్యసభ ఎంపీగా ఉన్నప్పటికీ లోక్ సభకు పోటీ చేయమంటే చేస్తానని అన్నారు. కేసీఆర్ కి వడదెబ్బ తాకిందేమో, వెళ్లి రెస్ట్ తీసుకోవాలని, కేసీఆర్ కి డోస్ ఎక్కువైందేమో ఏదేదో మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఖమ్మం పాలించడం వస్తే దేశాన్ని పాలించే అనుభవం వస్తుందన్నారు. మోదీ గ్యారంటీలకు వారెంటీ అయిపోయిందన్నారు.

# ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

## అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలను పాటించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జి లను ఆదేశించారు. మంగళవారం కాటారం మండలంలోని ధన్వాడ, రేగులగూడెం మరియు గంగారం గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేసి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ధాన్యం శుభ్రపరుచుటలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు. అకాల వర్షాలు సంభవిస్తున్నందున ధాన్యపు రాసులు తడవకుండా కొనుగోలు కేంద్రాల ఇన్ చార్జీలు, రైతులు తగు జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. సాయంత్రం సమయాలలో ఆకస్మికంగా ఈదురు గాలులు,
వర్షం సంభవించే అవకాశం ఉన్నందున ధాన్యపురాసులు తడవకుండా టార్పాలిన్స్ తో కప్పి భద్ర పరచాలని తెలిపారు. విక్రయించిన ధాన్యానికి రైతులకు నిధులు చెల్లింపుకు బ్యాంకు పాసు పుస్తకం, ఆధార్ కార్డు వెంట తెచ్చుకోవాలని ఆయన సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నీడ కొరకు షామియనాలు, త్రాగునీరు వంటి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కొనుగోలు కేంద్రాల ఇంచార్జ్ లను ఆదేశించారు. ప్రతి కేంద్రంలో తప్పని సరిగా రిజిస్టర్ నిర్వహించాలని కొనుగోలుకు వచ్చే రైతుల వివరాలను క్రమ సంఖ్య ఆధారంగా నమోదు చేయాలని ఆయన సూచించారు. రైతులు ఒకేసారి ధాన్యాన్ని కొనుగోలుకేంద్రాలకు తీసుకురాకుండా దశలవారీగా తెచ్చే విధంగా వ్యవసాయ అధికారులు టోకెన్లు జారీ చేయాలని తెలిపారు.
ధాన్యాన్ని ఆరబెట్టేటప్పుడు నేల మీద టార్పాలిన్ కానీ ప్లాస్టిక్ సంచులు కాని వేసి ఆరబెట్టాలని, రాళ్లు, మట్టి పెడ్డలు, చెత్తా చెదారం వంటివి రాకుండా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విక్రయాలకు తెచ్చే ముందు తాలు, పొల్లు, పొట్టు వంటి వ్యర్థాలు లేకుండా శుభ్రపరిస్తే నాణ్యత పెరిగి మద్దతు ధర లభిస్తుందని ఆయన తెలిపారు. ఎలాంటి కటింగ్ లేదని 40.650 కిలోలు మాత్రమే బరువు వేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్ ఛార్జ్ లను ఆయన ఆదేశించారు.

# గడ్డం వంశీ గెలుపు కోసం కలిసికట్టుగా కృషి చేద్దాం





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపు కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని శ్రీ పద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శీను బాబు అన్నారు మంగళవారం మంథని నియోజకవర్గంలోని మహాముత్తారం మండలంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో దుద్దిల్ల శ్రీను బాబు ,ఎంపీ అభ్యర్థి గడ్డం వంశి కృష్ణా పాల్గొన్నారు ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపునకు కలిసికట్టుగా కృషి చేయాలి అని కోరారు పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజా ర్టీతో గెలిపించి బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ పాంచ్ న్యాయ్ గ్యారంటీలను ప్రకటించందన్నారు. అందులో రైతులకు, యువకులకు, నిరుద్యోగులకు, కార్మికులకు, మహిళలకు పెద్దపీట వేసిందన్నారు పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు అదేక్రమంలో ఎంపీ అభ్యర్థి వంశి కృష్ణా మాట్లాడుతూ శ్రీ పాద రావు జీవితం స్ఫూర్తిదాయకం అని స్వర్గీయ శ్రీపాద రావు, కాక వెంకటస్వామి చాలా మంచి స్నేహితులు అని అన్నారు మీ అందరి ఆశీర్వాదంతో నన్ను గెలిపించాలని ప్రజలని కోరారు తనకు ఒక్క అవకాశమిస్తే యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగ అవకాశాలను కల్పిస్తామన్నారు.ఈ కార్యమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు

# ప్రాజెక్టుల పేరిట మళ్లీ మోసం చేస్తున్న సిఎం

**బీజేపి జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్**
**ఎలక్షన్లు వస్తేనే కాంగ్రెస్ కి హామీలు గుర్తుకు వస్తాయి**
**ప్రాణహిత ప్రాజెక్టుపై మళ్ళీ జూట హామీలు ప్రారంభించిన కాంగ్రెస్ ప్రభుత్వం**
**కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలకే దిక్కులేదు మళ్ళీ ప్రాణహిత ప్రాజెక్టు పై మళ్ళీ కొత్త గ్యారంటీని ప్రజలు ఎలా నమ్ముతారు**



కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా,ఏప్రిల్23,(వుదయం ప్రతినిధి) : ఎలక్షన్ లు వస్తేనే తప్ప కాంగ్రెస్ పార్టీకి ప్రజలు గుర్తుకురారా అని బీజేపీ పార్టీ కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు డా.కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం రోజున కాగజ్ నగర్ పట్టణంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎలక్షన్ల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలె పూర్తి చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు కొత్తగా పార్లమెంట్ ఎలక్షన్లు దృష్టిలో పెట్టుకొని మళ్ళీ ప్రాజెక్టుల పేరిట మోసపూరిత మాటలు మాట్లాడుతున్న సీఎం రేవంత్ రెడ్డి ని ప్రజలు నమ్మబోరని రైతులను నట్టెంత ముంచింది కాంగ్రెస్,బిఆర్ఎస్ ప్రభుత్వాలు కాదా అని ప్రశ్నించారు.ఎలాంటి పర్మిషన్లు లేకుండా ప్రాజెక్టుల పేరిట కమిషన్లను జేబులు నింపుతూ 60 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ 10 సంవత్సరాలు పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వాలు పంట పొలాలకు ఒక్క చుక్క నీరు అందించకుండా రైతుల ఉసురుబోసుకున్న సంగతి తెలియనిదా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మళ్లీ ప్రాజెక్టుల పేరిట కొత్త నాటకానికి తెర లేపారని విమర్శించారు.ఈ విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్తారని అన్నారు.అదిలాబాద్ పార్లమెంట్ ప్రజలకు న్యాయం జరగాలంటే అది కేవలం బిజెపి ప్రభుత్వం తోటే సాధ్యమవుతుందని మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలనలో అంచలంచలుగా ఎదుగుతుందని ప్రపంచంలోనే మూడో స్థానానికి చేరాలంటే మళ్ళీ ప్రధానిగా మన నరేంద్ర మోడీని గెలిపించుకోవాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి ఎంపీ అభ్యర్థి గోడెం నగేష్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ధోని శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు చెనకపురి గణపతి ముత్తు అశోక్ జిల్లా కోశాధికారి అరుణ్ లోయ ఓబిసి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వలపదాసు రమేష్ అధ్యక్షులు అనిల్ సీనియర్ నాయకులు గజ్జల లక్ష్మణ్ యువ మూర్తి నాయకులు రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# చదువు, రోడ్డు ప్రమాదాలు, బాల్య వివాలపై అవగాహన.

**పోలీస్ కళాబృందంచె ప్రజలకు అవగాహన.**
**ఎస్ఐ సిహెచ్ రఘుపతి.**





ఖానాపురం ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): మండలంలోని అయోధ్యనగర్ గ్రామంలోని ప్రజలకు చదువుపై, రోడ్డు ప్రమాదాలపై, బాల్య వివాహాలపై, డయల్ 100 పై, సీసీ కెమెరాలపై, గుట్కా, గంజాయి, డ్రగ్స్, బాల కార్మికుల, సైబర్ నేరాలపై, 1930 సైబర్ టోల్ నెంబర్ పై వృద్ధాప్యంలో ఉన్న వారి మంచి చెడులు ఆలనా పాలనపై, జరగబోయే పార్లమెంటు ఎలక్షన్ పై జాగృతి పోలీస్ కళా బృందంచె గ్రామ ప్రజలకు యువకులకు అవగాహన కల్పించినట్లు స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి తెలిపారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ వరంగల్ నగర పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు సోమవారం రాత్రి 7:10 నుండి రాత్రి 9:40 వరకు మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని అయోధ్యనగర్ గ్రామంలోని ప్రజలకు యువకులకు పైన పేర్కొన్న అంశాలపై కులంకుషంగా జాగృతి పోలీస్ కళాబృందం వివరించారు.
అనంతరం స్థానిక ఎస్ఐ మాట్లాడుతూ యువత చెడు మార్గాన్ని ఎంచుకోకూడదని యువత సన్మార్గంలో నడవాలని వృద్ధాప్యంలో ఉన్న తల్లిదండ్రులనుగాని ఇంకెవరినైనా మంచిగా చూసుకోవాలని రాబోయే పార్లమెంటు ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునే విధంగా ప్రజలందరూ సహకరించాలని ప్రజలకు యువతకు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో జాగృతి పోలీస్ కళాబృందం ఇన్చార్జి ఏఎస్ఐ నాగమణి, కళాబృందం సిబ్బంది విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్రాజ్, చిరంజీవి, స్థానిక పోలీస్ సిబ్బంది మహేందర్, సుమన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్జీ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



కాజీపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) :మాస్టర్జీ లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా యూకేజీ విద్యార్థులకు పట్టాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాస్టర్జి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్ పాల్గొని విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి పౌరులుగా ఎదగాలని, విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. అలాగే విద్యార్థుల ఆసక్తిని తల్లిదండ్రులు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఆశా సుందర్ రాజ్, ప్రిన్సిపాల్ షీలో, సంయుక్త, రమేష్ బాబు, ఉపాధ్యాయిని ఉ పాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మృతదేహాలకు శ్రద్ధాంజలి.





ఖానాపురం ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): మండలంలోని అనారోగ్యంతో ముగ్గురు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు దేవినేని పిచ్చేశ్వర్ రావు(68) కొనకటి మల్లయ్య(65) రాగం సావిత్రమ్మ(76) అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డిలు మృతదేహాలను సందర్శించి మృతదేహాలపై పూలమాలవేసి మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బలుగూరి విజాకర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్కే ముస్తాఫా, మండల బిసిసెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్ల బిక్షంరెడ్డి, కొనకటి రాజు, ఎస్కే లాల్ సాబ్, నాయకులు బిక్కి మురళి, వీరమనేని సాగర్ రావు, గిరగాని నర్సయ్య, రాగం సాంబయ్య, లింగాల మల్లిఖార్జున్, కందుల సాంబయ్య, గోనే రవి, గట్ల సుదర్శన్, జెలేంద్రచారి, కోరే కుమార్, రాజేందర్, పిల్లల రమేష్ లతో పాటు తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## భగవంతుని సేవను ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాలి





లింగాల ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): ప్రతి మనిషి కూడా నిజజీవితంలో ఆ భగవంతున్ని స్మరించుకుంటూ ముందుకు వెళ్ళినప్పుడే వారి సమస్యలు దూరమవుతాయని అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. లింగాల మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామాలయ బ్రహ్మోత్సవాల భాగంగా మంగళవారం తెల్లవారుజామున పెద్ద రథోత్సవంలో కార్యక్రమంలో ఆయన పాలుపంచుకోవడం జరిగింది.సీతారాములు విగ్రహాలకు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలను నిర్వహించడం జరిగింది.రామాలయం కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ వారు నిర్వహించిన కోలాటాలను,భక్తి గీతాలు పాడుతూ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే ఈ కార్యక్రమాలను ఆయన తిలకించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు ఆ భగవంతుని ప్రార్థిస్తూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు.అప్పుడే ప్రజలకు భక్తి భావన కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ అధ్యక్షులు భాస్కర్, ఇందిరమ్మ,అరుణ్ ,గడ్డి బాలాజీ, వెంకటయ్యా, తదితరులు పాల్గొన్నారు.

## బూత్ స్థాయి కమిటీ సమీక్ష సమావేశం

ఖైరతాబాద్, ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): బౌద్ధనగర్ డివిజన్ రాఘవ గార్డెన్స్ లో బూత్ స్థాయి కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సికింద్రాబాద్ ఎంపి అభ్యర్థి టి. పద్మారావు గౌడ్ పాల్గొని వారు మాట్లాడుతూ.. మీ యొక్క అమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి నన్ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పేర్కొన్నారు. వారి వెంట కార్పొరేటర్లు, స్థానిక బిఆర్ఎస్ పార్టీ నేతలు, మహిళలు, తదితరులున్నారు.

# బేగులూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి):మహాదేవపూర్ మండలంలోని బేగలూర్ గ్రామంలో యూత్ కాంగ్రెస్ మహాదేవపూర్ మండల అధ్యక్షుడు కట్కూ0 అశోక్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నిర్వహించారు ఈ సమావేశం లో అశోక్ మాట్లాడుతూ ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేశాల మెరకు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు కాంగ్రెస్ పార్టీ రాష్ట్రం లో అధికారం లో వచ్చాక మేనిఫెస్టోలో ప్రవేశపెట్టిన అన్ని గ్యారెంటీ పథకాలను అమలుపరిచిందని అమలుపరిచిన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రాహుల్ గాంధీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో గురించి ప్రజలకు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషిచేసి ,రాబోయే ఎంపీ ఎన్నికల్లో గడ్డ వంశీ ని భారీ మెజార్టీతో గెలిపించగలరని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలు మొండయ్య, సదయ్య, రాజయ్య, రమేష్, తుపాను నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీసీలపై పగ బట్టిన పార్టీలకు బీసీ కులాల వారు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలి.



జన్నారం,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) బీసీలపై పగ బట్టిన పార్టీలకు బీసీ కులాల వారు ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలని బిసి కులాల ఉద్యమ పోరాట సంఘం తెలంగాణ రాష్ట్ర మహిళా నాయకురాలు కుమ్మరి కోడూరి లీలావతి ప్రజాపతి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వతంత్రం వచ్చి 80 సంవత్సరాలు కావస్తున్నప్పటికీ చట్టసభలలో బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా కాంగ్రెస్,బిజెపి పార్టీలు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు దక్కకుండా తొక్కి వేస్తూ వస్తున్నారన్నారు.

ఈడబ్ల్యూఎస్ ఎకనామికల్ వీకర్ సెక్షన్ కింద అగ్రవర్ణాల పేదలకు 10 శాతం రిజర్వేషన్లు ఎవరు అడగకుండానే నరేంద్ర మోడీ పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసి రిజర్వేషన్లు అమలు చేస్తున్నారని,గత సెప్టెంబర్ నెలలో మహిళలకు ముప్పై మూడు శాతం రిజర్వేషన్ల బిల్లు ఆగమేఘాల మీద పార్లమెంటును రెండు రోజులు సమావేశపరిచి బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేశారన్నారు.

ఈ మహిళా బిల్లులోనూ బీసీ మహిళలకు అవకాశం కల్పించలేదని కావున మే 13 న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీసీ కులాల వారు చైతన్యవంతులై అన్ని జనరల్ నియోజకవర్గాలలో పార్లమెంటు సభ్యులుగా ఇండిపెండెంట్ సమర్థులైన అభ్యర్థులను గెలిపించాలన్నారు.

# ఘనంగా వేదన్విక పుట్టినరోజు వేడుకలు!

**చిన్నారి వేదన్విక ను ఆశీర్వదించిన బంధువులు,శ్రేయోభిలాషులు.!**




మహబూబాబాద్, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) : మహబూబాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ మిర్చి వ్యాపారి చలువాడి కృష్ణ మూర్తి - రజిత ల ముద్దుల మనుమరాలు చిన్నారి వేదన్విక మొదటి సంవత్సర జన్మదిన వేడుకలు హసన్ పర్తి లోని మహాలక్ష్మి కన్వెన్షన్ హాల్లో హసన్ పర్తి కి చెందిన నన్నం శెట్టి సాంబయ్య - సుగుణ గార్ల ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు బంధువులు,కుటుంబ సభ్యులు,శ్రేయోభిలాషులు హాజరై చిన్నారి వేదన్వికను ఆశీర్వదించి, దీవించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ మూర్తి,సాంబయ్య కుటుంబ సభ్యులతో పాటు కృష్ణ మూర్తి చిన్ననాటి స్నేహితులు హాజరై చిన్నారికి శుభాకాంక్షలు తెలిపారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందించిన గల్ఫ్ కార్మికులు



జన్నారం,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) మండలంలోని కామన్పల్లి గ్రామా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న మైసమ్మ ఆలయ నిర్మాణానికి ఆ గ్రామ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వారు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామంలో గల గల్ఫ్ కార్మికులు పోగుచేసిన 6,016 రూపాయలును ఆలయ కమిటీ సభ్యులకు సోమవారం రోజున సాయంత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కామన్ పల్లి గల్ఫ్ కార్మిక సంక్షేమ సమితి వ్యవస్థాపకులు జునుగురు నాగరాజు,సాట్ల సత్యం, జునుగురు వెంకటేష్,వంగాల శేఖర్,జునుగురు రాజన్న,గంధం చిన్నయ్య దుర్గం రవి, ఆటో యూనియన్ అధ్యక్షులు పంబాల నరసయ్య,ఏడేలి దేవయ్య,జునుగురు శీను, కుసనపల్లి మల్లయ్య, జునుగురు రామన్న, గ్రామస్తులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం





జన్నారం,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం రోజున ఉదయం స్థానిక ఎస్బిఐ వద్ద నైస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని అధ్యక్షులు శెట్టి రాజశేఖర్, సెక్రెటరీ రాజేందర్ ట్రెజరర్ సురేష్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల నుండి లయన్స్ క్లబ్ ద్వారా నిరంతరాయంగా వేసకాలంలో చలివేంద్రం ఏర్పాటు చేసి మండల కేంద్రానికి వివిధ గ్రామాల నుండి ప్రజలు పనుల నిమిత్తం వచ్చినప్పుడు వారి దాహర్తి తీర్చడానికి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. కాగా మొదటి రోజు దాత నరేందుల శ్రీహాన్ పుట్టినరోజు సందర్భంగా వారు చల్లని త్రాగు నీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుముల రాజన్న,గుండా సుధాకర్,అంజిత్ రావ్,మల్యాల బాబు,తోట లచ్చన్న,గుండ పవన్,కామెర ప్రేమ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా 'టురంజా 6ఐ' ఆవిష్కరణ

**- ప్రీమియం ప్యాసింజర్ వాహనాల టైర్ విజయవాడ**




హైదరాబాద్,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా ప్యాసింజర్ వెహికల్స్ సెగ్మెంట్లో కొత్త తరం టైర్ బ్రిడ్జ్‌స్టోన్ 'టురంజా 6ఐ'ని ఆవిష్కరించినట్లు బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ హిరోషి యోషిజానే తెలిపారు. భారతీయ రోడ్ల కోసం ప్రత్యేకంగా అభివృద్ధి చేసిన టైర్ అన్నారు. అత్యుత్తమ ఇంధన సామర్థ్యం, వేర్ లైఫ్‌తో ప్రీమియం కంఫర్ట్ రైడ్ అనుభవాన్ని అందిస్తుందన్నారు. ఈ టైర్ 14 అంగుళాల నుంచి 20 అంగుళాల వరకు 36 ఎస్కేయూలలో (స్టాక్ కీపింగ్ యూనిట్లు) అందుబాటులో ఉందన్నారు. ఇది ఎస్యూవీలు, సెడాన్‌లు, హ్యాచ్‌బ్యాక్‌లు, సీయూవీలను కవర్ చేసే ప్రీమియం వాహనాలను లక్ష్యంగా చేసుకుందన్నారు. ప్రీమియం వాహనాల కోసం ఈ కొత్త టైర్‌ను విడుదల చేయడం ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా' నిబద్ధతకు నిదర్శనమన్నారు. దీంతో బ్రిడ్జ్‌స్టోన్ గ్లోబల్ ప్రొప్రైటరీ ఎన్లైటెన్ టెక్నాలజీని భారత్‌కు తీసుకు వచ్చామన్నారు. మార్కెట్‌లో పెరుగుతున్న అవసరాలకు అనుగుణంగా ఈ టైర్ ఉంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న భారతీయ మార్కెట్ కోసం అత్యుత్తమ సాంకేతికతను అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. గ్లోబల్ లీడింగ్ టైర్ టెక్నాలజీలను ఇండియన్ మొబిలిటీ సెక్టార్‌కి తీసుకురావడానికి మా ప్రణాళికాబద్ధమైన పెట్టుబడి వ్యూహం విజయవంతమైందని తెలిపారు. మార్కెట్‌లో పెరుగుతున్న కొత్త అవసరాలకు అనుగుణంగా 'ప్రీమియం రైడింగ్ కంఫర్ట్' అందించడానికి వీలు కల్పిస్తుందన్నారు ఈ సందర్భంగా బ్రిడ్జ్‌స్టోన్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ రాజర్షి మొయిత్రా మాట్లాడుతూ బ్రిడ్జ్‌స్టోన్ ప్రపంచవ్యాప్తంగా టైర్ టెక్నాలజీలో ముందంజలో ఉందన్నారు. ఇది ఇప్పుడు ప్యాసింజర్ కార్ సెగ్మెంట్‌లో కొత్త ఆఫర్ ద్వారా భారతదేశంలో ప్రదర్శించబడుతుందని తెలిపారు.

భారతదేశంలోని మా ప్రీమియం అవుట్‌లెట్లలో అందుబాటులో ఉంటుందన్నారు. బ్రిడ్జ్‌స్టోన్ వినియోగదారుల అవసరాలను తీర్చడానికి నిరంతరం పని చేస్తున్నామని తెలిపారు.

## ఆలయ పునర్నిర్మాణం కోసం 51,116 రూపాయల విరాళాన్ని అందజేసిన పూర్ణచందర్ నాయక్



ఖానాపూర్,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో గల ఆలయ పునర్నిర్మాణానికి బిఆర్ఎస్ నేత విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున ఉదయం గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం బీఆర్ఎస్ నాయకులు బాదావత్ పూర్ణచందర్ నాయక్ 51116/- రూపాయలు విరాళాన్ని ఆలయ కమిటీకి అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,ఆంజనేయ స్వాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా చిట్లపల్లి రంజిత్ కు సన్మానం...

**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా చిట్లపల్లి రంజిత్ కుమార్ ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్వర్యంలో శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా చిట్లపల్లి రంజిత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులకు తోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ సేవా భావంతో మెదుపుతానని తెలిపారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ నాయకులు మార్గం ప్రతాప్ వాసం అజయ్ అయిండ్ల గణేష్ తునికీ సాయి తెడ్డు విజయ్ కుమార్ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఈరవర్తిని అనిల్ జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని పలు హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతిని ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలంగాణ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తిని అనిల్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు ఈ కార్యక్రమంలో తెలంగాణ మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తిని అనిల్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆడెపు మధు కరుణాకర్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## కవాడిగూడలో పద్మారావు ప్రచారం

సికింద్రాబాద్, ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): కవాడిగూడ డివిజన్ పరిధిలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు పాదయాత్ర నిర్వహించారు. ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్తో కలిసి ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఎంపీగా గెలిపిస్తే క్షేత్రస్థాయిలో సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ముషీరాబాద్ కు చేసిందేమీ లేదన్నారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు ముఠా జైసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహంకాళి అమ్మవారి జాతర.

**మహంకాళి జాతరకు అంకురార్పణ,**
**ఘనంగా శివ పార్వతుల కళ్యాణం,**
**అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన టీటీడీ సభ్యులు**





కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా, ఏప్రిల్23,(వుదయం ప్రతినిధి): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లారెబ్బెన మండలంలోని ఇందిరానగర్ లో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో అమ్మవారి జాతరకు మంగళవారం రోజున అంకురార్పణ ఘనంగా జరిగింది. మంగళవాయిద్యాల నడుమ శివపార్వతుల ఉత్సవమూర్తులకు కళ్యాణం వైభవోపేతంగా నిర్వహించారు. శివ పార్వతుల కళ్యాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం తరపున ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ధర్మ ప్రచారకులు గొల్లపల్లి సత్యనారాయణ ,సభ్యులు చంద్రశేఖర్లు పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు దేవార వినోద్ వీణ దంపతుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. ఈ జాతర లో బుధవారం ప్రధాన ఘట్టం జరగనుంది. వేలాదిగా భక్తులు తరలి రానున్నారు. దీనికోసం ఆలయం చుట్టూ ప్రత్యేకంగా దుకాణ సముదాయాలు ఏర్పాటు చేశారు. కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

రేపు ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు, మొక్కులు, బోనాల సమర్పణ, బలి దానం ఉంటుందని ఆలయ అధ్యక్షులు మోడెమ్ తిరుపతి గౌడ్ తెలియజేశారు.

# దానాలకు మారుపేరు కాకర్ల ఫ్యామిలీ



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) దానాలకు మారుపేరుగా కాకర్ల ఫ్యామిలీ నారాయణపేట జిల్లా కేంద్రంలో పేరు ప్రఖ్యాతలు సంపాదించుకుంటున్నారని అయ్యప్ప దేవాలయ అధ్యక్షులు మనోహర్ గౌడ్ ప్రసాద్ అన్నారు. ప్రజల దాహర్తిని తీర్చడం మహా బాగ్యం అని ప్రతి సంవత్సరం వేసవి కాలంలోతన సంపాదన లో కొంత సమాజసేవకు కేటాయించి చలివేంద్రం స్థాపించి ప్రజల దాహర్తి ని తీర్చడం కాకర్ల భీమయ్య చేస్తున్న సేవలు అభినందనీయం అని ఆయన అన్నారు. మంగళవారం అఖిల భారత అయ్యప్ప దీక్ష ప్రచార సమితి కాకర్ల సురేష్ కుమార్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాత బస్టాండ్ దగ్గర ఏర్పాటు చేసిన చలివేంద్రన్ని ఆయన ప్రారంభించారు.

అంతకుముందు వినాయక అయ్యప్ప సుబ్రహ్మణ్యం స్వామివార్ల చిత్ర పటానికి పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఒక చిన్న ఉద్యోగి గా విధులు నిర్వర్తిస్తూ వచ్చిన జీతంలోనే సగం సమాజ సేవాలో భాగంగా పేదల కొరకు ఉపయోగగించడం కాకర్ల భీమాయ్య చేస్తున్నా సేవలు గర్వ కారణం అని అన్నారు.

చలి వేంద్రం తో పాటు పేద విద్యార్థులకు దుస్తువులు రాత పుస్తకాలు పెళ్లిళ్లలో పుస్తె మెట్టెలు వికలాంగులకు వృద్దులకు దుస్తువులు పంపిణి చేయడం మానవ జన్మకు సార్థకమని అన్నారు. ఇలాంటి సేవలు ముందు ముందు చేసి కాకర్ల ఫ్యామిలీకి గొప్ప పేరు రావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో బిఆర్ యస్ పట్టణ అధ్యక్షులు విజయసాగర్, బిజెపి ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు మిర్చి వెంకటయ్య, పళ్ళ వెంకట్రాములు, రాంరెడ్డి, గందే సుమిత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు చేసిన జాన్సన్ నాయక్



ఖానాపూర్,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ఖానాపూర్ నియోజకవర్గం,జన్నారం మండలంలోని స్థానిక పైడిపల్లి దేవాలయంలో బిఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ జాన్సన్ నాయక్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా మంగళవారం రోజున హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పొన్కల్ మాజి సర్పంచ్ జక్కు భూమేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక హనుమాన్ పూజా కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకుడు పూర్ణచందర్ నాయక్,స్థానిక జడ్పిటిసి ఎర్రచంద్రశేఖర్ తో కలిసి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సులువ జనార్ధన్,దాసరి శ్రీను,బాలసాని శ్రీను,రాజేశ్వర్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణకే కాంగ్రెస్ కు సీపీఐ మద్దతు.!

## బీఆర్ఎస్, బీజేపీని ఓడిస్తాం.. కాంగ్రెస్ ను గెలిపిస్తాం..!

### – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు

హనుమకొండ, ఏప్రిల్ 23(ఉదయం ప్రతినిధి) : దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు, మోడీ నుండి ప్రజలకు ఎదురవుతున్న ప్రమాదాన్ని నిలువరించేందుకే సీపీఐ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మంగళవారం హనుమకొండ బాల సముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయానికి కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు ఎన్నికల ఇంచార్జి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి తో కలిసి కడియం శ్రీహరి విచ్చేశారు. ఈ సందర్భంగా పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని సీపీఐ జిల్లా, మండల కార్యదర్శులు,ముఖ్య నాయకులతో సమావేశమై మే 13న జరిగే వరంగల్ లోక్ సభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య కు మద్దతు ఇవ్వాలని వారు కోరారు. అనంతరం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్య, రాజ్యాంగ వ్యవస్థలను మోడీ తన గుప్పిట్లో పెట్టుకుని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలను కూలగొట్టి ప్రజల తీర్పును అపహాస్యం చేశారని అన్నారు. మరోవైపు ఐక్యంగా ఉన్న దేశ ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెట్టి రాజ్యాంగం స్థానంలో మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేయాలని చూస్తున్నారని అన్నారు. గడిచిన పదేళ్లలో బీజేపీ పాలిత రాష్ట్రాలలో ముస్లిం, క్రిస్టియన్ లను దూషిస్తూ మసీదులు, చర్చిలను కూలగొడుతూ, మహిళలపై అత్యాచారాలకు, దళితులు,గిరిజనులపై దాడులకు పాల్పడ్డారని విమర్శించారు. దేశంలో కులగణన చేయకుండా బీసీలను సైతం అణిచివేశారని, పేదలకు సరైన విద్య,వైద్యం అందించకండా, వారి బతుకులు బాగు చేయాలనే ఆలోచన లేకుండా మతతత్వ చిచ్చు పెట్టి పబ్బం గడుపుకుంటున్నారని దుయ్యబట్టారు. చివరకు మీడియాను గుప్పిట్లో పెట్టుకుని విపరీతంగా దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఇది ప్రమాదకర నియంతృత్వానికి దారి తీస్తుందని, చివరకు శాశ్వత ప్రధానిగా మోడీ ప్రకటించుకున్నా ఆశ్చర్యం లేదని అన్నారు. అయినప్పటికీ వామపక్ష, అంబేద్కర్ భావజాలం దేశంలో ఉన్నందునే ఇంకా ప్రజాస్వామ్యం మనుగడలో ఉందన్నారు. దేశంలో పరిణామాలను గమనించి రాష్ట్రంలో ఒక్క స్థానం ఇవ్వకున్నా ఇండియా కూటమిలో భాగంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన సీపీఐకి ఆయన ధన్యవాదాలు తెలిపారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఈ ఎన్నికలలో సంపూర్ణ సహకారం అందించేందుకు సిద్దంగా ఉన్నామని, వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో ఖచ్చితంగా బీజేపీ, బీఆర్ఎస్ ను ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య ను గెలిపిస్తామని చెప్పారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలను రోడ్డు పాలు చేస్తుందని అన్నారు. ముఖ్యంగా పేదలు, దళితులు, గిరిజనులు,బీసీలు, మైనారిటీల వ్యతిరేక పార్టీగా బీజేపీ మారిందని, అలాంటి బీజేపీ ని ఖచ్చితంగా ఓడించి తీరుతామని అన్నారు. ఈ విలేఖరుల సమావేశంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారథి, జిల్లా కార్యదర్శులు కర్రె బిక్షపతి, మేకల రవి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్ రాజారెడ్డి, కె. రాజ్ కుమార్, మాజీ జిల్లా కార్యదర్శి సిరబోయిన కరుణాకర్, రాష్ట్ర నాయకులు టి. విశ్వేశ్వర రావు, ఎస్ కే బాష్ మియా, మద్దెల ఎల్లేష్, ఆదరి శ్రీనివాస్, మంద సదాలక్ష్మి, మోటపలుకుల రమేష్,కె. సుగుణ తదితరులు పాల్గొన్నారు.



# బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు బయలు దేరిన బిజెపి నాయకులు

యాదాద్రి భువనగిరి / ,ఏప్రిల్ 23(ఉదయం ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ మోత్కూర్ మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో బూర నర్సయ్య గౌడ్ నామినేషన్ కు బయలు దేరిన బిజెపి నాయకులు. మోత్కూర్ బిజెపి మున్సిపల్ శాఖ అధ్యక్షులు పోచం సోమయ్య జిల్లా నాయకులు గుజ్జ సోమ నరసయ్య బొట్టు అబ్బయ్య దొంతి నరసింహారెడ్డి గౌరు శ్రీనివాస్ సజ్జన మనోహర్ పట్టణ ప్రధాన కార్యదర్శి లో చేకూరి మల్లేష్ ఆరే శీను ఉపాధ్యక్షులు ముత్తినేని తిరుమలేష్ బీసు మధు ఎడ్ల రాము గొడుగు చంద్రమౌళి జిలకర దశరథ నెలిగొండ మచ్చ గిరి మామిడాల యాకేష్ కన్నెబోయిన కృష్ణ యాదవ్ నల్ల మాసిరెడ్డి అన్నెపు సత్యనారాయణ బత్తుల యాదగిరిభాస్కర్ రెడ్డి మహిళా మోర్చా నాయకులు చాలా మంజుల ఏషా బోయిన రమణ



మరాఠీ విజయలక్ష్మి సోమేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...

## సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ...

## కాలినడకన వచ్చే భక్తులకు రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్ల ఏర్పాటు....

## భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్

జగిత్యాల ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు దీక్షపరులు వచ్చే అవకాశం ఉందని ఎలాంటి నేరాలకు తావు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు అనుమా దీక్ష తీసుకున్న దీక్ష పరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్స్ను వారి బ్యాగులకు జండాలకు అంటించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు అనంతరం ఆలయ పరిసరాల్లో మాల విరమణ క్యూలైన్లో వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు అదనపు ఎస్పీలు వినోద్ కుమార్ భీమ్రావు డిఎస్పీలు రఘు చందర్ ఉమామహేశ్వరరావు ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు సిఐ రవి ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# పేటలో ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా హనుమాన్ ఆలయాలలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణంలోని గొడుగు గేరి శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో తెల్లవారుజాము నుండి ప్రత్యేక పూజ కార్యక్రమాలను చేశారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పళ్ళ గోపాలకృష్ణ, పళ్ళ వెంకట్ రాములు ,మిర్చి వెంకటయ్య, బాపనపల్లి మోహన్, పోస్టల్ శ్రీనివాస్, వినోద్ కుమార్, పళ్ళరాజు, గొడుగు లక్ష్మణ్, బొంబాయి వెంకట్ రాములు, కుంటిమారి అశోక్, సంజీవ్ ప్రకాష్ , రవికుమార్, శివశంకర్, పోషల్ సంతోష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# అత్యంతవైభవంగా రాములోరి కళ్యాణం...

కోరుట్ల ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల సత్య అభయాంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతిని పురస్కరించుకొని పట్టణ పురోహితులు పాలెపు రామకృష్ణ శర్మ వైదిక నిర్వహణలో సీతారామ కళ్యాణం అత్యంతవైభవంగా నిర్వహించారు అనంతరం ఆంజనేయస్వామికి 11,111 వడలతో ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు గడ్డమీది రాజన్న మున్సిపల్ వైస్ చైర్మన్ గడ్డమీది పవన్ భక్తులు మహిళలు చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# మే 1న అంబేద్కర్ జాతరను విజయవంతం చేయండి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) : నారాయణపేట జిల్లా కేంద్రంలో మే 1న అంబేద్కర్ జాతర నిర్వహిస్తున్నట్లు అంబేద్కర్ జాతర జిల్లా ఉాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలప్పలు తెలిపారు .మంగళవారం పేట మండల పరిధిలోని కోటకొండ గ్రామంలో అంబేద్కర్ జాతర గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు.దేశ సంపదను బడా బాబులకు దారదత్తం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ప్రతి పౌరుడు పోరాడవలసిన ఆవశ్యకత నేడు ఏర్పడిందన్నారు. అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని తొలగించి అసమానతలతో కూడుకున్న మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొచ్చేందుకు మనువాదులు ప్రయత్నిస్తు న్నారని విమర్శించారు. భారత రాజ్యాంగాన్ని ,అంబేద్కర్ ఆశయాలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ఈ దేశంలోని ప్రతి పౌరుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం అంబేద్కర్ జాతర నూతన కమిటీని ఏర్పాటు చేశారు .జాతర కమిటీ గ్రామ అధ్యక్షులుగా ఏర్పుల జములప్ప, ప్రధాన కార్యదర్శిగా దొడ్ల గోవిందు, ఉపాధ్యక్షులుగా డి కృష్ణయ్య,ముదిండ్ల, రాజు, మీదిగేరి దస్తప్ప, మాల ఆంజనేయులు ,మాల రామచందర్ సహకార కార్యదర్శి డీలర్ కృష్ణయ్య తదితరులతోపాటు 25 మందిని ఏకగ్రీవంగా గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.

# అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలను పరిశీలించిన ఆర్డిఓ



ముధోల్ 23ఏప్రిల్(ఉదయం ప్రతినిధి) మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో సోమవారం ఈదురుగాలులతో కురిసిన వడగండ్ల వర్షానికి పంటలు దెబ్బతిన్నాయి. దీంతో మంగళవారం ఆర్డిఓ కోమల్ రెడ్డి మండలంలోని విట్టోలి గ్రామంలో దెబ్బతిన్న సుమారు 70 ఎకరాల్లో వరి పంట,15 ఎకరాల్లో తర్బుజ పంటలను ఆయన పరిశీలించారు. దెబ్బతిన్న పంటల వివరాలను సేకరించాలని సంబంధిత ఏఈవోకు సూచించారు. ప్రభుత్వ పరంగా రైతులకు నష్టపరిహారం అందే విధంగా చూస్తానన్నారు. అదేవిధంగా సాయి కృప రైస్ మిల్లును పరిశీలించి పలు సలహాలు, సూచనలను సిబ్బందికి అందజేశారు. వీరి వెంట తహసిల్దార్ విట్టల్, ఆర్ఐ నారాయణ, ఏఈఓ సిరాజ్, రైతులు ఉన్నారు.

# శ్రీ హనుమంతునికి ప్రత్యేక పూజలు ప్రభుత్వ విప్ అడ్లూరి

ధర్మపురి ఏప్రిల్ 23(ఉదయం విలేకరి):హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక హనుమాన్ విగ్రహం,గంగపుత్ర సంఘం వద్ద,హనుమాండ్ల గడ్డ వద్ద గల హనుమాన్ దేవాలయలను మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొ న్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలువుల.లక్ష్మణ్, సింహారాజు ప్రసాద్,రాందేని మొగలి,కౌన్సిలర్ గరిగే.అరుణ,చిపిరిశెట్టి.రాజేష్,గంగపుత్ర సంఘం సభ్యులు,హనుమాన్ సేవ సమితి సభ్యులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# బయ్యారం హైవే రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును తొలగించిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు.





బయ్యారం,ఏప్రిల్ 23(ఉదయం ప్రతినిధి): బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇల్లెందు–మహబూబాబాద్ ప్రధాన రహదారిపై వడ్ల సాంబయ్య మోరి వద్ద భారీ వృక్షం ఆదివారం గాలి వాన బీభత్సానికి రోడ్డుకు అడ్డంగా పడటంతో సోమవారం రాత్రి టూవీలర్ వాహనదారుడు ప్రమాదానికి గురికాగా,అది గమనించిన ప్రెస్ క్లబ్ సభ్యులు ఈరోజు స్వచ్ఛందంగా ఆ చెట్టును, చెట్టు కొమ్మలను తొలగించి రోడ్డుకు అడ్డం లేకుండా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తొలగించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నిర్వాహకులు ,క్లబ్ క్లబ్ సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, మంద నవీన్,వి.కపిల్,దారావత్ వెంకట్రావు,నీలారపు సంపత్ ,సురేష్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు,ఈ సేవలను గుర్తించిన వాహనదారులు ప్రెస్ క్లబ్ సేవలను అభినందించారు.

## ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు తమలపాకులు వడలతో అర్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు

కోరుట్ల ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) శ్రీ ఆంజనేయ స్వామి జన్మ దినోత్సవ సందర్భంగా కోరుట్ల పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న దక్షిణముఖ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం ఆంజనేయస్వామి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకాలు తమలపాకులు వడలతో అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు గౌతం శర్మ వైదిక నిర్వహణలో నిర్వహించారు



# ధర్మపురిలో శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

ధర్మపురి ఏప్రిల్ 23(ఉదయం విలేకరి):శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుభంద దేవాల యమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానములో, శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన ములోగల ఆంజనేయస్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం , సుందరాకాండ పారాయణం లతో ప్రత్యేకపూజలు హరతి మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహిం చారు.హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈ ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రాం నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ,ముత్యాల శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు వొద్దిపర్తి నరసింహ మూర్తి ,కళ్యాణ్ కుమార్,నంబి అరుణ్ కుమార్, విశ్వనాథ శర్మ,కార్తీక్ ,బొజ్జ సంపత్ కుమార్,సంతోష్ కుమార్, రాజగోపాల్,అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.



## హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆది శ్రీనివాస్

కోరుట్ల ఏప్రిల్ 23 (ఉదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి సందర్భంగా పలు హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా కథలాపూర్ మండల కేంద్రంలో గల గుంటిపెరుమండ్ల హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నీ గ్రామ కమిటీ పెద్దలు శాలువాతో సన్మానించారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తో పాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ వెలిచాల సత్యనారాయణ వంగ మహేష్ వేగ్యరపు శ్రీహరి పుంద్ర నారాయణ అనంతరెడ్డి వివిధ గ్రామాల సర్పంచులు గ్రామస్తులు వివిధ హోదాల ప్రజా ప్రతినిధులు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు



# ఘనంగా హనుమాన్ విజయోత్సవం



వనపర్తి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): పెబ్బేరు మునిసిపాలిటీ పరిధిలోని చెలిమిల్లలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ హనువమాన్ విజయోత్సవం సందర్భంగా వేణుగోపాలస్వామి దేవాలయం నందు నూతనంగా తేబడిన శ్రీఆంజనేయస్వామి విగ్రహానికి పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం అక్కడి నుండి క్రిష్ణా జలాల కలుషాలతో భక్తులు, మహిళలతో ఊరేగింపుగా భజన సంకీర్తనలతో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి చేరుకొని శ్రీఆంజనేయ స్వామి విగ్రహనికి విశేష అభిషేక, సహస్త, నాగవల్లి అర్చన మహానీరాజనంతో పూజాకార్యక్రమం నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. సాయంకాలం శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ శోభాయాత్రలో భక్త జనంతో భజనపరులు మరియు కోలాటాలతో ఊరేగుంపు కార్యక్రమం నిర్వహించారు. ఇట్టి శోభయాత్రలో గ్రామ యువత, వివిధ యువజన సంఘాలు, మహిళా సంఘాలు, గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని హనుమాన్ విజయోత్సవాన్ని దిగ్విజయంగా ముగించారు.

# దుర్గమ్మ గుడికోసం లక్ష రూపాయల విరాళం అందజేసిన శ్రీనివాస్ రెడ్డి ...



రాయవర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): మండలంలోని జయరాం తండా లోని దుర్గమ్మ గుడి పెయింటింగ్ వివిధ ఖర్చులకోసం లక్ష రూపాయలను ఎస్ఆర్ఆర్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ నేపథ్యంలో దుర్గమ్మపండుగనుపురస్కరించుకొని తమ గ్రామానికి విచ్చేసిన పరుపాటీ శ్రీనివాస్ రెడ్డినితండా వాసులుశాలువతోసత్కరించిధన్యవాదాలుతెలిపారు. దీంతోపాటు పలు గ్రామాల్లో ఎస్ఆర్ఆర్ తరఫున వివిద సేవాకార్యక్రమాలతోపాటుఆపదలోఉన్నవారికిఅండగానిలుస్తున్నారు. దీంతో ఇతను మంచితనాన్ని చూసి మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ల్యాతకుల మహేందర్ రెడ్డి, సంది అమ్మిరెడ్డి, పురుషోత్తం రెడ్డి, రవితేజ సినీ ఆర్టిస్ట్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్ సురేందర్ నాయక్, ఎంపీటీసీ గోవింద నాయక్, అశోక్, ధర్మకర్త గుడి కమిటీ చైర్మన్ విజయ్ నాయక్ ఉపసర్పంచ్ యాకుబ్ రెడ్డి, రాజిరెడ్డి భూక్య రామ్ దాన్ కార్పొరేటర్ సుమన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో ప్రజల సందర్శన వేళల కుదింపు

### జిల్లా ప్రజలకు కలెక్టర్ విజ్ఞప్తి



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో తాను ఎన్నికల పనులలో ఉన్నందున కలెక్టరేట్ లో ప్రజల సందర్శన వేళలను కుదించడం జరిగిందని నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. సమయా భావాన్ని బట్టి ఇక నుంచి సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు తనను ప్రజలు కలవచ్చని ఆయన తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని, సందర్శన వేళలను తెలుసుకోకుండా కలెక్టరేట్ వచ్చి ఇబ్బందులు పడవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ ఎన్నికల అనంతరం ప్రజల సందర్శన కు అవకాశం కల్పించబడునని ఆయన చెప్పారు.

## బిజెపిలో చేరిన 17వ డివిజన్ కౌశల్య కాలనీ అధ్యక్షులు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 17వ డివిజన్ కౌశల్య కాలనీ అధ్యక్షులు శివప్రసాద్, ఉపాధ్యక్షులు కొల్లి వెంకట రెడ్డి, గౌరవ సలహాదారు కే నారాయణ మూర్తి, ఎన్ఎంసీ 1వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విద్యావంతులు, ఐటీ ఉద్యోగులు, సేవా తత్పరులు, కాలనీ సంక్షేమం కోసం పాటుపడే వ్యక్తులు పార్టీలోకి రావడం ప్రజలకు బిజెపి పట్ల, నవభారత నిర్మాత నరేంద్ర మోడీ పట్ల అచెంచల విశ్వాసానికి నిదర్శనం అని అన్నారు. కాలనీ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ సెక్రటరీ కొల్లి మాధవి, కుత్బుల్లాపూర్ కన్వీనర్ మల్లారెడ్డి, ఉదయ్ కిరణ్, ప్రసాద్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు ఎస్సీ మోర్చా ఆత్మీయ సమ్మేళనానికి తరలిన దండు



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) పాలమూరు జిల్లా కేంద్రంలోని కాళి కాంబిక ఫంక్షన్ హాల్ లో జదిగిన ఎస్సీ . మోర్చ ఆత్మీయ సమ్మేళనానికి నారాయణపేట జిల్లా నుంచి బారి ఎత్తున తరలి వెళ్లారు. ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్. విజయ్ కుమార్ ,జిల్లా అధ్యక్షుడు బి.కృష్ణ,సీనియర్ నాయకులు ఆశప్పా,బాబు,లక్ష్మణ ఆధ్వర్యంలో కార్యకర్తలు తరలి వెళ్ళారు.

# రైతు సమ్మేళనం...




కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కరీంనగర్ పార్లమెంటు పరిధి గంగాధర మండల కేంద్రంలో కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు సమ్మేళనంలో పాల్గొన్న భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పాల్గొన్న రైతులు రైతు నాయకులు శాసనసభ ఎన్నికల్లో రైతులకు అనేక వాగ్దానాలు చేసి హామీలకు విరోధకాలు ఇచ్చి రైతులను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పటానికి రైతులను సంఘటితం చేస్తామని కరీంనగర్ పార్లమెంటు నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న బండి సంజయ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపుతామని కార్యాచరణ చేపట్టారు ఈకార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి భారతీయ జనతా పార్టీ వివిధ మోర్చాల నాయకులు రైతులు రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఓరుగల్లు జాన జాతర సభను విజయవంతం చేయాలి.!

### – సేవాదళ్ అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్



హనుమకొండ, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) : గ్రేటర్ వరంగల్, వర్ధన్నపేట నియోజకవర్గంలోని మడికొండ లో నేడు బుధవారం జరుగనున్న ఓరుగల్లు జన జాతర సభను కాంగ్రెస్ పార్టీ క కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షుడు నకిరేకంటి మోహన్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. బిజెపి ఎంపీ అభ్యర్థి ఆరూరి రమేష్ ను శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓడించిన బుద్ధి మారలేదని దుయ్యబట్టారు. బిఆర్ యస్, బిజెపిలో చీకటి దోస్తులని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పదేళ్లుగా పాలించి ప్రజలకు చేసిందేమీ లేదని ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోడీ మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పదం గడుపుతున్నారని ఆరోపించారు

. కడియం కావ్య భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. సభతో ప్రతిపక్షాల నాయకులకు వణుకు పుడుతుందని మోహన్ గౌడ్ హేళన చేశారు.

# కాలం చెల్లిన బాండ్లు చేతికందని డబ్బులు...

**అందని బాలికల సంరక్షణ పథకం డబ్బులు...**
**ఐసిడిఎస్ ఎల్ఐసి కార్యాలయాల చుట్టూ తిరిగిన ఫలితం శూన్యం...**
**ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించండి...**
**కలెక్టర్ కు లేఖ రాసిన 35వ వార్డు కౌన్సిలర్ అనుమాండ్ల జయశ్రీ**



జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో 2005 సంవత్సరంలో ప్రభుత్వం ఆడపిల్లల సంరక్షణ కొరకు బాలికల సంరక్షణ పథకాన్ని ప్రవేశపెట్టి ఒక్క ఆడపిల్ల ఉన్నవారికి ఆడపిల్ల పేరు మీద ఒక్క లక్ష రూపాయలు 18 సంవత్సరాల నుండి పిదప అందేటట్లు ఎల్ఐసి బాండ్లను ఇద్దరు ఆడపిల్లలు ఉన్నవారికి 18 సంవత్సరాలు నిండిన తర్వాత 30 వేల రూపాయలు ఇచ్చే విధంగా బాండ్లను ఇవ్వడం జరిగింది ఈ డబ్బులు పిల్లలకి చదువుల కొరకు ఇవ్వగా ఇప్పుడు కొంతమంది పిల్లల బాండ్ల మెచ్యూరిటీ పూర్తైన డబ్బులు ఇవ్వడం లేదు ఈ బాండ్లు కూడా ఆడపిల్లల పేరు మీద ఇవ్వడం జరిగింది ఈ డబ్బు కొరకు తల్లిదండ్రులు ఐసిడిఎస్ కార్యాలయం చుట్టూ ఎల్ఐసి కార్యాలయం చుట్టూ తిరిగి ఎటువంటి ప్రయోజనం లేదు మీరు ఎన్నిసార్లు తిరిగిన మేము డబ్బులు ఇవ్వలేమని ఐసిడిఎస్ కార్యాలయం ఎల్ఐసి కార్యాలయం వారు సమాధానం చెప్పడం వల్ల తల్లిదండ్రులు చాలా ఇబ్బందులు పడుతున్నారు డబ్బులు ఎందుకు రావడం లేదని మేము అధికారులను అడిగిన సందర్భంలో ప్రభుత్వం వారు ఎల్ఐసి వారికి చెల్లించాల్సిన రూపాయలు చెల్లించకపోవడం వల్లనేనని తెలిపారు కావున ఇట్టి సమస్య దృష్ట్యా కలెక్టర్ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఎల్ఐసి వారికి డబ్బులు కట్టే విధంగా ప్రభుత్వానికి లేఖ రాసి తల్లిదండ్రుల ఆందోళన తీర్చగలరని తల్లిదండ్రులందరి పక్షాన కోరుతున్నట్లు 35 వ వార్డు కౌన్సిలర్ హనుమాండ్ల జయశ్రీ తెలిపారు

# మెడికల్ కళాశాల డాక్టర్ల నియామకాల కై దరఖాస్తు చేసుకోండి

### నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



నారాయణపేట టౌన్ ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) నూతనంగా స్థాపించిన నారాయణపేట్ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అనుబందంగా ఉన్న జనరల్ దవాఖాన లో పని చేయుటకు అనుభవమున్న డాక్టర్ల నియమకానికై ఈ నెల 27 వ తేదీ నుండి ఇంటర్వూలు నిర్వహిస్తున్నట్లు నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూటర్ పోస్టులు 5, సీనియర్ రెసిడెంట్ పోస్ట్ లు 20 ఖాళీలు ఉన్నాయని, ఎంబీబీఎస్ ఉతీర్ణులు ట్యూటర్ పోస్టులకు, సీనియర్ రెసిడెంట్ పోస్టులకు ఎండి లేదా ఎంఎస్ ఉతీర్ణులు అర్హులని ఆయన తెలిపారు. అర్హులైన డాక్టర్లు శనివారం, 27 వ తేదీన ఉదయం 10 గంటలకు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా%శ్రీశ్రీ% డి .రాంకిషన్ ఆధ్వర్యంలో స్థానిక జనరల్ దవాఖాన ఆవరణలో నిర్వహించే ఇంటర్వ్యూకు తగిన సరిఫికేట్లతో హాజరు కావాలని తెలిపారు. ట్యూటర్లకు నెలకు 55000, సీనియర్ రెసిడెంట్లకు నెలకు 92,575 రూపాయలు చెల్లిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# హనుమాన్ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సంజయ్



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలోని పలు హనుమాన్ దేవాలయాల్లో నిర్వహించిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు అన్నం అనిల్ కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ రహీం భారత రాష్ట్ర సమితి పార్టీ వివిధ హోదాల నాయకులు ఆలయాల నిర్వాహకులు భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# శ్రీలక్ష్మీ నృసింహుని సేవలో...

### దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎం.హనుమంతరావు
### –రానున్న రోజుల్లో దేవస్థానం మరింత అభివృద్ధి
### –ఆలయ అర్చకులు పలు సమస్యల పై అర్జీలు అందజేత





ధర్మపురి ఏప్రిల్ 23(వుదయం విలేకరి):శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావు స్వామివారిని దర్శించుకోవడానికి రాగా ముందు గా దేవస్థానం సాంప్రదాయ ప్రకారం అర్చకులు,వేద పండితులు, ఈఓ సంకటాల.శ్రీనివాస్ పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ గోదావరి నది పరివాహక ప్రాంతమైన ధర్మపురికి వేలాది మంది భక్తులు రావడం జరుగుతుందని,రానున్న రోజుల్లో దేవాలయంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు,సిబ్బంది పలు సమస్యలపై అర్జీలు అందజేశారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వ హణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించగా వేద పండితులు ఆశీర్వదించారు. అనంతరం నిత్యాన్నదాన సత్రంలో భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం తహశీల్దార్ కృష్ణ చైతన్య,వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ , ముత్యాల శర్మ ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,ఉపప్రధాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య లు, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసా చార్యులు,సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా సత్తా చాటిన నార్పల ఎం.జె.పి విద్యార్థులు.

**పదవ తరగతి ప్రారంభమైన మొదటి సంవత్సరమే 100% ఉత్తీర్ణత సాధించి రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన నార్పల ఎం.జె.పి పాఠశాల.**




అనంతపురం, ఏప్రిల్ 23 :( వుదయం ప్రతినిధి ) రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చిన విషయం మనందరికీ తెలిసిందే. ప్రతి పేద విద్యార్థి ఒక డాక్టర్ గాను, ఒక ఇంజనీర్ గాను కావాలన్నది ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యం. ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నారు అనంతపురం జిల్లా నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే పాఠశాల. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో నార్పల మండల కేంద్రంలోని ఎం.జె.పి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించారు. పదవ తరగతిలో 30 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 30 మంది అత్యుత్తమమైన మార్కులు సాధించారు. 500 కు పైగా 15 మంది విద్యార్థులు మార్కులు సాధించారని ఎం.జె.పి పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. నార్పల ఎం.జె.పి పాఠశాలకు చెందిన ఇందుకూరి కావ్య 585 మార్కులు సాధించి జిల్లాలోని బీసీ గురుకులాల్లో నే టాపర్గా నిలిచిందని ఆమె తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ, చొరవ తీసుకొని చదివించడం వల్లే 100% ఉత్తీర్ణత సాధించామని కన్వీనర్ సంగీత కుమారి తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ఎం.జె.పి విద్యార్థులు అత్యుత్తమమైన ఫలితాలు సాధించారని, ఇంతటి విజయం సాధించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ, చొరవ చూపిన ఉపాధ్యాయులను ఆమె అభినందించారు.

# దాతృత్వం చాటిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అక్కేనపల్లి సునీల్

### –హనుమాన్ మాలదారులకు అల్పాహారం



ధర్మపురి, ఏప్రిల్ 23(వుదయం విలేకరి): హనుమాన్ జయంతినీ పురస్కరిం చుకుని మంగళవారం మాజీ ఏఎంసి వైస్ చేర్మేన్ అక్కినపెల్లి. సునీల్ కుమార్ తన సొంత ఖర్చులతో సుమారు 2వేల మంది అంజన్న మాలదారులకు అల్పాహారాన్ని, మజ్జిగ,చల్లని త్రాగునీటిని అందిం చి తన భక్తిని దాతృత్వాన్ని చాటారు. ఈ కార్యక్ర మంలో పురాణపు సాంబు, మామిడి పెల్లి. మహేష్,శాఖ. శేఖర్, గునిశెట్టి. రవీందర్,బురే. శంకర్, అక్కనపెల్లి. మురళి,కొండ. వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలి



శాయంపేట ఏప్రిల్:23 (వుదయం ప్రతినిధి):వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్, బిజెపి లు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని సూచించారు. కులాలు మతాల పేరుతో బిజెపి రాజకీయం చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, రాష్ట్ర నాయకులు కత్తి వెంకటస్వామి, గాజర్ల అశోక్, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, బాసని చంద్రప్రకాష్, చిందం రవి, మారేపల్లి బుజ్జన్న, రవిపాల్, కొమ్ముల భాస్కర్, మార్కండేయ, శాంత, విజయ్, రేణిగుంట్ల సదయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి ప్రత్యేక పూజలో పాల్గొన్న కె ఎస్ అర్...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిధి ), హనుమాన్ జయంతి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, కొలన్ తేజ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 33 వ డివిజన్ కార్పొరేటర్, పెళ్లిరోజు సందర్భంగా నిజాంపేట్ లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి దీవెనలు పొందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,

కుటుంబ సభ్యులు, అభిమానులు వారిని మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు...



పరకాల ఏప్రిల్ 22 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తో పాటు 50 మంది బిఆర్ఎస్ నాయకులు నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే లిరేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని గ్రహించి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోల్కొండ సదానందం పిఏసిఎస్ చైర్మన్ నడికుడా మండల ప్రధాన కార్యదర్శి డా : మలహాల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, నడికుడా మండల సమన్వయ కమిటీ పెద్దబోయిన రవీందర్ చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు శనిగరపు వీరేషం, బొట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఈదురు గాలుల బీభత్సం కుప్పకూలిపోయిన ఓడేడ్ బ్రిడ్జి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) ఈదురు గాలుల బీభత్సం సృష్టించింది ఓడేడ్ బ్రిడ్జి కుప్పకూలిపోయింది. వివరలోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మి ల్లపల్లి- పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన బెడ్లు సోమవారం రాత్రి హెూరు గాలికి కుప్ప కూలి తాత్కాలిక రోడ్డుపై పడ్డాయి. దీంతో రెండు జిల్లాల మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిత్యం వంతెన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అదృష్టవశాత్తు అర్ధరాత్రి కావడంతో ఆ రహదారిపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. ఇదిలావుంటే గత జూన్ నెలలో వరదలకు టేకుమట్ల-రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్యలో చలివాగు పై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకుపోయింది .ఇప్పుడు నిర్మాణం పూర్తికాకుండానే కేవలం గాలికి ఈ వంతెన కూలడంతో దశాబ్దాల పాటు నిలువాల్సిన వంతెనలు నిర్మాణ పనులలోనే ఇలా ధ్వంసం కావడంపై అధికారులు, కాంట్రాక్టర్ పని తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# ప్రజాస్వామ్య పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి.!

### - రాజ్యాంగ పరిరక్షణ జేఏసీ పిలుపు



హనుమకొండ, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) : భారతదేశంలోని కార్మిక, కర్షక, పేదలు, సామాన్యులు బతికి బాగుపడాలంటే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని, సకల జనులకు రక్షణ కవచమైన రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ - పౌర సమాజ బాధ్యతపై ఈ నెల 25 న హన్మకొండ జిల్లా కేంద్రం హరిత కాకతీయ హెూటల్లో జరుగు సదస్సును జయప్రదం చేయాలని రాజ్యాంగ పరిరక్షణ జాక్ కన్వీనర్ డాక్టర్ ఎం. వెంగల్ రెడ్డి అన్నారు. మంగళవారం హన్మకొండ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంబిస్తున్న మతోన్మాధ, ఫాసిస్టు విదానాలను వ్యతిరేకించి, సెక్యులర్ రాజ్య రక్షణ, ప్రజాస్వామ్య రక్షణ దేశ పౌరులపై ఉందని, దేశంలో జరుగుతున్న విధ్వంసకర అభివృద్ధి గురుంచి, కార్పొరేటీకరణ వల్ల కలిగే నష్టాలు, అశాస్త్రీయ విద్యా విధానం, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్ పరం చేయడం తదితర ప్రజా వ్యతిరేక విధానాల వల్ల జరుగు నష్టాన్ని ప్రజలకు వివరించి దుష్ట పాలన కొనసాగిస్తున్న బిజెపినీ ఈ పార్లమెంటు ఎన్నికల్లో నిలువరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఐదు ముఖ్యమైన అంశాలపై జరుగు ఈ సదస్సుకు ప్రముఖ మేధావులు, ఉద్యమకారులు హాజరవుతున్నారని ఫాసిస్టు పాలన - దేశంలో రాబోవు పరిణామాలు అనే అంశంపై భారత్ బచావో జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎం.ఎఫ్. గోపినాద్, మత విద్వేషాలు - రాజ్యాంగానికి ముప్పు పై న్యాయవాది పుప్పాల కిరణ్ కుమార్, ఆర్థిక విధానాలు - ఫాసిస్టు ధోరణలు పై ఐఎఫ్ టి యు, జాతీయ నాయకులు పి.ప్రసాద్, ఈ వి ఎం లు, ఎలక్ట్రోల్ బాండ్లు - ఎన్నికలపై ప్రభావం అంశంపై రిటైర్డు లెక్చరర్ సి ఎస్ ఆర్ ప్రసాద్, ప్రజాస్వామ్యం - పౌరుల పాత్రపై రైతు స్వరాజ్య వేదిక నాయకులు కన్నెగంటి రవి లు పాల్గొని ప్రసంగిస్తారని, తెలంగాణ ఉద్యమకారుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఖాజీపేట దర్గా పీఠాధిపతి కుస్రు పాషా లు ప్రత్యేక ఆహ్వానితులకు హాజరవుతారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ దేశంలో మెజార్టీ సమాజమైన బి.సి లకు తీవ్ర అన్యాయం చేస్తున్న బిజెపిని ఈ పార్లమెంటు ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడించాలని, హిందువుల పేరున బి.సి ఓట్లను కొల్లగొట్టాలని చూస్తున్న బిజెపి కుట్రలను బి.సి లు గమనించాలని అన్నారు. గత పదేండ్ల బిజెపి పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుకు అమ్మడంతో బి.సి రోడ్డున పడ్డారని, కె.జి నుండి పి.జి విద్యతో పాటు ప్రైవేటు యూనివర్సిటీలను ఏర్పాటు చేయడంతో నెలకొల్పి బి.సి లు విద్యను కొనలేక అప్పుల పాలవుతున్నారని, రైతాంగానికి జరుగుతున్న నష్టంలో కూడా బి.సి లే ఎక్కువగా ఉన్నారని, క్రీమిలేయర్ విధానం, రిజర్వేషన్లలో 50 శాతం సీలింగ్, ఇబిసి లకు 10 శాతం రిజర్వేషన్ల వల్ల బి.సి లకు ఎంతో నష్టం జరుగుతుందని అన్నారు. ఎన్నో ఏండ్లుగా కుల జనగణన చేయాలని, చట్టసభల్లో బి.సి వాటా కావాలని పోరాటం చేస్తున్న బిజెపి ఖాతరు చేయడం లేదని విమర్శించారు. కుల జనగణన చేసి సామాజిక న్యాయానికి పెద్ద వేస్తామంటున్న ఇండియా కూటమిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ రాష్ట్ర నాయకురాలు బి.రమాదేవి, న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు నున్న అప్పారావు, లాల్ నీల్ మైత్రి వేదిక నాయకులు డాక్టర్ ఎం. శంకర్ నారాయణ, భారత్ బచావో నాయకులు డాక్టర్ ఎం.డి. రాజ్ మహ్మద్, దొమ్మాట ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చింతకింది కుమారస్వామి, పూలే ఆశయ సాధన సమితి నాయకులు డాక్టర్ సంగాని మల్లేశ్వర్, ఒబిసి జాక్ నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, వివిధ సంఘాల నాయకులు సోమయ్య, ఓం బ్రహ్మం, శ్రీమన్నారాయణ చారు, బిరుదురాజు శ్రీధర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ భారీ బహిరంగ సభకు సిఎం ఎ రేవంత్ రెడ్డి రాక..

### మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి



రాయపర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): నేడే మధ్యాహ్నం 3గంటలకు టీపిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిహాజరువనున్న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ భారీ భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డిపిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో రవీందర్ రెడ్డి మాట్లాడుతూ నేడే మధ్యాహ్నం 3:00 గంటలకు మడికొండ ఈనాడు ఆఫీస్ ఎదురుగా లక్ష మందితో భారీ భహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ భారీ భహిరంగ సభకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు కొండా సురేఖ, సీతక్క, ఎన్నికల పరిశీలకులు మంత్రి శ్రీధర్ బాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, జిల్లా అధ్యక్షులు, కార్పొరేషన్ చైర్మన్లుహాజరువనున్నట్లు వెల్లడించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ నియోజకవర్గాల నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య కు మద్దత్తుగా సుమారు లక్ష మంది తరలి రావాలని తెలిపారు. బీజేపీ పార్టీ 10ఏళ్ళు ప్రభుత్వంలో ఉండి తెలంగాణకు ఎం చేసారో చెప్పడం లేదు, రేపు గెలిస్తే ఎం చేస్తారో చెప్పకుండా వ్యక్తి గత విమర్శలు, వ్యక్తిగత దాడులు చెస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కాంగ్రెస్ పార్టీ శ్రేణుల సమిష్టి కృషి, ప్రజల ఆశీర్వాదంతో మే 13న జరిగే లోక్ సభ ఎన్నికలలో లక్షలపైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య ఘన విజయం సాధించనున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నేడే జరగనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభను మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ మరోసారి పిలుపునిచ్చారు.

# పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి

### -ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మల్లారెడ్డి







మేడిపల్లి ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేయడంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారంగా మంగళవారం మేడిపల్లి బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా మాజీ మంత్రి, మేడ్చల్ శాసనసభ్యులు శ్రీ చామకూర మల్లారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నగర నూతన అధ్యక్షుడిగా బండారి రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికి షాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ....

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాయమాటలతో ఇచ్చిన 6 గ్యారెంటీలు 4 నెలలకే ఆవిరైపోరాడంతో ప్రజలు అయోమయంలో పడ్డారన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ నాయకత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, వృద్దులకు, వికలాంగులకు పింఛన్, కేసిఆర్ కిట్,ఐ.టీ, పారిశ్రామిక రంగాలలో గణనీయ అభివృద్ధి,మిషన్ కాకతీయ, మిషన్ భగీరథతో ఇంటింటికి మంచి నీరు అందించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అందుకే తిరిగి అప్పటి రోజుల గురించి ప్రజలు ఇప్పుడు చర్చించుకుంటున్నారని....ఒకవైపు కరెంటు కష్టాలు మరోవైపు....నీళ్లు లేక కండ్ల ముందే చేతికోచ్చిన పంట ఎండిపోయి పంట నష్టం, పండిన పంట సరైన ధర లేక, పంటను కొనుగోలు చేయకుండా కల్లాల్లోనే మగ్గిపోతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం కనికరించకపోవడంతో రైతుల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత మొదలైందన్నారు...రైతు బందు లేదు, రైతు భరోసా లేదు, వృద్ధులకు 4వేల పింఛన్ లేదు గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన పింఛన్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదు... అందుకే ప్రజలు ఇప్పుడు యూ టర్న్ తీసుకుంటున్నారని కాంగ్రెస్ పై నమ్మకం పోయిందని గ్రామాలు, పట్టణల్లో ఇప్పుడు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీపై నమ్మకం, విశ్వాసంతో కారు గుర్తుకే ఓటు వేయాలని ముక్తకంఠంతో అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారన్నారు. పార్టీని వీడిన ముఖ్య నేతలు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో గౌరవం లేకపోవడం, ప్రజల్లో వ్యతిరేకతతో తిరిగి పార్టీ మారాలానే ఆలోచనలో ఉన్నారన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,పాలక మండలి ఆధ్వర్యంలో అభివృద్ధిలో రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలకు ఆదర్శంగా నిలిచిందన్నారు.

గత మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ ఎం.పి గెలిచిన తరువాత తిరిగి ఒక్కసారి ప్రజలకు కనిపించలేదని ఇప్పుడు మరో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి హెలికాప్టర్ వేసుకొని హాలో అంటూ వస్తున్నారని తిరిగి బై బై చెప్పి వెళ్లిపోతారని ఏద్దేవా చేశారు...బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి స్థానికంగా ఉంటూ ఎన్నో సేవా,సామాజిక కార్యక్రమాలతో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని ఆయనకు ఓటు వేసి గెలిపిస్తే మనలో ఒకడిగా ఉంటూ మల్కాజ్గిరిని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తారన్నారు.

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...

రేపు 24న జరిగే మల్కాజ్గిరి ఎం.పి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి నామినేషన్ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనబోతున్నందున కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు.

అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ...

తమపై నమ్మకంతో అవకాశం కల్పించడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు, నాయకులు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని బలోపేతం చేయడంలో అందరిని కలుపుకొని కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్,కౌడే పోచయ్య, మధుసూదన్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, నాయకులు లేతాకుల రఘుపతిరెడ్డి, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, ఏనుగు మనోరంజన్ రెడ్డి,జావీద్ ఖాన్,పైళ్ల ప్రభాకర్ రెడ్డి మల్లం వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, మహిళలు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రామంతపూర్ కట్ట మైసమ్మ ఆలయ వార్షికోత్సవాలు

అంబర్‌పేట, ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): రామంతాపూర్ ప్రధాన రహదారిలోని శ్రీ కట్ట మైసమ్మ ఆలయంలో అమ్మవారికి ఆరవ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం నుంచి శుక్రవారం వరకు 3 రోజులు వివిధ ప్రత్యేక పూజలతో నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ బండారి వెంకట్ రావు తెలిపారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్ రావు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు.

## రామమందిరంలో ఘనంగా యజ్ఞ కార్యక్రమం

గోషామహల్,,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ గౌలిగూడ రామ మందిరం నుంచి సికింద్రాబాద్ తాడ్ బండ్ హనుమాన్ టెంపుల్ వరకు వీర హనుమాన్ విజయయాత్ర జరగనున్న నేపథ్యంలో మంగళవారం గౌలిగూడ రామ మందిరంలో యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞం అనంతరం యాత్ర ప్రారంభం అయింది. ఈ నేపథ్యం నగరంలో పలు రూట్లలో ట్రాఫిక్ పోలీసులు ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే.

## రుచికరమైన వంటలు చేసిన కమ్మరి గణేష్ కు సన్మానం...



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతి సందర్భంగా స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తుల సౌకర్యం కోసం చింతకుంట హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో మంచి రుచికరమైన వంటలు చేసిన కమ్మరి గణేష్ ను ఆలయ కమిటీ సభ్యులు భక్తులు సన్మానించారు వారికి సహకరించిన గాండ్ల దేవయ్య కనుగొందుల శంకర్ తోట రాజేశం లను అభినందిస్తూ సన్మానించారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కథలాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు చెదలు సత్యనారాయణ ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రముఖులు యువకులు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పారాయణం...




కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జవహర్ రోడ్ లో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పారాయణం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు భూష మాధురి సెక్రటరీ వేలుగూరి భాగ్య జిల్లా ఇన్చార్జ్ లక్ష్మి గౌరవాధ్యక్షురాలు మంచాల పద్మావతి శ్రీపతి వాణి అనిత లింగ సుజాత గరిపెల్లి మాధురి కవిత లయన్స్ క్లబ్ జెర్సీ అల్లాడి శోభా వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు

## హనుమాన్ జయంతి ఉత్సవాలు

వికారాబాద్, ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): వికారాబాద్ జిల్లా మోత్కూరు గ్రామంలో మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా కేఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు రాజేశ్వరమ్మ గ్రామ పెద్దలు, భక్తులతో కలిసి హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని భక్తులు, జై హనుమాన్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేస్తూ గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. దీంతో గ్రామంలో పండగ వాతావరణం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

తాండూరు,,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): బొంరస్ పేట మండలం ఏర్పుమల్ల గ్రామంలో మహిళా సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం సభ్యులు వసంత, సంతోష, అంజమ్మ మాట్లాడుతూ. గ్రామ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# భార్యను చంపిన భర్తకు 10 సంవత్సరాల జైలు శిక్ష

### జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) భార్యను చంపిన భర్తకు 10 సంవత్సరాల జైలు శిక్ష, 20వేల రూపాయల జరిమానా ను నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మంగళవారం తీర్పు ఇచ్చినట్లు నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. ఎస్పీ తెలిపిన పూర్తి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 6 నవంబర్2015 రోజు మేకల సురేఖ భర్త పేరు మేకల రాజు వయసు 19 సంవత్సరాలు కులము బోయ వృత్తి కూలి గ్రామము కొత్తపల్లి విలేజ్ నర్వ మండలం, మహబూబ్నగర్ ఆసుపత్రి యందు కాలిన గాయాలతో అడ్మిట్ అయినారు. అనే విషయం గురించి అప్పటి నర్వ ఎస్ఐ నర్సింహులు మహబూబ్నగర్ ప్రధాన ఆస్పత్రి కి వెళ్లి కాలిన గాయాలతో ఉన్న మేకల సురేఖను విచారణ చేసి ఆమె యొక్క స్టేట్మెంట్ విచారణ చేయగా తనకు మేకల రాజుతో తండ్రి పేరు బాలప్ప చిన్న పొర్ల గ్రామం ఉట్కూర్ మండలంతో 12.3.2015 న వివాహం అయ్యింది. మగ పిల్లలు లేనందున తన భర్తను ఇల్లరికము పెట్టుకున్నారని తన భర్తకు తన పైన అనుమానం ఉన్నదని తేదీ:5.11.2015 రోజు ఉదయం 9 గంటలకు నాగిరెడ్డిపల్లి గ్రామంలో వరి చేను కోయడానికి పోయి తిరిగి సాయంత్రం ఐదు గంటలకి ఇంటికి చేరుకుంది. వంట చేసి రాత్రి ఇంట్లో 8 గంటలకు భర్తకు భోజనం వడ్డించగా అతడు తినలేదు అని వాంగ్మూలం ఇచ్చినట్లు ఎస్పీ తెలిపారు.తను భోజనం చేసి రాత్రి 8:30 గంటలకు తన భర్త తాను పడక గదిలో పడుకునగా పడక గదిలో తన భర్త తనను చంపేస్తాను అని పలుమార్లు బెదిరించినాడు. తనకు నిద్ర పట్టేలోపు పడకగదిలో మంచం వద్ద గల కిరోసిన్ డబ్బా తీసుకొని నన్ను చంపాలని ఉద్దేశంతో ఒంటిపై కిరోసిన్ పోసి నిప్పు అంటించినాడు. శరీరానికి మంటలు అంటుకున్నాయి. వెంటనే లేచి అరుస్తూ పరిగెత్తి కొంటూ తలుపులు తీసుకొని బయటకు రాగా వారి పెదనాన్న కొడుకులు మంటలు ఆర్పినారని ఆమె స్టేట్మెంట్ ఇచ్చింది. అప్పటి ఎస్ఐ నర్సింలు కేసు రిజిస్టర్ చేసి పరిశోధన ప్రారంభించగా మృతురాలు ప్రభుత్వాసుపత్రి యందు 45 రోజులు చికిత్స పొంది కోలుకోలేక మృతి చెందినట్లు పోలీస్ రికార్డులలో నమోదు అయ్యింది. ఇట్టి కేసు తదుపరి విచారణ పి వెంకటేశ్వర్లు సర్కిల్ ఇన్స్పెక్టర్ అలంపూర్ ప్రస్తుతము డిఎస్పి మహబూబ్నగర్ శవపంచనామ చేసి, విచారణను ప్రభాకర్ రెడ్డి సిఐ ఆత్మకూర్ ప్రస్తుతము డిటిసి అంబర్పేట్ హైదరాబాద్ పరిశోధన చేసి నేరస్తునికి వ్యతిరేకంగా 22 మంది సాక్షులను సేకరించి చార్జిషీట్ కోర్టులో దాఖలు చేసినట్లు తెలిపారు .మురళీకృష్ణ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ మహబూబ్నగర్ ఇన్చార్జ్ పిడిజె కోర్టు నారాయణపేట ఆకుల బాలప్ప పబ్లిక్ ప్రాసిక్యూటర్ నారాయణపేట 14 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి వాదనలు వినిపించారు.ఇట్టి కేసులో రాజేందర్ రెడ్డి సిఐ మరికల్ , నర్వ ఎస్సై కుర్మయ్య ని సాక్షుల విషయంలో సమయానుకూలంగా ఆజ్ఞలు ఇవ్వగా వేణుగోపాల్ కోర్టు డ్యూటీ ఆఫీసర్, జి హనుమంతు హెచ్ జి సాక్షులను కోర్టులైజన్ ఆఫీసర్ బాలకృష్ణ ఏఎస్ఐ ద్వారా కోర్టులో హాజరు పరిచినారు. నేరము నిరూపన అయినందున నేరస్తునికి మంగళవారం నారాయణపేట కోర్టులో శిక్ష ఖరారు అయినట్లు జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులు, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్లను, పబ్లిక్ ప్రాసిక్యూటర్, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లను ఎస్పీ అభినందించి త్వరలో రివార్డ్ ఇవ్వడం జరుగుతుందని ఎస్పీ

# జీవితం జీవించడానికే ఆత్మహత్యలు వద్దు జీవితం ముద్దు

**చదువే జీవితం కాదు జీవితంలో ఒక భాగం మాత్రమే**
**జీవితాన్ని నిలబెట్టేది చదువు, కూలదోసేది కాదు**
**ఇంటర్ పరీక్ష ఫలితాలు దృష్ట్యా ఆత్మహత్యలు చేసుకోవద్దు.!**
**– ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్**



హనుమకొండ, ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) : ఇంటర్ పరీక్ష ఫలితాలు విడుదల వెలువడుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఏ విద్యార్థి పరీక్షా ఫలితాలు తారుమారైనా కూడా తాత్కాలికమైన ఫలితాలు గురించి శాశ్వత జీవితానికి దూరం కావద్దని, పరీక్ష ఫలితాలు జీవితం కాదని జీవితంలో భాగం మాత్రమేనని, మీ తొందరపాటు నిర్ణయాలతో తల్లిదండ్రులకు ఆత్మఘోషను బహుమతిగా ఇవ్వొద్దని ఆత్మహత్య నివారణ కమిటీ చైర్మన్, సైకాలజిస్ట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటన విడుదల చేశారు. బుధవారం నాడు ఇంటర్ పరీక్షలు వెలవడనున్న సందర్భాన్ని పురస్కరించుకొని లక్షలాదిమంది విద్యార్థులు, రెండు తెలుగు రాష్ట్రాల నుండి పరీక్ష ఫలితాల కోసం ఎదురుచూస్తున్నారని తల్లిదండ్రుల అత్యాశ, పక్కవారిని చూసి కంపారిజన్ చేయడం వంటి కారణాలతో తమకు తాము తక్కువగా వూహించుకొని, ఆత్మ న్యూనతతో, అనుకున్న ఫలితాలు సాధించని క్రమంలో తాత్కాలిక ఆవేశానికి లోనై ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉందని, తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా పిల్లలను గమనిస్తూ ఉండాలని కోరారు. మనిషి జీవితం అనేది అనుకోకుండా దొరికిన అద్భుతమైన వరమని పూర్తి జీవితాన్ని కష్టసుఖాలకైన ఓర్చుకొని ఆస్వాదించలేనివాడు మనిషిగా పుట్టడం వృథమని, మరణం జీవితం కాదని స్వేచ్ఛగా పూర్తి జీవితాన్ని గడిపే అవకాశం హక్కు ఉందని దీన్నే ప్రకృతి ధర్మం అంటారని, హై స్కూలు లెవెల్ లోఇంగ్లీషులో సబ్జెక్టులో ఫెయిల్ అయిన ప్రముఖ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ జీవిత చరిత్రను ఏదైతే ఇంగ్లీష్ సబ్జెక్టులో ఫెయిల్ అయినాడు అదే సబ్జెక్టులో ఒక పాటంగా రావడం ప్రతి విద్యార్థి గుర్తుకు తెచ్చుకోవాలని కోరారు. కరెంటు బల్బును కనిపెట్టిన థామస్ అల్వా ఎడిసన్ అనేక వేలసార్లు ప్రయత్నించి ఓడిపోయాడని పట్టు వదలను విక్రమార్కునిగా కడకు విజయం సాధించిన సందర్భంలో తనను ఇంటర్వ్యూ చేసిన పత్రికా ప్రతినిధితో అన్న మాటలు"ఇన్నిసార్లు నేను ఎన్ని రకాలుగా బల్బు వెలగదో కనుక్కున్నానని" చెప్పడం గుర్తుంచుకోవాలని, అమెరికన్ ప్రెసిడెంట్ అబ్రహం లింకన్ తాను అమెరికా ప్రెసిడెంట్ కాక మునుపు ఆ దేశంలోని అతి క్రింది స్థాయి పదవి నుండి అత్యున్నత స్థాయి ప్రెసిడెంట్ పదవి వరకు అన్ని స్థాయిలలో ఎన్నో వందలసార్లు పోటీచేసి ఏ ఒక్క పదవిలో గెలుపొందలేదని కానీ పట్టు వదలని విక్రమార్కునిగా కడవరకు పోరాడి గెలిచి తీరాడని ప్రతి మనిషి జీవితంలో పడి లేచిన కెరటం ఆదర్శం కావాలని పేర్కొన్నారు. పది సంవత్సరాలుగా రాష్ట్రవ్యాప్తంగా ఆత్మహత్యల నిరోధానికై అవిరళకృషి చేస్తూ... ఇప్పటివరకు 28 మంది నిండు ప్రాణాలను లిఆరోగ్య మిత్రలి స్వచ్ఛంద సంస్థ ద్వారా కాపాడి నామని డాక్టర్ అశోక్ తెలిపారు. జీవితాన్ని నిలబెట్టేది చదువు కూలదోసేది కాదని, మరమ్మతుల ఆవశ్యకత ఎక్కడుందో ఈ పరిణామాలు విశదీకరిస్తున్నాయని, నేడు చేయాల్సింది ధైర్యాన్ని పెంపొందించే వ్యక్తిత్వ నిర్మాణం అని, ర్యాంకులు మార్కులే ముఖ్యమనే వేలం వెర్రి చదువుల బాధలో రాణించలేక ఆత్మ న్యూనతా భావంతో చావే శరణ్యం అన్న, దుర్దశకు పిల్లలు చేరడానికి తల్లిదండ్రుల పాత్రను కాదనలేమని, మార్కులు తగ్గినా, పరీక్ష తప్పినా ఇక బ్రతుకు వృధా అనుకునే, అంత నిస్పృహలో రేపటి తరం కూరుకుపోవడానికి మూలాలు ఎక్కడున్నాయో ముదింపు చేయాలి, ఆలోచనలను, వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే సామర్థ్యం నేటి చదువులలో నేతి బీర కాయ చందమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రపంచంలో జ్ఞానం తెలిసిన వాడు, భాష తెలిసిన వాడు, భావం తెలిసిన వాడు, మాట్లాడగలిగినవాడు మరియు ఆలోచించగలిగేవాడు, వివేకము తో కొత్త కొత్త ఆవిష్కరణను చేయగలిగి ప్రపంచాన్ని తన గుప్పెట్లో పెట్టుకునే సామర్థ్యం గల ఒకే ఒక్కడు "మనిషి", కానీ దురదృష్టవశాత్తు ప్రపంచంలో మనిషి ఒక్కడే ఆత్మహత్యలు చేసుకునే స్థాయికి దిగజాడం సిగ్గుపడాల్సిన విషయమని తెలిపారు. ఏది ఏమైనా బతికి సాధించాలి అరుదైన జీవితాన్ని అర్థరహితం చేసుకోవద్దని , మార్కులు తాత్కాలికం జీవితం శాశ్వతం అని, పరీక్షలు తప్పితే మళ్లీ రాసుకొని పాస్ కావచ్చని ఒకసారి జీవితాన్ని కోల్పోతే మరలా పొందలేమని, ఆత్మహత్యలు చేసుకోవద్దని ప్రతి ఒక్కరిని కోరుతూన్నానని ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్, సైకాలజీస్టులసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ అశోక్ పరికిపండ్ల ప్రతి ఒక్క విద్యార్థిని కోరారు.

# ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసి ఓట్లు అడగండి...

### ఎమ్మెల్యే డాక్టర్ యం సంజయ్ కుమార్



జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల మోతే రోడ్డులో గల భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు ఎన్నికల్లో కుల మతాలతో పాటు దేవుళ్లను కూడా వాడుకుంటున్నారని నవంబర్ 27న ఆలయంలో బాండ్ పేపర్ వ్రాసి ఇచ్చి 6 గ్యారంటీలలో మోసం మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 గ్యాస్ సిలిండర్ ప్రజల ప్రయాణికులకు అనుగుణంగా బస్సులు పెంచకపోవడం భద్రాచలానికి వెళ్లాల్సిన బస్సు బందు కావడం ఫ్రీ బస్ ఒక మోసమని రైతు దేశానికి వెన్నుముక అలాంటి రైతుకు రైతు భరోసా ఎకరానికి 15000 వేలు ఇస్తామని మోసం చేశారని కౌలు రైతుకు 12000 ఇస్తామని ఇవ్వలేదన్నారు రైతుబంధు పథకం కార్యక్రమం ప్రారంభంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ కౌలు రైతులపై ప్రశ్నించారు రైతు భరోసా కూడా ఒక మోసమేనన్నారు వరి ధాన్యానికి ప్రతి క్వింటాలుకు 500 బోనస్ ఇస్తామని ఇవ్వకుండా రైతులను మోసం చేశారని 420 వాగ్దానాలు ఇచ్చి మక్కలు కందులు మిర్చి వడ్లకు ఇప్పటివరకు మద్దతు ధర ప్రకటించలేదన్నారు బాండ్ పేపర్ రాసి ఇచ్చి హనుమంతుని పాదాల సాక్షిగా అని జీవన్ రెడ్డి చెప్పారని బీసీ 5 దళితులు 6 కోట్లు నాలుగు లక్షల ఇళ్లకు 7,000 కోట్ల బడ్జెట్ యువ వికాసం కింద ఐదు లక్షల విద్య భరోసా కార్డులో ప్రతి మండలానికి ఇంటర్నేషనల్ స్కూల్ ఎక్కడ అని ప్రశ్నించారు 100 రోజుల్లోనే 2000 నుండి 4000 పెన్షన్ ఇస్తామని ఇప్పటివరకు ఏ ఒక్కరికి కూడా ఇవ్వలేదన్నారు కేసీఆర్ 200 నుండి 2000 కు పెంచారన్నారు ప్రతి పక్షంలో ఉండే ప్రజల పక్షాన ప్రశ్నిస్తున్నామన్నారు 6 గ్యారంటీలు ఎప్పుడు పూర్తి చేస్తారో చెప్పాలన్నారు హనుమాన్ దీక్ష పరుల ర్యాలీలో కూడా పాల్గొన్నారు ప్రజల ఆశీస్సులతో రెండవసారి గెలిచా జీవన్ రెడ్డిని గౌరవిస్తా దేవుని సాక్షిగా ప్రమాణం చేసి మాట తప్పడం ఏంటని ప్రశ్నించారు బిజెపి అరవింద్ జీవన్ రెడ్డిని ప్రజలు ఓట్ల రూపంలో బుద్ధి చెప్పాలన్నారు

ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గట్టు సతీష్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్ జెడ్పిటిసి మహేష్ మాజీ కౌన్సిలర్ బాల శంకర్ కౌన్సిలర్ క్యాదాసు నవీన్ సోషల్ మీడియా అధ్యక్షులు అలిశెట్టి వేణు ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ బిక్షపతి మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# విధులు నిర్వహణలో అలసత్వం వహించొద్దు జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి) రేగొండ మండలంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు.మంగళవారం రేగొండ మండలంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. మండలంలో త్రాగునీటి సరఫరా,అమ్మ ఆదర్శ పాఠశాలలలో జరుగుతున్న పనులు , ఉపాధి హామీ పథకంలో భాగంగా నర్సరీలలో మొక్కల పెంపకంపై మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మండలంలో తాగునీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం తలెత్తకుండా నిరాటంకంగా సరఫరా చేయాలని అన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న పనులను 50 రోజుల్లోగా పూర్తి చేసే విధంగా ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. పాఠశాలల్లో జరుగుతున్న అభివృద్ధి పనుల వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షించి పనుల పురోగతిని ఫోటోలతో సహా జిల్లా గ్రూపులో పోస్ట్ చేయాలని ఆదేశించారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మొక్కల సంరక్షణకు నీరు పోయుట, గతంలో నాటిన మొక్కల యొక్క సంరక్షణ బాధ్యతలను పూర్తిస్థాయిలో పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. నర్సరీలలో మొక్కల ఎదుగుదలకు కావలసిన జాగ్రత్తలు తీసుకొని, రాబోయే వర్షాకాలంలో మొక్కలు నాటుటకు అనుకూలంగా మొక్కల పెంపకం చేపట్టాలని తెలిపారు.అనంతరం మండలంలోని చెంచుపల్లి, రావులపల్లె గ్రామాలలో పర్యటించి గ్రామస్థాయిలో ప్రజలతో మమేకమై త్రాగునీటి సరఫరా ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. గ్రామాలలో ఎక్కడా మంచినీటి సమస్య రావొద్దని నీటి సరఫరా నిరంతరాయంగా సరఫరా చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కె. శామ్యూల్, ఎంపిడిఓ వెంకటేశ్వర రావు, ఏపీఓ తదితరులు పాల్గొన్నారు.

# లోకానికి ఆదర్శమూర్తి శ్రీరామచంద్రుడు...

**హనుమాన్ భక్తి విశ్వ మానవాళికి ఆదర్శం...**
**విశ్వాసానికి ప్రతీక... ఆంజనేయ స్వామి...**
**నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి**



జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) హనుమాన్ జయంతిని పురస్కరించుకొని నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మంగళవారం హనుమాన్ జయంతి సందర్భంగా పలు అలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా నిర్వహించిన హనుమాన్ శోభాయాత్ర లో జీవన్ రెడ్డి పాల్గొన్నారు దాసాంజనేయా స్వామీ నీలకంటేశ్వర స్వామీ ప్రసన్నంజనేయ స్వామీ మార్కండేయ ఆలయం గోల్ హనుమాన్ ఆలయంతో పాటు పలు ఆలయాల్లో ఆంజనేయ స్వామినీ దర్శించుకొని జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అన్నదానంలో పాల్గొని భక్తులకు వడ్డించారు అనంతరం హనుమాన్ శోభాయాత్రను పురస్కరించుకొని స్వామివారి విగ్రహం ఎదుట కొబ్బరి కాయ కొట్టి శోభాయాత్రలో పాల్గొన్నారు ఈసందర్భంగా ఎంపీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ లోకానికి ఆదర్శమూర్తి శ్రీరామ చంద్రుడని శ్రీరాముని భక్తుడు ఆంజనేయ స్వామి అని అన్నారు హనుమాన్ పూజలతో ఆత్మ విశ్వాసం పెంపొందుతుందన్నారు విశ్వాసానికి ఆంజనేయ స్వామి ప్రతీక అని అన్నారు హనుమాన్ భక్తి అంకితభావం విశ్వమానవాళికి ఆదర్శమని జీవన్ రెడ్డి అన్నారు

# ఎమ్మెల్యే రేవూరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు...



పరకాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): పరకాల నియోజకవర్గం నడికూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన ఉప సర్పంచ్ తో పాటు 50 మంది బిఆర్ఎస్ నాయకులు లినడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్లి ఆధ్వర్యంలో పరకాల ఎమ్మెల్యే లిరేవూరి ప్రకాష్ రెడ్డిలి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన మోసాలను భరించలేక పరకాల నియోజకవర్గం ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి కృషి చేస్తున్నాడని గ్రహించి బిజెపి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్యంను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో గోల్కొండ సదానందం పిఎసిఎస్ చైర్మన్ నడికుడా మండల ప్రధాన కార్యదర్శి డా : మలహాల్ రావు, రాయపర్తి ఎంపీటీసీ పర్నెం శ్రీలత మల్లారెడ్డి ధర్మారం గ్రామ కమిటీ అధ్యక్షులు గడల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, నడికుడా మండల సమన్వయ కమిటీ పెద్దబోయిన రవీందర్ చర్లపల్లి గ్రామ సర్పంచ్ చాడ తిరుపతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు శనిగరపు వీరేషం, బొట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ఔట్ చెక్ పోస్ట్ పై అధికారుల నిర్లక్ష్యం..!

**పనిచేయని సిసి కెమెరాలు,కూలిన పోలీసు గుడారం.**
**నామ మాత్రంగా ఔట్ పోస్టు సిబ్బంది విధులు.**

బయ్యారం ,ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి): బయ్యారం మండలంలోని లోక్ సభ ఎన్నికలను నిర్వహించేందుకు అధికారులు మండలంలోని నామాలపాడు వద్ద,ఇల్లందు–మహబూబాబాద్ ప్రధాన రహదారిపై జిల్లా సరిహద్దు ఎన్నికల తనిఖీలలో భాగంగా జిల్లా పోలీసు అధికారులు పోలీసు టెంట్ ఏర్పాటు చేశారు. ఆదివారం అకాల గాలి దుమ్ము వర్షానికి టెంట్ కూలిపోవడంతో అక్కడ సీసీ కెమెరాలు కూడా పనిచేయడం లేదని పలువురి ద్వారా సమాచారం.జిల్లా,మండల అధికారులు,పోలీసులు ఎన్నికల నిర్వహణ కు ఎప్పటికప్పుడు ప్రధాన రహదారిపై సిసి పుటేజీలు రికార్డు కావలసి ఉండగా,అవేమి పనిచేయక పోవడంతో అక్కడ విధులు నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది.దీనిపై మండల ఎన్నికల పర్యవేక్షణ అధికారి



తహశీల్దార్ సయ్యద్ ఎస్డి సుల్తానీయా వివరణ కోరగా ఈ విషయం మా దృష్టికి వచ్చిందని, పోలీసు ఔట్ పోస్టు టెంట్ విషయం కూలిందని,దీనిని పునఃద్దరణ జిల్లా పోలీసు అధికారులు చేయాలని, సిసి కెమెరా జిల్లా




ఎన్నికల అధికారి కలెక్టర్ కార్యాలయం నకు పుటేజి లింకు అవుతాయని నాకు సంభందించిన విషయం కాదని బదులిచ్చారు.దీనిపై సిఐ రవికుమార్ వివరణ కోరగా ఆ సమయంలో వారు ఫోన్ స్పందించలేదు.



## ఆంజనేయ స్వామికి పంచామృతాలతో అభిషేకాలు తమలపాకులు వడలతో అర్చన ప్రత్యేక పూజ కార్యక్రమాలు



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) శ్రీ ఆంజనేయ స్వామి జన్మ దినోత్సవ సందర్భంగా కోరుట్ల పట్టణ అయ్యప్ప స్వామి దేవాలయ ఆవరణలో ఉన్న దక్షిణముఖ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం ఆంజనేయస్వామి మూలవిరాట్ కు పంచామృతాలతో అభిషేకాలు తమలపాకులు వడలతో అర్చనలు ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఆలయ అర్చకులు గౌతం శర్మ వైదిక నిర్వహణలో నిర్వహించారు

## హనుమాన్ జయంతికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు...

- సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ...
- కాలినడకన వచ్చే భక్తులకు రోడ్డుపై ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్ల ఏర్పాటు....
- భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్



జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టులో చిన్న హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే మహోత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేశామని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు ఆలయానికి పెద్ద ఎత్తున భక్తులు దీక్షపరులు వచ్చే అవకాశం ఉందని ఎలాంటి నేరాలకు తావు లేకుండా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విధులు నిర్వహించాలని సూచించారు పోలీస్ అధికారులు సిబ్బంది భక్తులతో స్నేహపూర్వకంగా ఉండాలన్నారు అనుమా దీక్ష తీసుకున్న దీక్ష పరులు కాలినడకన కొండగట్టుకు వచ్చే సమయంలో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రేడియం స్టిక్కర్స్ను వారి బ్యాగులకు జండాలకు అంటించడం జరిగింది. రోడ్డుకు ఇరువైపులా నడుస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని వాహనాలను గమనిస్తూ తమ యొక్క గమ్యస్థానానికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు అనంతరం ఆలయ పరిసరాల్లో మాల విరమణ క్యూలైన్లో వాహనాల రాకపోకలు మొదలైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు అదనపు ఎస్పీలు వినోద్ కుమార్ భీమ్రావు డిఎస్పీలు రఘు చందర్ ఉమామహేశ్వరరావు ఎస్ బి ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు సిఐ రవి ఎస్ఐలు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా చిట్లపల్లి రంజిత్ కు సన్మానం...

### పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్



కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులుగా చిట్లపల్లి రంజిత్ కుమార్ ఎంపిక పట్ల కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అధ్వర్యంలో శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా చిట్లపల్లి రంజిత్ కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు ఈ అవకాశం ఇచ్చిన సంఘ అధ్యక్ష ఉపాధ్యక్షులకు తోటి మిత్రులకు శ్రేయోభిలాషులకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎల్లప్పుడూ సేవా భావంతో మెదుపుతానని తెలిపారు ఈకార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మచ్చ కవిత పట్టణ కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ నాయకులు మార్గం ప్రతాప్ వాసం అజయ్ అయిండ్ల గణేష్ తునికీ సాయి తెడ్డు విజయ్ కుమార్ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## హనుమాన్ దేవాలయంలో వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పారాయణం...




కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ జవహర్ రోడ్ లో గల ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో భాగంగా వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో పారాయణం చేయడం జరిగింది ఈకార్యక్రమంలో అధ్యక్షురాలు భూష మాధురి సెక్రటరీ వేలుగూరి భాగ్య జిల్లా ఇన్చార్జ్ లక్ష్మి గౌరవాధ్యక్షురాలు మంచాల పద్మావతి శ్రీపతి వాణి అనిత లింగ సుజాత గరిపెల్లి మాధురి కవిత లయన్స్ క్లబ్ జెర్సీ అల్లాడి శోభా వాసవి వనిత క్లబ్ సభ్యులందరూ పాల్గొన్నారు

## పులికల్ దేవన్న కూతురు వివాహానికి సహాయం అందించిన ప్రజా సంఘాలు

అలంపూర్ ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): నడిగడ్డలో ఆదర్శ యూత్ ఫెడరేషన్ ఉద్యమం నుండి నేటి తెలంగాణ మలిదశ ఉద్యమములో అయిజ మండలం క్రియాశీలకంగా పాల్గొన్న విషయం అందరికీ తెలిసిందే. ఇక్కడ ఎంతోమంది నాయకులు, కార్యకర్తలు ప్రజా సంఘాలు, పార్టీలు ఉద్యమంలో కీలక పాత్ర పోషించాయి. ఎందరో త్యాగాల ఫలితంగానే తెలంగాణ సిద్ధించింది. అందులో కీలక పాత్ర పోషించిన వ్యక్తుల్లో పులికల్ దేవన్న, పులికల్ మదిలేటి అమరులయ్యారు. పేదవాడైన దేవన్న ప్రజా సంఘాల కార్యక్రమాల్లో సామాజిక ఉద్యమాలు, దండోరా ఉద్యమాలు, కుల నిర్మూలన పోరాటాలు ఇతర ప్రజా ఉద్యమాల్లో పాల్గొని ప్రజల మన్ననలు పొందారు. ఆయన ఆరవ కూతురు వివాహానికి 2,50,000 రూపాయలు సహాయం అందించి ప్రజా సంఘాలు ఆ కుటుంబానికి చేయూతనందించడం నిజంగా అభినందనీయం. ఇప్పటికీ సమాజంలో మానవత్వం ఉందని చెప్పడానికి నిదర్శనం. ఉద్యమకారుల



కుటుంబాలకు అండగా ఉంటామని భవిష్యత్తులో ప్రజల ఉద్యమానికి బాసటగా నిలిచే వారికి భరోసా ఇచ్చిన ఈ కార్యక్రమం విజయవంతం చేసిన నాయకులకు కృతజ్ఞతలు. ఇదే స్ఫూర్తి కొనసాగుతుందని, కొనసాగించాలని, నడిగడ్డ మరోసారి నిరూపించింది.

## ఈదురు గాలుల బీభత్సం కుప్పకూలిపోయిన ఓడేడ్ బ్రిడ్జి



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 23(వుదయం ప్రతినిధి)ఈదురు గాలుల బీభత్సం సృష్టించింది ఓడేడ్ బ్రిడ్జి కుప్పకూలిపోయింది. వివరలోకి వెళ్తే జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలంలోని గర్మి ల్లపల్లి–పెద్దపెల్లి జిల్లా ముత్తారం మండలం ఓడేడు గ్రామాల మధ్య మానేరు వాగుపై నిర్మాణం మధ్యలో ఆగిపోయిన వంతెన బెడ్లు సోమవారం రాత్రి హెూరు గాలికి కుప్ప కూలి తాత్కాలిక రోడ్డుపై పడ్డాయి. దీంతో రెండు జిల్లాల మధ్యలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. నిత్యం వంతెన పక్కన ఏర్పాటు చేసిన తాత్కాలిక రహదారిపై రాకపోకలతో రద్దీగా ఉంటుంది. అదృష్టవశాత్తు అర్ధరాత్రి కావడంతో ఆ రహదారిపై ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదమే తప్పింది. ఇదిలావుంటే గత జూన్ నెలలో వరదలకు టేకుమట్ల–రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్యలో చలివాగు పై నిర్మించిన వంతెన వరదకు కొట్టుకుపోయింది . ఇప్పుడు నిర్మాణం పూర్తికాకుండానే కేవలం గాలికి ఈ వంతెన కూలడంతో దశాబ్దాల పాటు నిలువాల్సిన వంతెనలు నిర్మాణ పనులలోనే ఇలా ధ్వంసం కావడంపై అధికారులు, కాంట్రాక్టర్ పని తీరుపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎన్ఎంసి కో ఆప్షన్ సభ్యులు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిది ): కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి ఆద్వర్యంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కో ఆప్షన్ సభ్యులు తలారి వీరేష్ ముదిరాజ్, నిజాంపేట మాజీ ఉప సర్పంచ్ కొలన్ జనార్ధన్ రెడ్డి, తులసి అశోక్, జయరాం రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జీతయ్య, గోపాల్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు జగన్ యాదవ్, నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి నర్సింగరావు





కోరుట్ల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో గల పలు హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్తిని అనిల్ అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన జువ్వాడి నర్సింగరావు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని ఆ స్వామి వారిని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు మైనింగ్ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మచ్చ కవిత నాయకులు పుప్పాల ప్రభాకర్ పేస్ ఛైర్మన్ ఎలిశెట్టి భూమారెడ్డి కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంబేరి సత్యనారాయణ తెడ్డు విజయ్ రంజిత్ కర్ణాకర్ ఏఆర్ అక్బర్ సోగ్రాభి కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు ప్రజలు మహిళలు భక్తులు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు

## సమస్యలు పరిష్కరించాలని మేయర్ కు వినతి...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిధి ),నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డిని, సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డిని ప్రజలు మర్యాద పూర్వకంగా కలిసి పలు శుభ కార్యాలకు ఆహ్వానాలు, పలు సమస్యల పరిష్కారానికి కృషి చేయగలరని కోరడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ఎల్లపుడూ కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగరాజ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ భక్తాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవంలో పాల్గొన్న చల్లా ధర్మారెడ్డి..



పరకాల ఏప్రిల్ 23 వుదయం ప్రతినిధి పరకాల నియోజకవర్గంలో దామెర మండలం పులుకుర్తి గ్రామంలో శ్రీ భక్తాంజనేయ స్వామి నూతన విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ భక్తా%శీ%జనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాడుకుని వదిలేసే చరిత్ర కెసిఆర్ ది

- కాంగ్రెస్ పార్టీలో చేరిన తెలంగాణ గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్
- మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన సక్రూ నాయక్
- కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ గూటికి

మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 23: తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సేవలను వాడుకొని వదిలేసిన చరిత్ర కేసిఆర్ దని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన తెలంగాణ గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షులు ఇస్లావత్ సక్రూ నాయక్ పీర్జాదిగూడ నగర కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి, కార్పొరేటర్ అమర్ సింగ్ ఆధ్వర్యంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ మరియు మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మల్లిపెద్ది సుధీర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా, ఆయనకు వజ్రేష్ యాదవ్ కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే గిరిజనులకు ఎంతో మేలు జరిగిందని వజ్రేష్ యాదవ్ అన్నారు. కాగా, తెలంగాణ రాష్ట్ర గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షునిగా కొనసాగుతున్న ఇస్లావత్ సక్రూ నాయక్ రాష్ట్రంలోని బంజారా జాతిని ఏ తాటిపైకి తేవడానికి తెలంగాణ గిరిజన జాగృతిని ఏర్పాటు చేసి ఎన్నో ఉద్యమాలకు శ్రీకారం చుట్టారు. అలాగే గిరిజన జాగృతి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆయన పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా, మేడిపల్లి సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో పర్యటించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు ఆవశ్యకతను గిరిజనులకు చాటి చెప్పడంతో పాటుగా వారిలో ఐక్యతకు దోహదం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం బీఆర్ఎస్ పార్టీలో చేరిన ఆయన తిరిగి కాంగ్రెస్ పార్టీ గూటికి చేరడం విశేషం. ఈ సందర్భంగా ఇస్లావత్ సక్రూ నాయక్ కాంగ్రెస్ పార్టీలో చేరడాన్ని పలువులు అభినందించారు.






ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, పీర్జాదిగూడ నగర కార్పొరేటర్లు అమర్ సింగ్, బీంరెడ్డి నవీన్ రెడ్డి, నాయకులు మాడుగుల చంద్రారెడ్డి, పప్పుల అంజిరెడ్డి, గుర్రాల వెంకటేష్ యాదవ్, దర్గా దయాకర్ రెడ్డి, కంది రంజిత్ కుమార్ రెడ్డి, దేశగోని శ్రీనివాస్ గౌడ్, పాశం రాజు, శరత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన తండాలను అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిది..

- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే.



పరకాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటుచేసి అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గారు అన్నారు. మంగళవారం ఎల్గూరు స్టేషన్, నర్సనగర్,బిక్కోజీనాయక్ తండ గ్రామాలలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చింది. ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందని విమర్శించారు. వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో గడప గడపకి తిరుగుతూ కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ జయంతి



ముథోల్:23ఏప్రిల్(వుదయం ప్రతినిధి): మండల కేంద్రమైన ముథోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం హనుమాన్ జయంతి వేడుకలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ముథోల్ లోని దక్షిణముఖి హనుమాన్ ఆలయంలో వేద పండితులచే స్వామివారికి ప్రత్యేక తమలపాకుల అలంకరణ, పంచామృతాభిషేకం, సింధూర అష్టోత్తరనామార్చను వైభవంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా హనుమాన్ దీక్షలు చేపట్టిన స్వాములు ఇరుముళ్లను కట్టుకొని కొండగట్టు బయలుదేరారు. అనంతరం వచ్చిన భక్తులందరు అంజన్న స్వామికి మొక్కులను చెల్లించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మల్లు రవి అత్యధిక మెజార్టీతో గెలుపు ఖాయం

- కాంగ్రెస్ యువ నాయకులు కాయితి ఆశా దీప్ రెడ్డి



కల్వకుర్తి ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి భారీ మెజార్టీతో గెలుపు ఖాయమని కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నేత కాయితి ఆశా దీప్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం హైదరాబాదులోని మల్లు రవి నివాసంలో కాయితి ఆశాదీప్ రెడ్డి కలిశారు గత శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గెలుపు కోసం కృషి చేసినట్లు ఈ పార్లమెంటరీ ఎన్నికల్లో సైతం కార్యకర్తలతో ముమ్మరంగా ప్రచారం నిర్వహించనున్నట్లు ఆశాదీప రెడ్డి పేర్కొన్నారు రాజకీయ అనుభవ శాలి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సోదరుడు ఈ ప్రాంత ప్రజలకు సుపరిచితుడు కాబట్టి మల్లురవి గెలిస్తే కేంద్రం నుంచి నిధులు వస్తాయని ఈ ప్రాంతం మరింత అభివృద్ధి పొందుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని తప్పకుండా నిర్వహిస్తారని ఆయన పేర్కొన్నారు.

ఆశాదీప్ రెడ్డి యువ సైన్యం నాయకులు మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ఉపాధ్యక్షుడు పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# అభివృద్ధి పథమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



కోమురం భీమ్ అసిఫాబాద్, (వుదయం ప్రతినిది): పెంచికల్ పేట్ మండలంలో కార్యకర్తల సమావేశంలో భాగంగా, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ.ఇంచార్జి ,రావి. శ్రీనివాస్, మాట్లాడుతూ, కరెంటు కోతలపై స్పందిస్తూ, సంబంధిత డి.ఈ. ని విచారించగా గత వారం రోజులుగా అకాల వర్షాలకు పలుగ్రామాల్లో దాదాపుగా, 30, స్తంభాల వరకు పడిపోయాయని, వాటి మరమత్తులో భాగంగా కొంత అంతరాయం ఏర్పడిందని, దీన్ని చదునుగా తీసుకొని కొందరు, ప్రతిపక్ష నాయకులు, కరెంట్ పై పలికి మాలిన అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, వారిపై మండిపడ్డారు. దమ్ము , ధైర్యం , ఉంటే ప్రజలకు అభివృద్ధి చేయాలని, ఉట్టి మాటలు మాట్లాడితే ఉరుకునేదు లేదని, అన్నారు.పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, కొంతమంది చిల్లర గాళ్ళు, గ్రామాల్లో వచ్చి, మాయమాటలు చెబుతారని , అలాంటి వారికి ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా ఉంటుందని, యసంగి వరి ధాన్యం, కొనుగోలు కేంద్రాలను, ఏర్పాటు చేయడం జరిగిందని రైతులు ,కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యాన్ని, అమ్ముకోవలని, దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు, కేంద్రాల్లో గన్ని, సంచులు, తర్పలిన్స్, అందుబాటులో ఉండే విదంగా సి. ఎస్.పి. సెంటర్ నిర్వాహకులకు తెలపడం జరిగిందని, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న , తమ దృష్టికి తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, లు ఉపాసి.సంజీవ్, పాలే.సుధాకర్, కో అప్షన్ సభ్యుడు సజీద్, నాయకులు, సముద్రాల.రాజన్న, బోయిరె. బండన్న, రౌతు. పెంటయ్య, పొట్టే.రాజన్న, కొండయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా హనుమాన్ జయంతి వేడుకలు





కోమురం భీమ్ అసిఫాబాద్, (వుదయం ప్రతినిధి): పెంచికల్ పేట్ మండలంలోని ప్రధాన చౌరస్తాలో ఉన్న అభయ ఆంజనేయ స్వామి, విగ్రహం వద్ద, మంగళవారం రోజున , హనుమాన్ జయంతిని అంగరంగ వైభవంగా నిర్వహించిన , జడ్పీటీసీ, సముద్రాల.సరిత, రాజన్న, ఈ సందర్భంగా జయంతిని పురస్కరించుకుని, ప్రత్యేక పూజలు, నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్పీ, చెర్మాన్, కోనేరు. కృష్ణ రావు, శోభయాత్రను ప్రారంభించారు.ఎల్కాపల్లి , ఆంజనేయ స్వామి విగ్రహం నుండి మొదలుకొని , ఎల్లూర్ ఆంజనేయ ఆలయం వరకు , శోభాయాత్ర లో జై శ్రీరామ్, జై హనుమాన్, అంటూ వీధులన్నీ దద్దరిల్లింది. మహిళ భక్తులు, ప్రత్యక నృత్యాలు చేస్తూ, భక్తి శ్రద్ధలతో, శోభయాత్రలో పాల్గొన్నారు. అక్కడికి వచ్చిన భక్తులకు, జడ్పీటిసి, సరిత, రాజన్న అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ, ఇంచార్జి రావి. శ్రీనివాస్, నాయకులు, మాజీ సర్పంచ్ లు , భక్తులు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంగ్ల భాష లేకుండా మనుగడ కష్టం

- పోటీ ప్రపంచంలో ఇంగ్లీష్ నేర్చుకోవాల్సిందే.
- ఇంగ్లీష్ భాష దినోత్సవంలో ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా వెల్లడి.



లక్షెట్టిపేట్ ఏప్రిల్ 23 : (వుదయం విలేకరి):ఆంగ్ల భాషను అందరూ నేర్చుకోవాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇంగ్లీష్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ ఇంగ్లీష్ భాష దినోత్సవాన్ని పురస్కరించుకొని 'ఇంగ్లీష్ భాష – ప్రాధాన్యత' అనే అంశంపై ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా మాట్లాడుతూ.... నేటి పోటీ ప్రపంచంలో మనుగడ సాధించాలంటే ఇంగ్లీష్ భాష అనేది ఎంతో ప్రాముఖ్యతను కలిగి వుందన్నారు. ప్రతి రంగంలో ఇంగ్లీష్ తప్పనిసరిగా మారిందని పలు ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. ఇంగ్లీష్ భాషా నైపుణ్యం లేకుండా మంచి ఉన్నతమైన ఉద్యోగాలు సాధించలేమన్నారు. ప్రతి ఒక్కరూ ఇంగ్లీష్ భాషను నేర్చుకోవాలని, ఎంతమాత్రం నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. అంతకుముందు హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ ఇంగ్లీష్ రాజ్ కుమార్ మాట్లాడుతూ... ఇంగ్లీష్ భాష గ్లోబల్ లాంగ్వేజ్ అని, ప్రతి ఒక్కరూ శ్రద్ధతో నేర్చుకోవాలన్నారు. విల్లియం షేక్స్పియర్స్ గొప్పతనాన్ని, ఆయన రచనలను విద్యార్థులకు చదివి వినిపించారు. పలువురు విద్యార్థులు ఇంగ్లీష్ పై తమ అభిరుచిని,అభిప్రాయాలను వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గంగయ్య, హిందీ విభాగధిపతి డాక్టర్ రాజా కుమార్, తెలుగు విభాగధిపతి డాక్టర్ శ్రీలత, జంతుశాస్త్ర విభాగధిపతి డాక్టర్ చంద్ర శేఖర్, ఇంగ్లీష్ లెక్చరర్స్ అపూర్వ, సౌమ్య లతో పాటు ఇతర అధ్యాపక బృందం ,విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనం నడిపిన కేసులో ఓ వ్యక్తికి నాలుగు రోజుల జైలు శిక్ష...

జగిత్యాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి) జగిత్యాల పట్టణ హనుమాన్ వాడకు చెందిన కొండ్ర కళ్యాణ్ 30 సంవత్సరాలు మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనం నడపడంతో ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచగా న్యాయమూర్తి నాలుగు రోజుల జైలు శిక్ష విధించడం జరిగింది అనంతరం ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం మాట్లాడుతూ మద్యం సేవించి అజాగ్రత్తగా వాహనాలు నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారు మీ అజాగ్రత్త చర్యల వల్ల మీరే కాకుండా అవతలి వారి ప్రాణాలు పోవడానికి కూడా బాధ్యులు అవుతున్నారు కావున మద్యం సేవించే వాహనాలు నడపకండి ట్రాఫిక్ రూల్స్ ను తప్పక పాటించాలని ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రామచంద్రం తెలిపారు

# కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే ఆగమే..

- చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..



పరకాల ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): కాంగ్రెస్, బీజేపీలు రెండు ఒకటేనని,ఈ రెండు పార్టీలు చెప్పే మాయమాటలు విని ప్రజలు ఆగం కావొద్దని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు సూచించారు.మంగళవారం సంగెం మండలం ఎలుగూరు రంగంపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హనుమంతునికి ప్రత్యేక పూజలు

- అన్న వితరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ అడ్లూరి



ధర్మపురి ఏప్రిల్ 23(తెలంగాణ కిరణం విలేకరి): హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని స్థానిక హనుమాన్ విగ్రహం,గంగపుత్ర సంఘం వద్ద,హనుమాండ్ల గడ్డ వద్ద గల హనుమాన్ దేవాలయలను మంగళవారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం నిర్వహిం చిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్,వేముల రాజేష్,చిలుముల.లక్ష్మణ్, సింహరాజు ప్రసాద్,రాందేని మొగలి,కౌన్సిలర్ గరిగే.అరుణ,చిపిరిశెట్టి.రాజేష్,గంగపుత్ర సంఘం సభ్యులు,హనుమాన్ సేవ సమితి సభ్యులు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల వేలం పాట

లక్షెట్టిపేట ఏప్రిల్ 23, (వుదయం విలేఖరి):మండల పరిధిలోని వివిధ కేస్ ల్లో జప్తు చేయబడిన పలు ద్విచక్ర వాహనాలకు తేదీ 25 -4 - 2024 గురువారం ఉదయం 10:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి మంచిర్యాల వారి సమక్షంలో ఎక్సైజ్ స్టేషన్ లక్షెట్టిపేట నందు బహిరంగ వేలం పాట నిర్వహించబడును అని మంగళవారం ఎక్సైజ్ ఎస్సై పీ నరసింహులు ఒక ప్రకటనలో తెలిపారు. కావున ఆసక్తి గలవారు తేదీ 25-04-2024 రోజున బహిరంగ వేళలో తగిన ధరావత్ సొమ్ము చెల్లించి పాల్గొనవచ్చునని తెలియజేశారు. గమనిక: వాహనం లకు సంబంధించిన వివరములు ఎక్సైజ్ స్టేషన్లో తెలుసుకోవచ్చునని తెలిపారు.

# అకాల వర్షంతో ఇటుక బట్టీల యజమానులకు భారీ గా నష్టం.

- లబోదిబో అంటున్న బట్టి యజమానులు.



బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 23: బయ్యారం మండలంలో చిన్న పరిశ్రమలకు పుట్టినిల్లుగా ఇటుక బట్టీలను నమ్ముకొని బట్టీ యజమానులు లక్షలు పెట్టుబడి వ్యయ ప్రయాసాలను భరిస్తూ ఇటుకలను తయారు చేస్తూ బయ్యారం మండలం నామాల పాడు ఇటుక ఒక బ్రాండ్ గా రాష్ట్రంలో గృహనిర్మాణ దారులు వినియోగించడం పరిపాటి.ఆదివారం వచ్చిన అకాల వర్షం నకు 30 బట్టీలలో కళ్లంలో 30 లక్షల నుండి 40 లక్షల తడి ఇటుక తడిసి పోవడంతో కోటి 20 లక్షల రూపాయలు నష్టం పోయిన ట్లు బట్టి యజమానులు తెలిపారు ఈ కార్యక్రమంలో పవన్, కనకరాజు, సుధాకర్, శ్రీనివాస్,వీరబాబు, వెంకటేశ్వర్లు,అప్పప్ప,తుమ్మల నాగేశ్వరరావు, అరవింద్, ప్రకాష్ తదితరులు ఉన్నారు.

# శ్రీలక్ష్మీ నృసింహుని సేవలో...

- దేవాదాయ ధర్మాదాయ శాఖ
- కమిషనర్ ఎం.హనుమంతరావు
- రానున్న రోజుల్లో దేవస్థానం మరింత అభివృద్ధి
- ఆలయ అర్చకులు పలు సమస్యల పై అర్జీలు అందజేత





ధర్మపురి ఏప్రిల్ 23(వుదయం విలేకరి): శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంనకు దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎం. హనుమంతరావు స్వామివారిని దర్శించుకోవడానికి రాగా ముందు గా దేవస్థానం సాంప్రదాయ ప్రకారం అర్చకులు,వేద పండితులు, ఈఓ సంకటాల.శ్రీనివాస్ పూర్ణకుంభంతో మేళతాళాలతో స్వాగతం పలికారు.అనంతరం ప్రధాన అనుబంధ ఆలయాల్లో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడు తూ గోదావరి నది పరివాహక ప్రాంతమైన ధర్మపురికి వేలాది మంది భక్తులు రావడం జరుగుతుందని,రానున్న రోజుల్లో దేవాలయంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టి అభివృద్ధి చేస్తామని తెలిపారు.అనంతరం ఆలయ అర్చకులు,సిబ్బంది పలు సమస్యలపై అర్జీలు అందజేశారు.తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్ శేషవస్త్రం ప్రసాదం చిత్రపటం ఇచ్చి సన్మానించగా వేద పండితులు ఆశీర్వదించారు.

అనంతరం నిత్యాన్నదాన సత్రంలో భక్తులతో కలిసి అన్న ప్రసాదం స్వీకరించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం తహశీల్దార్ కృష్ణ చైతన్య,వేద పండితులు బొజ్జ రమేష్ శర్మ , ముత్యాల శర్మ ,పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,ఉపప్రదాన అర్చకులు నేరెళ్ల శ్రీనివాసాచార్య లు, సూపరింటెండెంట్ కిరణ్ సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, ముఖ్య అర్చకులు నంబి.శ్రీనివాసా చార్యులు,సిబ్బంది అర్చకులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు

- భారీగా పోటెత్తిన హనుమాన్ భక్తులు



ధర్మపురి ఏప్రిల్ 23(తెలంగాణ కిరణం విలేకరి): శ్రీ హనుమాన్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం అనుభంద దేవాల యమైన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానములో, శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థాన ములోగల ఆంజనేయస్వామి వారికి రుద్రాభిషేకం, మన్యసూక్తం , సుందరాకాండ పారాయణం లతో ప్రత్యేకపూజలు హారతి మంత్ర పుష్పం కార్యక్రమాలు నిర్వహించారు.హనుమాన్ భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఈ ఓ శ్రీనివాస్ ఆధ్వర్యంలో దేవాలయంలో ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా సీఐ రాం నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై ఉదయ్ కుమార్ బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు బొజ్జ రమేష్ శర్మ ,ముత్యాల శర్మ , పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ , సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్,అర్చకులు వొద్దిపర్తి నరసింహ మూర్తి ,కళ్యాణ్ కుమార్,నంబి అరుణ్ కుమార్, విశ్వనాథ శర్మ,కార్తీక్ ,బొజ్జ సంపత్ కుమార్,సంతోష్ కుమార్, రాజగోపాల్,అర్చకులు సిబ్బంది భక్తులు పాల్గొన్నారు.

# మల్కాజ్గిరి బరిలో గెలిచేది బిఆర్ఎస్ పార్టీయే...

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద.



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 23,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా 132- జీడిమెట్ల డివిజన్ ఎం.ఎన్.రెడ్డి నగర్ ఫేజ్ - 1,2,3,4, వెంకటేశ్వర కాలనీ ఈస్ట్, వెస్ట్ కాలనీలలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ నగరంలోని అన్ని నియోజకవర్గాలను ఎంతో అభివృద్ధి చేసిందని, కానీ మల్కాజ్గిరి ఎంపీగా గెలిచిన రేవంత్ రెడ్డి మాత్రం ఒక్క రూపాయి కూడా ఎక్కడ ఖర్చుపెట్టిన దాఖలాలు లేవన్నారు. ఇలాంటి వారికి పదవులు, రాజకీయాలు మాత్రమే అవసరమని ప్రజా సంక్షేమం కాదన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో పదవుల కోసం పాకులాడే బిజెపి, కాంగ్రెస్ పార్టీలను పక్కకు పెట్టి ప్రజా సంక్షేమం కోసం పనిచేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రావిడి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కిషన్ రావు, సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ నేత, గుమ్మడి మధుసూదన్ రాజు, జ్ఞానేశ్వర్, ఎల్లా గౌడ్, తోకల నాగేష్, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతులకు అవగాహన

మెదక్, ( 2024 ఏప్రిల్ 23 వుదయం ప్రతినిధి ): మెదక్ జిల్లా రామాయపేట రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా రైతులకు అవగాహన కల్పించారు. నేరుగా వరి విత్తే పద్ధతి గూర్చి మామిడిపండ్ల సాగులో పండు ఈగ యజమాన్యం పంట కోత, కోతానంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తల గూర్చి రైతులకు వ్యవసాయ, ఉద్యానవన విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తల చేత అవగాహన కల్పించడం జరిగింది ఇందులో భాగంగా నేరుగా వరి విత్తే పద్ధతి గురించి డాక్టర్ రంజిత అసిస్టెంట్ ప్రొఫెసర్ వ్యవసాయ కళాశాల రాజేంద్రనగర్ రైతులకు నేరుగా వరి విత్తే పద్ధతి వల్ల కలిగే లాభాలు గూర్చి వివరించారు. ఈ విధానం ద్వారా రైతు యొక్క పెట్టుబడి ఖర్చు తగ్గడంతో పాటుగా పంటవ్యవధి తగ్గే అవకాశం ఉంది అదేవిధంగా నేరుగా వరివిత్తే పద్ధతి పాటించినటువంటి రైతు సుధాకర్ రెడ్డి సిద్దిపేట జిల్లా తన అనుభవాలను నేరుగా వరి విత్తనం ద్వారా కలిగిన లాభాలు గూర్చి మిగతా రైతులతో పంచుకోవడం జరిగింది. తదుపరి ఉద్యాన పంట అయినటువంటి మామిడిపండు సాగులో పండు ఈగ వల్ల పండ్ల యొక్క నాణ్యత ప్రమాణాలు దెబ్బతినే అవకాశం ఉన్నందున పండు ఈగ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సమగ్ర సస్యరక్షణ చర్యల గూర్చి మామిడిపండ్ల కోత కోసేముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పంట కోత అనంతరం తీసుకోవాల్సిన చర్యలు గూర్చి డాక్టర్ విజయ్ కృష్ణ శాస్త్రవేత్త ఉద్యానవన కళాశాల అశ్వరావుపేట రైతులకు వివరించారు. వివిధ జిల్లాలకు చెందిన రైతుల యొక్క వ్యవసాయ సంబంధ సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు వసంత సుగుణ, మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ, సతీష్, వ్యవసాయ డివిజన్ పరిధి వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, రైతులు పాల్గొన్నారు.



# సినిమా



## సుడిగాడు 2 కథ నేనే రాస్తున్నా



అల్లరి నరేష్ నటించిన 'సుడిగాడు' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.స్పూఫ్, కామెడీ సన్నివేశాలతో 2012లో వచ్చిన ఈ సినిమా.. అందరినీ ఆకట్టుకుంది. భీమినేని శ్రీనివాసరావు తెరకెక్కించిన ఈ సినిమాకు స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి రచయితల్లో ఒకరిగా పనిచేశాడు. అప్పట్లో సుడిగాడు సినిమాను రూ.7 కోట్లు పెట్టి తీస్తే.. ఏకంగా రూ.32 కోట్లు వసూలు చేసింది. ఆ బ్లాక్ బస్టర్ సినిమాకు కొనసాగింపుగా సుడిగాడు 2 వస్తుందని హీరో అల్లరి నరేష్ చెప్పాడు. అల్లరి నరేశ్ హీరోగా నూతన దర్శకుడు మల్లి అంకం తెరకెక్కించిన చిత్రం 'ఆ ఒక్కటీ అడక్కు'. ఈ సినిమా ట్రైలర్ సోమవారం విడుదల అయింది. ట్రైలర్ విడుదల సందర్భంగా అల్లరి నరేష్ మాట్లాడుతూ.. సుడిగాడు 2 వస్తుందని తెలిపాడు. 'నా కెరీర్‌లో ఆల్ టైం బ్లాక్ బస్టర్ అయిన సుడిగాడు సినిమాకు సీక్వెల్ తీసుకొస్తాం. సుడిగాడు 2 కథ నేనే రాస్తున్నాను. ప్రస్తుతం పార్ట్ 2కు సంబంధించి స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. త్వరలోనే అధికారికంగా అనౌన్స్ చేస్తాం' అని అల్లరి నరేష్ తెలిపాడు. సుడిగాడు సీక్వెల్ వచ్చే ఏడాదిలో విడుదలయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆ ఒక్కటీ అడక్కు చిత్రంలో అల్లరి నరేశ్ సరసన ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తున్నారు. వెన్నెల కిశోర్, వైవా హర్ష తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఈ సినిమాను వేసవి కానుకగా మే 3న ప్రేక్షకుల ముందుకు వస్తోంది.



## నారారోహిత్ ప్రతినిధి 2 విడుదల వాయిదా!

నారారోహిత్ కాంపౌండ్ నుంచి లాంగ్ గ్యాప్ తర్వాత వస్తున్న చిత్రం ప్రతినిధి 2 జర్నలిస్ట్ మూర్తి ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. మేకర్స్ ఇప్పటికే లాంఛ్ చేసిన ప్రతినిధి 2 కాన్సెప్ట్ పోస్టర్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏప్రిల్ 25న విడుదల కావాల్సి ఉంది. ఇప్పటికే విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ సినిమాపై మంచి బజ్ క్రియేట్ చేస్తోంది. ఎన్నికల వాతావరణం నేపథ్యంలో సినిమా విడుదల వాయిదా పడ్డది. కొన్ని రోజులపాటు విడుదల వాయిదా వేశామని.. త్వరలోనే కొత్త విడుదల తేదీని ప్రకటిస్తామని తెలిపింది టీం. జనం కోసం బతికితే చచ్చాక కూడా జనంలో బతికే ఉంటామని టీజర్‌లో వచ్చే డైలాగ్స్ అందరినీ ఆకట్టుకుంటున్నాయి. సమకాలీన రాజకీయాలపై ప్రశ్నలు సంధించే సమస్య పరిష్కారం దిశగా పక్కా పొలిటికల్ జోనర్‌లో రాబోతుందని ఫిలింనగర్ ఇన్‌సైడ్ టాక్. ఒక వ్యక్తి అన్ని అసమానతలకు వ్యతిరేకంగా మరోసారి నిలబడితే.. అంటూ బ్యాక్ సైడ్ చేతులు పట్టుకున్న లుక్‌ను లాంఛ్ చేయగా.. సినిమాపై అంచనాలు పెంచేస్తుంది. పొలిటికల్ బ్యాక్ డ్రాప్ కథాంశంతో తెరకెక్కిన ప్రతినిధి బాక్సాఫీస్ వద్ద కమర్షియల్‌గా ఆశించిన స్థాయిలో సక్సెస్ అందుకోలేకపోయింది. చాలా కాలం నారా రోహిత్ రీ ఎంట్రీ ఇస్తున్న సినిమా కావడంతో అంచనాలు అమాంతం పెరిగిపోతున్నాయి.

## లక్కు అంటే శ్రీలీలదే..

### ఆ స్టార్ హీరో సినిమాతో కోలీవుడ్ ఎంట్రీ

తమిళసినిమా: నటుడు అజిత్‌తో కలిసి టాలీవుడ్ క్రేజీ నటి నటించనున్నారా? ఈ ప్రశ్నకు కోలీవుడ్ వర్గాల నుంచి అలాంటి అవకాశం ఉందని సమాధానం వస్తోంది. కోలీవుడ్‌లో స్టార్ హీరోల్లో అజిత్ ఒకరు. ఈయన ఇటీవల నటించిన చిత్రం తుణివు. మంచి యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రం మంచి విజయాన్ని సాధించింది. తాజాగా విడాముయర్చి చిత్రంలో నటిస్తున్నారు. మగిళ్ తిరుమేణి దర్శకత్వంలో లైకా ఫిలింస్ సంస్థ ని ర్మిస్తున్న ఈ చిత్రంలో నటి త్రిష నాయకిగా నటిస్తున్నారు. నటుడు అర్జున్, ఆరవ్, రెజీనా తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. అనిరుధ్ సంగీతం అందిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే చాలా వరకూ షూటింగ్‌ను పూర్తి చేసుకుంది. తాజాగా అజర్‌బైజాన్‌లో షూటింగ్‌ను నిర్వహించారు. తదుపరి సెడ్యూల్ ఎప్పుడు? ఎక్కడ నిర్వహించేది చిత్ర వర్గాలు ఇంకా వెల్లడించలేదు. ఇకపోతే మే నెల 1వ తేదీన నటుడు అజిత్ పుట్టిన రోజు. ఆ సందర్భంగా విడాముయర్చి చిత్రానికి సంబంధించిన ఏదైనా అప్‌డేట్ వస్తుందనే ఆశాభావంతో అజిత్ అభిమానులు ఎదురు చూస్తున్నారు. అయితే వారిని ఖుషీపరచడానికి అజిత్ నటించిన బిల్లా చిత్రం రీరిలీజ్ కానుంది. ప్రస్తుతం అజిత్ బైక్‌లో విదేశాలు చుట్టొస్తున్న పని లో ఉన్నారు. కాగా విడాముయర్చి చిత్రం అజిత్ నటిస్తున్న 62వ చిత్రం అవుతుంది. దీంతో తన 63వ చిత్రానికీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. దీంతో తెలు గు ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ నిర్మించనుంది. ఈ చిత్రానికి ఆధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వచ్చనున్నారు. దీనికి గుడ్ బ్యాడ్ అగ్లీ అనే టైటిల్‌ను నిర్ణయించారు. ఇందులో అజిత్ మూడు గెటప్‌లలో నటిస్తారట. కాగా టాలీవుడ్ క్రేజీ నాయకి శ్రీలీల ఈ చిత్రంలో అజిత్‌కు జంటగా నటించనున్నట్లు తాజాగా సామాజిక మాధ్యమా ల్లో ప్రచారం వైరల్ అవుతోంది. అయితే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన ఇంకా వెలువడలేదు. తాజాగా అజిత్ సరసన నటించడం నిజమైతే ఇదే ఈమె తొలి తమిళ చిత్రం అవుతుంది.





## 'ధమాకా' దర్శకుడితో సందీప్ కిషన్

'ఊరిపేరు భైరవకోన' చిత్రంతో ఇటీవలే మంచి విజయాన్ని అందుకున్నారు హీరో సందీప్‌కిషన్. ఈ సినిమా ఇచ్చిన సక్సెస్‌తో ప్రస్తుతం వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడు. ఇప్పటికే ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ దర్శకుడు స్వరూప్ ఆర్ఎస్‌జే దర్శకత్వంలో 'వైబ్' అనే సినిమా చేస్తున్న సందీప్ తాజాగా మరో సినిమాను పట్టాలెక్కించాడు. గతేడాది 'ధమాకా' మూవీతో మంచి హిట్ అందుకున్న దర్శకుడు త్రినాథరావు దర్శకత్వంలో సందీప్‌కిషన్ 30వ సినిమాను ప్రారంభించాడు. హనుమాన్ జయంతి సందర్భంగా ఈ ప్రాజెక్ట్ మంగళవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది. ఈ ప్రాజెక్ట్ ముహూర్తపు సన్నివేశానికి ప్రముఖ నిర్మాత దిల్ రాజ్ క్లాప్‌నివ్వగా, విజయ్ కనకమేడల కెమెరా స్విఛాన్ చేశారు. అనిల్ సుంకర గౌరవ దర్శకత్వం వహించారు. సందీప్‌కిషన్30వ సినిమాగా రూపొందనున్న ఈ చిత్రానికి రాజేశ్ దండా నిర్మాత. పూర్తిస్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనున్న ఈ చిత్రానికి ప్రసన్నకుమార్ బెజవాడ కథ, కథనం, మాటలు అందిస్తున్నారు. త్రినాథరావు నక్కిన, ప్రసన్నకుమార్ బెజవాడ కాంబినేషన్‌లో పలు విజయవంతమైన సినిమాలు వచ్చిన విషయం తెలిసిందే. సందీప్ ఇందులో డిఫరెంట్ కేరక్టర్‌లో కనిపించనున్నారని, అత్యున్నత సాంకేతిక విలువలతో భారీ స్థాయిలో ఈ చిత్రం రూపొందనున్నదని మేకర్స్ చెబుతున్నారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్యమూవీస్ బ్యానర్‌లు సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తున్నాయి.

# సీఎం హామీల జల్లు!

-మొదటి పేజి తరువాయి

హాజరైనప్పటికీ పార్టీశ్రేణులు, ప్రజలు సీఎం రాక కోసం ఓపిగ్గా నిరీక్షించారు. సభ వేదిక వద్దకు చేరుకుని ప్రజలకు అభివాదం చేశారు.

ఈ సమయంలో పార్టీ శ్రేణులు కేరింతలు కొడుతూ ఉత్సాహాన్ని చాటారు. సాంస్కృతిక కళాకారుల బృందం ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, మాజీ ఎమ్మెల్యేలు రేఖానాయక్, రాథోడ్ బాపూరావు, రామారావు పటేల్, కోనేరు కోనప్ప, జెడ్పీ చైర్మన్ కోనేరు కృష్ణారావు, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ ాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీశ్, టీపీసీసీ కార్యదర్శి సత్తు మల్లేశ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు కంది శ్రీనివాసరెడ్డి, ఆడె గజేందర్, శ్యాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**పలువురి చేరిక..**

బీజేపీ, బీఆర్ఎస్‌ల నుంచి పలువురు సీఎం స మక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్‌కు చెందిన మాజీ కేంద్రమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి, మున్సిపల్ వైస్‌చైర్మన్ జహీర్ రంజా నీ, కౌన్సిలర్లు ఆవుల వెంకన్న, కలాల శ్రీని వాస్, మడావి మంగళ, మాజీ ఎంపీపీ ఆడే శీల, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి లోక ప్రవీణ్ రెడ్డి తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. వారికి సీఎం కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతించారు.

**ప్రత్యేక పోలీస్ బందోబస్తు..**

సీఎం రాక నేపథ్యంలో పోలీసులు పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా హెలిప్యాడ్ నుంచి సభ ప్రాంగణం వరకు దారి పొడవునా పోలీసులను మోహరించారు. సభా ప్రాంగణం వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాలతో పాటు జిల్లా పోలీసులు బందోబస్తు నిర్వహించారు. సీఎం రాకకు ముందు నుంచే బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకున్న ఎస్పీ గౌస్ ఆలం సీఎం వెనుదిరిగే వరకు అక్కడే ఉండి భద్రతను స్వయంగా పర్యవేక్షించారు.

**బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు కేసీఆర్ లాంటి దొరలే..!**

బీఆర్ఎస్, బీజేపీ ఎంపీ అభ్యర్థులపై సీఎం రేవంత్‌రెడ్డి తనదైన స్టైల్లో విమర్శలు గుప్పించారు. 'ఆత్రం సక్కును చూశారు.. గోడం నగేశ్‌ను చూశారు.. వారు మీకు కొత్తేమి కాదు.. వాళ్ల పనితీనమేంటో కూడా మీకు తెలుసు.. మంచోడు మంచోడని మంచమెక్కిస్తే మంచమంతా పాడు చేశాడట వెనుకటికి ఆత్రం సక్కులాంటోడని' అన్నారు. అలాగే గోడం నగేశ్ గురించి మా ట్లాడుతూ 'బుద్ధిమంతుడని సద్దికట్టిస్తే బొడ్రాయి వద్ద భోంచేసి తిరిగి ఇంటికొచ్చి బోర్లాపడుకున్నడట.. అంటూ సామెతలను వివరిస్తూ వారిద్దరిపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. నగేశ్ ఎమ్మెల్యేగా, మంత్రిగా, ఎంపీగా అన్ని పదవులు చేసిన విషయం మీకందరికీ తెలుసన్నారు. వారిద్దరు తక్కువేమి కాదని కేసీఆర్ దొర ఎంతనో ఈ గిరిజన నాయకులు అంతటి దొరలేనన్నారు. ఉదయం 11గంటలైతే తప్ప కిందకి దిగడని, సామాన్యులు చేయి కలిపితే వెంటనే జేబులో పెట్టి తుడ్చుకునే నగేశ్ లాంటి దొరలు మనకు అవసరమా అని ప్రశ్నించారు. ఫాంహౌస్‌లో ఉండే దొరలైనా ఆదిలాబాద్‌లో ఉండే ఈ దొరలతో మనకేం పని అని అన్నారు. సామాన్యురాలిగా, ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్న ఆత్రం సుగుణను పార్టీ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టిందని ఆమెను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపించాలని కోరారు.

**బొట్టు పెట్టి ఓటు అడగాలని కాంగ్రెస్ కేడర్‌కు పిలుపు**

బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావుకు ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి ప్రతి సవాల్ విసిరారు. అగస్ట్ 15వ తేదీలోగా రుణమాఫీ చేస్తే నీ పార్టీని (బీఆర్ఎస్) రద్దు చేసుకుంటావా? నేను మాటిస్తే ఎలా ఉంటుందో నీకంటే నీ మామకు (కేసీఆర్)కు బాగా తెలుసునని వ్యాఖ్యానించారు. మంగళవారం కొడంగల్‌లో కార్యకర్తల సమావేశంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... 'హరీశ్ రావు నాకు సవాల్ విసిరారు. పంద్రాగస్ట్ లోగా రుణమాఫీ చేయకుంటే రాజీనామా చేస్తావా? అని అడిగారు. మరి నేను రుణమాఫీ చేస్తే నువ్వు నీ పార్టీని రద్దు చేసుకుంటావా? నా సవాల్‌ను స్వీకరించు. భూమితలకిందులైనా... కేసీఆర్ ఫామ్ హౌస్‌లో ఉరేసుకొని సచ్చినా నేను రుణమాఫీ చేస్తా.. నా సవాల్‌ను స్వీకరిస్తావా?' అని ప్రతి సవాల్ విసిరారు.

**బ్యాంకు అధికారులకు సూచన**

తాము కచ్చితంగా రుణమాఫీ చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. కొంతమంది బ్యాంకు అధికారులు రైతులను అప్పులు కట్టాలని ఇబ్బంది పెడుతున్నారని తెలిసిందని... అలా చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. రైతుల తరఫున మాది జిమ్మేదార్... మీ బ్యాంకుల అప్పులు కాంగ్రెస్ ప్రభుత్వం కడుతుందన్నారు.

**కేసీఆర్‌పై విమర్శలు**

అధికారంలో ఉన్నప్పుడు వరి వేసుకోమని చెప్పి... ఆ తర్వాత వరి వేసుకుంటే ఉరి అన్న కేసీఆర్ పార్టీకి లోక్ సభ ఎన్నికల్లో ఓటేద్దామా? అని ప్రశ్నించారు. అలాంటి వారిని నమ్మి ఓటు వేయవద్దని కోరారు. తాను, కోమటిరెడ్డి వెంకటరెడ్డి కలిసి కేంద్రాన్ని నిలదీసి నాడు వరి కొనుగోలు చేసేలా చేశామన్నారు.

**బొట్టు పెట్టి ఓటు అడగండి**

ఎవరైనా ఇంట గెలిచి రచ్చ గెలవాలంటారని... తాను కొడంగల్ కుటుంబ సభ్యుడిని... మీరే నా బలగం కాబట్టి ఇక్కడి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి 50వేల మెజార్టీ ఇస్తేనే ఢిల్లీలో నేను చెప్పుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. రాబోయే ఇరవై రోజులు చాలా కీలకమన్నారు. ప్రతి కార్యకర్త కష్టపడాలని కోరారు. అమ్మలక్కలు ఇళ్లకు వెళ్లి బొట్టు పెట్టి మరీ మనకు ఓటు వేయాలని వారిని కోరాలని చెప్పారు. బొట్టు పెట్టి ఓటు అడగండి... పోలింగ్ బూత్‌కు రమ్మనండి అని సూచించారు. అందరి సమస్యలు తెలుసుకొని పరిష్కరించే ప్రయత్నం చేయాలన్నారు.

**పరాయివాడు పరాయివాడేనని కేసీఆర్ నిరూపించాడు**

కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు గజ్వేల్, సిద్దిపేటను అభివృద్ధి చేసుకున్నాడని.. కానీ ఉమ్మడి పాలమూరు జిల్లాకు ఏమీ చేయలేదని విమర్శించారు. తద్వారా పరాయివాడు పరాయివాడేనని నిరూపించాడన్నారు. పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి పాలమూరు జిల్లాపై సవతి తల్లి ప్రేమ చూపించాడన్నారు. మనం వంద రోజుల్లోనే ఐదు గ్యారెంటీలు అమలు చేశామని పేర్కొన్నారు. ఇప్పుడు పాలమూరు జిల్లా అభివృద్ధి మన చేతుల్లో ఉందన్నారు.

**రూ.26వేల కోట్ల కిస్తీలు కట్టాను**

తాను అధికారం చేపట్టే నాటికి ఖజానా దివాలా తీసిందని, జీతాలు ఇవ్వలేని పరిస్థితి నెలకొందన్నారు. రూ.300 కోట్ల లోటు బడ్జెట్‌తో తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టానన్నారు. కేసీఆర్ తాగుబోతు సంసారం... అప్పుల సంసారంగా చేస్తే ఆయన చేసిన అప్పులకు ఈ నాలుగు నెలల్లో తాను రూ.26వేల కోట్ల కిస్తీ కట్టానని వాపోయారు. అయినా ఉద్యోగులకు 1వ తేదీన వేతనాలు ఇస్తున్నామని, పెన్షన్లు అందిస్తున్నామన్నారు. ఒక్కో సమస్యను పరిష్కరించుకుంటూ వెళుతున్నామని తెలిపారు.

**డీకే అరుణపై తీవ్ర విమర్శలు గుప్పించిన రేవంత్ రెడ్డి**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో తనకు శత్రువులు... ప్రత్యర్థులు ఎవరూ లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం కొడంగల్‌లో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ... మారుమూల కొడంగల్ ప్రాంతానికి ముఖ్యమంత్రి పదవి ఇచ్చింది కాంగ్రెస్ అన్నారు. మన దెబ్బకు కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో పడుకోకుండా ప్రజల్లోకి వెళు తున్నారన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీని దొంగ దెబ్బ తీయాలని కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

డీకే అరుణ మనకు కృష్ణా జలాలు రాకుండా అడ్డుకున్నారని, డబుల్ రోడ్డు వేయలేదని, మక్తల్ ఎత్తిపోతలకు అడ్డుపడ్డారని విమర్శించారు. డీకే అరుణ శత్రువు చేతిలో చురకత్తై పాలమూరు ప్రజల కడుపులో పొడుస్తున్నారన్నారు. ఈ అయిదేళ్లు పాలమూరు ప్రజలు అండగా నిలబడితే... అభివృద్ధి చేసే బాధ్యత తనదే అన్నారు. ఇప్పుడు మనం సంతకం పెట్టే స్థితిలో ఉన్నామన్నారు. బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం.. ఏ పార్టీ వారైనా పాలమూరు ప్రజలు తనకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. పార్టీలను, జెండాలను పక్కన పెట్టి అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు.

అమ్మా తల్లీ... డీకే అరుణమ్మ... నేనేదో నిన్ను అవమానించానని అంటున్నావ్... కానీ నీకు, నాకు మధ్య పోటీ ఏమిటి? అని నిలదీశారు. గద్వాలలోనే ఓడిపోయిన నీకు, నాకు పోటీయా? అన్నారు. బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా ఉండి పాలమూరుకు ఏం చేశావో చెప్పాలన్నారు. కనీసం ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మేం చేసుకుందామని అనుకుంటే మోదీ చేతిలో మళ్లీ కత్తివై అడ్డుకునే ప్రయత్నాలు చేయడం ఏమిటి? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీ చేతిలో చురకత్తిలా ఎందుకు మారావో చెప్పాలన్నారు. నీ మీద నాకు అసూయ, కోపం, ద్వేషం లేవన్నారు. "అమ్మా తల్లీ... నేను ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని... నాకు ఈ జిల్లాలో శత్రువులెవరూ లేరు" అని సీఎం పేర్కొన్నారు. పాలమూరుకు ముఖ్యమంత్రి పదవి లేకలేక వచ్చిన అవకాశమని... వందేళ్లయినా మళ్లీ ఇలాంటి అవకాశం రాదని, కాబట్టి అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇలాంటి పరిస్థితుల్లోనూ దొంగ దెబ్బ తీయాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు. మేం కూడా హిందువులమే... పూజలు చేసేవాళ్లమే... కానీ దేవుడు గుడిలో ఉండాలి... భక్తి గుండెల్లో ఉండాలని బీజేపీకి చురక అంటించారు. బజారుకెళితేనే భక్తి కాదని హితవు పలికారు. ఇతరులను గౌరవించాలన్నారు. హిందూమతంలోనే మతసామరస్యం... పరమతసహనం వున్నాయని గుర్తించాలన్నారు. ఊళ్లలో పీర్లపండుగ చేసేది కూడా మతసామరస్యం పాటించే హిందువులేనన్నారు. బీజేపీ ఈ పదేళ్లలో ఏమీ చేయలేదని... చెప్పుకోవడానికి ఏమీ లేకనే మతం పేరుతో రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు.

## లోక్‌సభ ఎన్నికల బరిలో 'బర్రెలక్క'.. నామినేషన్ దాఖలు



**కొల్లాపూర్ :** గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన బర్రెలక్క అలియాస్ కర్నె శిరీష లోక్‌సభ ఎన్నికల బరిలోకి దిగారు. నాగర్ కర్నూల్ లోక్‌సభ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. ఏప్రిల్ 23న (ఇవాళ) నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కుటుంబ సభ్యులు, సన్నిహితులతో కలిసి బర్రెలక్క నామినేషన్ వేసేందుకు తరలి వచ్చారు.

**డిగ్రీ చదివినా ఉద్యోగం రావడం లేదని**

డిగ్రీ చదివినా ఉద్యోగం రావడం లేదని, అందుకే బర్రెలు కాస్తూ బతుకుతున్నానంటూ పెట్టిన వీడియోతో శిరీష్ ఫేమస్ అయ్యారు. దీంతో ఆమె బర్రెలక్కగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత సోషల్ మీడియాలో నిరుద్యోగ సమస్యపై తనగొంతు వినిపించారు. గతేడాది జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేసి అందరి దృష్టినీ ఆకర్షించారు. ఆ సమయంలో ఆమెకు నిరుద్యోగ యువత నుంచి భారీ మద్దతు వచ్చింది. పలువురు ప్రముఖులు ఆర్థిక సాయం చేయడంతో పాటు ప్రశంసలు కురిపించారు.

**నైతికంగా విజయం సాధించా**

ఇక ఆ అసెంబ్లీ ఎన్నికల్లో బర్రెలక్క ఓటమి పాలయినప్పటికీ నైతికంగా గెలిచారు. 5,754 ఓట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచారు. ఎన్నికల ఫలితా అనంతరం.. ఓటర్లు ఒక్క రూపాయి డబ్బు పంచకుండా నిజాయతీగా నాకు ఓట్లేశారు. నేను గెలిచానని భావిస్తున్నా. ప్రజా సమస్యలపైన పోరాటం చేస్తూనే ఉంటా. వచ్చే ఎంపీ ఎన్నికల్లో కూడా మళ్ళీ పోటీ చేస్తా అని బర్రెలక్క చెప్పారు. నాడు చెప్పినట్లుగా ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో బరిలోకి దిగారు. లోక్‌సభ స్వతంత్ర అభ్యర్థిగా బర్రెలక్క మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.

**నాగర్ కర్నూల్‌లో లోక్‌సభ అభ్యర్థులు**

నాగర్?కర్నూల్ లోక్?సభ నుంచి పోటీకి మూడు ప్రధాన పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేశాయి. కాంగ్రెస్ ?నుంచి సీనియర్? నేత, మాజీ ఎంపీ మల్లు రవి టికెట్? దక్కించుకోగా, బీజేపీలో చేరిన సిట్టింగ్?ఎంపీ పోతుగంటి రాములు తన కొడుకు పోతుగంటి భరత్?ప్రసాద్?కు టికెట్? ఇప్పించుకోగలిగారు. బీఎస్పీ స్టేట్ చీఫ్?హోదాలో ఉండి ఆ పార్టీకి రాజీనామా చేసిన మాజీ ఐపీఎస్?ఆర్.ఎస్.? ప్రవీణ్?కుమార్?బీఆర్ఎస్ లో చేరి ఆ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నారు.

## జై హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి : గుండాల మండలంలోని వివిధ గ్రామాలతో పాటు గుండాల మండల కేంద్రంలో జై హనుమాన్ జయంతి ని పురస్కరించుకొని ఆంజనేయస్వామి దేవాలయంలో భక్తులు ఘనంగా పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో స్వామివారి ఊరేగింపులో బైక్ ర్యాలీ భజనలుతో గ్రామంలో జై హనుమాన్ జై హనుమాన్ అంటూ నినాదాలతో మారుమోగించారు ఈ సందర్భంగా యువకులు బైకు ర్యాలీ తీసి భక్తులు భక్తిని చాటుకున్నారు ఈ కార్యక్రమంలో కోడపర్తి శేఖర్ నోముల మధు ఆవుల సాయి తేజ మోకాళ్ళ వెంకటేష్ రొయ్యల రామకృష్ణ ఎలుకట్టి శేఖర్ శ్రీకాంత్ నరేష్ తునికి నరేష్ ఆవుల శివ సుధగాని యాదగిరి అదిరేండ్ల సతీష్ కొడపర్తి సాయి సాయి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, బీజేపీ.. దొందు దొందే



-మొదటి పేజి తరువాయి

గుప్పించారు. మత రాజకీయాలు చేస్తున్న కాషాయం పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. పదేళ్లుగా రాష్ట్రానికి బీజేపీ ఏం చేసిందో చెప్పకుండా కేవలం జైశ్రీరామ్ అంటోందని ఎద్దేవా చేశారు. శ్రీరాముడు బీజేపీ ఎమ్మెల్యేనో, ఎంపీనో కాదన్నారు. రాముడు అందరివాడు అని పేర్కొన్నారు. 111 జీఓ గురించి అన్ని పార్టీలు మాట్లాడాయని, కానీ దాన్ని ఎత్తివేసిన ఘనత మాత్రం కేసీఆర్‌దేనని గుర్తు చేశారు. కాసాని బలహీన వర్గాల బాహుబలి అని, ఎస్‌సీలు, ఎస్‌టీలు, బీసీలు ఏకమై ఆయనను గెలిపించాలని కోరారు. అలాగే ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వ 100 రోజుల అబద్ధం ఉంటే, మరోవైపు బీఆర్ఎస్ పదేళ్ల పాలన ఫలాలు మీ ముందు ఉన్నాయని కేటీఆర్ చెప్పుకొచ్చారు. అందుకే ఆలోచించి ఓటు వేసి సరైన నాయకుడిని ఎన్నుకోవాలని కోరారు.

## తెలంగాణకు కేంద్రమంత్రి అమిత్ షా



కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఈ నెల 25న తెలంగాణకు రానున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. గం.11.45 నిమిషాలకు సిద్దిపేట చేరుకుంటారు. మధ్యాహ్నం 12 గంటలకు సిద్దిపేటలో బహిరంగ సభలో పాల్గొననున్నారు. ఇక్కడ గంటపాటు బహిరంగ సభలో పాల్గొంటారు. ఆ తర్వాత మధ్యాహ్నం 1.45 గంటలకు తిరిగి బేగంపేట విమానాశ్రయానికి చేరుకుంటారు. భోజన విరామం అనంతరం 2.15 గంటలకు బేగంపేట నుంచి భువనేశ్వర్‌కు బయలుదేరుతారు.

# నన్ను గెలిపించండి కాపల కుక్కల ఉంటా క్యామ మల్లేష్

- గుండాల మండలంలో బీఆర్ఎస్ రోడ్ షోలో మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి
- భువనగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్
- 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో మచ్చ లేనటువంటి వ్యక్తి క్యామ మల్లేష్
- కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ఆగం చేస్తుంది





యాదాద్రి భువనగిరి / గుండాల ఏప్రిల్ 24 వుదయం ప్రతినిధి : గుండాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కొరకై మండల కేంద్రంలో రోడ్ షో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆలేరు మాజీ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికీ బూడిద బిక్షమయ్యగౌడ్ కి డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి సూదగాని హరిశంకర్ గౌడ్ కి గుండాల మండల ప్రజలు గులాబీల దండు కట్టి డప్పు చప్పులు కోలాటాల ఆటపాటలతో బాణసంచా పేలుస్తూ వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి బూడిద బిక్షమయ్యగౌడ్ డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫ్లమైందని ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే ప్రసక్తి లేదన్నారు మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకీ ఓటు అనే ఆయుధంతో కర్రు కాల్చి వాత పెట్టాలి అంటూ బీఆర్ఎస్ కారు గుర్తుపై ఓటు వేసి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ ని గుండాల మండలం నుండి భారీగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గుండాల మండల ప్రజలను కోరారు అనంతరం భువనగిరి. సూదగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రాంతం ఎంత అభివృద్ధి చెందిందో మీకు తెలుసు కులము పేరు చెప్పి ఓట్లు అడుగుతున్నారు వారి మాటలు నమ్మొద్దు కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకొని హామీలు అమలులో విఫలమయిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా కంటికి రెప్పలా కాపాడినట్లు గుర్తు చేశారు. పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ క్లిష్ట పరిస్థితులలో ఉందని తనను గెలిపిస్తే ప్రజల గొంతుకను పార్లమెంటులో వినిపిస్తానని చెప్పారు తనపై పోటీ చేస్తున్న వ్యక్తిది నీచమైన చరిత్ర అన్నారుతెలంగాణ రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నాయకత్వంలో అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వ్యక్తిని నేను నాపై ఒక్క పోలీస్ కేసు కూడా లేని నన్ను మీఅమూల్యమైన ఓటు కారు గుర్తుపై వేసి నన్ను గెలిపించినట్టయితే భువనగిరి పార్లమెంటు నియోజకవర్గానికి కాపలా కుక్కలా ఉంటాను అన్ని క్యామ మల్లేష్ అన్నారు. గోంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో కుటుంబ పాలన నడుస్తుంది కాంగ్రెస్ ప్రభుత్వానికి స్వేచ్ఛ హక్కు లేదు. తెలంగాణలో ఏదైనా పని చేయాలంటే కేంద్రం నుండి సలహాలు తీసుకొని చేయవలసి వస్తుంది. కాంగ్రెస్ పార్టీలో తండ్రికి కొడుకుకు భార్యకు భర్తకు అన్నదమ్ములకు ఇద్దరికీ కుటుంబంలో ఎంత మంది ఉంటే ఎంత మందికి ఎమ్మెల్యే టికెట్లు ఇస్తున్నారు కానీ బీసీలకు బహుజనులకు సీట్లు ఇవ్వడం లేదు. పార్లమెంట్ అభ్యర్థులను బీసీ అభ్యర్థులను ఎక్కడ ప్రకటించలేదు. ఇప్పటివరకు ఎవరికీ ఏ పథకాలు అమలు కాలేదు అని అన్నారు మహిళలకు 2500 రూపాయలు రావడం లేదు రైతుబంధు ఇవ్వడం లేదు రైతు బీమా ఇవ్వడం లేదు కళ్యాణ లక్ష్మి కింద లక్ష రూపాయలు తులం బంగారము అమలే కాలేదని గుర్తు చేశారు ఇలా ప్రజలను మభ్యపెట్టి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్య గౌడ్ ఆలేరు నియోజకవర్గ ఎన్నికల కోఆర్డినేటర్ గుజ్జ యుగంధర్ రావు సూదగాని హరిశంకర్ గౌడ్, గుండాల మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎండి ఖలీల్ ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జెడ్పీటిసి కోలుకొండ లక్ష్మీ రాములు,వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డమీది పాండరి గౌడ్ మాజీ జెడ్పీటిసి మందడి రామకృష్ణారెడ్డి తదితర బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020, Telangana. **Editor : SIRIKONDA AUGUSTIN. RNI No.: APTEL/2000/00272. E-mail :** voodayam2007@gmail.com, Cell : 9247698676. Telefax: 040-27678676.